అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

బుధవారం 02-10-2024

సంపుటి : 10 సంచిక : 274 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



నేడు ఎంగిలి పూల బతుకమ్మ

తొమ్మిది రోజుల పాటు వేడుకలు

10న సద్దుల బతుకమ్మతో ముగింపు

వివరాలు 3లో..





ఇరాన్ ప్రతీకారం

ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణుల వర్షం

- 400కు పైనే రాకెట్లతో దాడి
- జెరూసలెం, టెల్ అవీవ్‌లో పేలుళ్లు

టెహ్రాన్: హిజ్బుల్లా చీఫ్ నస్రల్లా హత్యకు కారణమైన ఇజ్రాయిల్‌కు ఇరాన్ దీటుగా బదులిచ్చింది. ఇజ్రాయిల్‌ను వణికించేలా వందల సంఖ్యలో క్షిపణులను ప్రయోగించింది. ఇజ్రాయిల్ అణచివేత దాడులకు దీటుగా బదులిస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది. అమెరికా హెచ్చరించిన కొద్ది సేపటికే ఇరాన్ ఈ ప్రతీకార దాడుల పరంపర సాగించింది. టెల్ అవీవ్, జెరూసలెంలలో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించినట్టు వార్తలొస్తున్నాయి. అమెరికా హెచ్చరిక తర్వాత ఇరాన్ ఇజ్రాయిల్‌పై దాడి చేసింది. ఇరాన్ 400కుపైగా క్షిపణులను ప్రయోగించినట్టు సమాచారం. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణితో దాడి చేసిందని ఇజ్రాయిల్ సైన్యం తెలిపింది. ఈ దాడి గురించి అమెరికా ఇప్పటికే హెచ్చరిం చింది ఇరాన్ దాడి చేస్తే తీవ్ర పరి ణామాలను చవిచూడాల్సి వస్తుందని పేర్కొంది. దాడికి సంబంధించిన ... 6లో

ఖర్గేతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

అస్వస్థతకు గురైన ఏఐసీసీ చీఫ్‌కు పరామర్శ

రాష్ట్రంలోని తాజా పరిస్థితులు, మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులపై చర్చ

అంతకు ముందు కెసి వేణుగోపాల్‌తో సమావేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మంగళవారం కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జునతో భేటీ అయ్యారు. ఇటీవల జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కథువాలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ మల్లికార్జున ఖర్గే అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన నేపథ్యంలో పరామర్శించేందుకు సీఎం సోమవారం రాత్రి ఢిల్లీ వచ్చారు. మంగళవారం ఉదయం రాజాజీ మార్గ్‌లోని ఖర్గే నివాసంలో ఖర్గేను సీఎం రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా 'అధ్యక్ష ఆరోగ్యం ఎలా ఉంది. మీరు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నా' అని ఖర్గేను సీఎం పలకరించారు. అనంతరం సుమారు 50 నిమిషాల పాటు ఈ భేటీ కొనసాగింది. జమ్మూ కాశ్మీర్, హర్యానాలో పార్టీ ఆశించిన ఫలితాలు సాధిస్తుందని ఖర్గే, రేవంత్ రెడ్డికి చెప్పినట్టు తెలిసింది. అనంతరం తెలంగాణలోని తాజా రాజకీయ పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి, పార్టీ చీఫ్‌కు వివరించారు. ఆరు గ్యారెంటీల అమలు, ... 6లో

పేదల జోలికొస్తే ఊరుకోం

హైడ్రా పేరిట కూల్చివేతలు ఆపేయాలి : సీపీఐ(ఎం)

రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం




నవతెలంగాణ-జనగామ

హైడ్రా పేరిట పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చివేతలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభకు తమ్మినేని హాజరయ్యారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం.. ప్రారంభంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేసినప్పటికీ ప్రస్తుతం తన పద్ధతి మార్చుకొని ముఖ్యంగా హైదరాబాద్ మూసీనది ప్రాంతంలో పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నదని విమర్శించారు. పెద్దగద్దలను, దోచుకునే దొంగలను, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, అక్రమార్కులను, అక్రమంగా అనుమతులు ఇచ్చిన అధికారులను వదిలేసి పేద, మధ్యతరగతి, చిరుద్యోగులు కష్టపడి కొనుగోలు చేసి నిర్మించుకున్న ఇండ్లను అన్యాయంగా కూల్చివేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకొని నష్టపోతున్న వారికి పరిహారం అందించి, ప్రత్యామ్నాయం చూపించాలని డిమాండ్ చేశారు. అలాగే, అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పేదలకు ప్రత్యామ్నాయం చూపించకుండా ఇల్లు కూల్చే కార్యక్రమానికి ప్రభుత్వం పాల్పడితే 13లో..

జమిలీ ప్రజాస్వామ్య విరుద్ధం

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తగ్గించాలి | ప్రజా సమస్యలపై ప్రచారోద్యమం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ

15 నుంచి నెల రోజుల పాటు ఆందోళనలకు పిలుపు



ధరల పెరుగుదలను నియంత్రించాలి

న్యూఢిల్లీ : కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించిన ఒక దేశం, ఒక ఎన్నిక భావనను సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ తీవ్రంగా వ్యతిరేకించింది. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి తీసుకునే చర్యలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు, సమాఖ్య వ్యవస్థకు విఘాతం కలిగిస్తాయని, రాష్ట్రాల శాసనసభలకు, లోక్‌సభకు ఐదేళ్ళ కాలపరిమితిని కల్పిస్తున్న రాజ్యాంగ పథకాన్ని ఇది ఉల్లంఘిస్తుందని, రాష్ట్రాల, ఎన్నికైన చట్టసభల హక్కులను నులిమివేసే కేంద్రీకృత, ఏకపక్ష వ్యవస్థను ఇది తీసుకువస్తుందని హెచ్చరించింది. ఈ అప్రజాస్వామిక, సమాఖ్య వ్యతిరేక చర్యను నిరసిస్తూ ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది.

గాజాలో ఇజ్రాయిల్ ఊచకోతకు ఏడాది అవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని అక్టోబరు 7న నిరసన దినంగా పాటించాలన్న వామపక్షాల పిలుపు మేరకు ఆ రోజున దేశవ్యాప్తంగా నిరసనలు తెలియచేయాల్సిందిగా పార్టీ శాఖలకు సీపీఐ(ఎం) పిలుపిచ్చింది. అలాగే అక్టోబరు 15 నుంచి నవంబరు 15 వరకు ప్రతి రాష్ట్రంలో వారం పొడవునా ప్రచారోద్యమాలు నిర్వహించాలని నిర్ణయించింది. జమిలీ ఎన్నికల ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని నిర్ణయించింది. సెప్టెంబరు 29, 30 తేదీల్లో న్యూఢిల్లీలో సమావేశమైన సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ పలు అంశాలపై చర్చించిన అనంతరం ఒక ప్రకటన విడుదల చేసింది.

పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అంతర్జాతీయంగా ముడి చమురు ధర బ్యారెల్‌కు 89.40 డాలర్ల నుంచి 73.59 డాలర్లకు పడిపోయింది. అంటే దాదాపు 18శాతం మేర తగ్గింది. కానీ, మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు, చమురు ఉత్పత్తి కంపెనీలు దేశీయ రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు అధిక ద్రవ్యోల్బణానికి దోహదపడుతున్నాయి. కూరగాయలు, ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసరాల ధరలు పెరగడానికి కారణమ వుతున్నాయి. ధరల పెరుగుదలకు నిరసనగా ప్రచారాన్ని చేపట్టాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేసింది.

ఇటీవలి కాలంలో మరణించిన సీతారాం ఏచూరి, బుద్ధదేవ్ భట్టాచార్య, ఇతర నేతలకు ఘనంగా నివాళి ఘటిస్తూ సంతాప తీర్మానాలను కేంద్ర కమిటీ ఆమోదించింది.

మణిపూర్‌లో అధ్వాన్న పరిస్థితులు

మణిపూర్‌లో పరిస్థితులు క్షీణించడం పట్ల కేంద్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. లోయకు, ... 3లో

పశ్చిమ బెంగాల్‌లోని ప్రజా ఉద్యమానికి మద్దతు

ఆర్‌జీకార్ ఆస్పత్రిలో పని చేస్తున్న జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడి, హత్యను నిరసిస్తూ ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ప్రజా ఉద్యమానికి కేంద్ర కమిటీ పూర్తి మద్దతును ప్రకటించింది. రాష్ట్రంలోని ఆరోగ్య రంగంతో సహా అన్ని రంగాల్లో పరిఢవిల్లుతున్న పాలక పార్టీ-క్రిమినల్ సంబంధాలను కూడా ఈ ప్రజా ఉద్యమం వ్యతిరేకిస్తోందని చెపుతూ... వైద్య సిబ్బంది భద్రత, రక్షణ కోసం పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని తీసుకురావాలని దేశవ్యాప్తంగా మెడికల్ సిబ్బంది చేస్తున్న డిమాండ్‌కు సీపీఐ(ఎం) మద్దతు ప్రకటించింది. పలు ఇతర రాష్ట్రాల్లో మహిళలు, బాలికలపై పెరుగుతున్న నేరాల పట్ల కూడా కేంద్ర కమిటీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

తెలుగు రాష్ట్రాలకు వరద సాయం

తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఏపీకి రూ.1,036 కోట్లు

అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,492 కోట్లు

కేరళకు కేవలం రూ.145 కోట్లే



వివరాలు 5లో..

నేటినుంచి బడులకు దసరా సెలవులు

15న పునఃప్రారంభం

వివరాలు 13లో..



క్లైమేట్ మార్చ్‌కు బ్రేక్

పోలీసుల అదుపులో వాంగ్‌చుక్

రాజధానిలో నిషేధాజ్ఞలు

అడుగడుగునా అడ్డంకులు



న్యూఢిల్లీ : క్లైమేట్ మార్చ్'లో భాగంగా రాజధాని ఢిల్లీ వైపు తరలి వస్తున్న వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్, మరో 150 మందిని పోలీసులు ఢిల్లీ సరిహద్దుల వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అదుపులోకి తీసుకొని నిర్బంధించారు. వాస్తవానికి ప్రదర్శనకు కొన్ని గంటల ముందే సోమవారం రాత్రి రాజధానిలోని కొన్ని ప్రాంతాలలో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. ఇవి ఈ నెల ఐదవ తేదీ వరకూ అమలులో ఉంటాయి. నిషేధాజ్ఞల ప్రకారం ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడకూడదు. ప్లకార్డులు, బ్యానర్లు ధరించడం చట్టవిరుద్ధం. బాణసంచా, కర్రలు, కత్తులు వంటివి వెంట తీసుకొని వెళ్లడం కూడా నేరమే.

నిషేధాజ్ఞల పేరుతో...

ఈ వారంలో ఢిల్లీలో నిరసనలు, ప్రదర్శనలు, ప్రచారాలు నిర్వహించాలని పలు సంస్థలు యోచిస్తున్నాయని తమకు సమాచారం అందిందని పోలీసులు తెలిపారు. వీటి ...6లో

బ్యాంకాక్‌లో ఘోరం

స్కూల్ బస్సు మంటల్లో చిక్కుకొని 25 మంది చిన్నారులు మృతి



బ్యాంకాక్ : థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకొంది. పాఠశాల విద్యార్థులు, వారి టీచర్‌ను తీసుకెళుతున్న ఓ బస్సు మంటల్లో చిక్కుకొంది. సెంట్రల్ ఉతాయ్ థాని ప్రావిన్స్ నుంచి తిరిగివస్తుండగా జరిగిన ఈ ప్రమాదంలో మొత్తం 25మంది చనిపోయి ఉంటారని భావిస్తున్నారు. ప్రమాదం ... 13లో

ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డు

ఎల్‌ఆర్‌ఎస్ ను వేగవంతం చేయాలి | దసరా లోపు లబ్దిదారులకు 'డబుల్' ఇండ్లు

రాష్ట్ర వ్యాప్తంగా 7,144 ధాన్యం కొనుగోలు కేంద్రాలు : జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబం హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, యూనిక్ నెంబర్‌తో డిజిటల్ ఫ్యామిలీ కార్డు అందించనున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో సీఎస్ శాంతి కుమారితో కలిసి ఫ్యామిలీ డిజిటల్ కార్డు, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (యూడిఏ), ఎల్‌ఆర్‌ఎస్, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ధాన్యం కొనుగోళ్ళ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి సంబంధించి 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నామనీ, ఇప్పటికే ఆ ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు, ... 13లో

ముగిసిన జమ్మూకాశ్మీర్ పోలింగ్

మూడో దశలో 65.58 శాతం ఓటింగ్



శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల మూడో విడతలో 40 స్థానా లకు మంగళవారం ప్రశాం తంగా పోలింగ్ ప్రక్రియ ముగిసింది. మూడో రౌండ్ లో కాశ్మీర్ లోయలోని 16 స్థానాలకు, జమ్మూ డివిజన్‌లోని 24 స్థానాలకు ఓటింగ్ జరిగింది. దీంతో రాష్ట్రంలోని మొత్తం 90 స్థానాలకు ఓటింగ్ ... 13లో

నగరంలో డీజేలపై నిషేధం

ఉల్లంఘిస్తే ఐదేండ్ల జైలు, రూ.లక్ష జరిమానా : హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్




నవతెలంగాణ-సిటీబ్యూరో

ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారితీస్తున్న డీజేలపై హైదరాబాద్ నగర పోలీస శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని ... 13లో

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర పెంపు

ఏకంగా రూ. 48.50 పెరుగుదల





- అక్టోబర్ 1 నుంచే అమలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు మరోమారు షాక్ ఇచ్చాయి. వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను పెంచాయి. 19 కేజీల సిలిండర్‌పై ఏకంగా రూ.48.50 మేర పెరిగినట్టు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మంగళవారం ఉదయం ప్రకటించాయి. పెరిగిన ధరలు అక్టోబర్ 1 నుంచే అమల్లోకి రానున్నట్టు వెల్లడించాయి. ధరల పెంపు తరువాత దేశ రాజధాని ఢిల్లీలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర రూ.1,691 నుంచి రూ.1,740కి పెరిగింది. కోల్‌కత్తాలో రూ.1,802 నుంచి రూ.1,850.50కి, ముంబయిలో రూ.1,644 నుంచి రూ.1,692.50కి, చెన్నైలో రూ.1,855 నుంచి రూ.1,903కి పెరిగాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి.

కాగా అంతకు ముందు సెప్టెంబర్ 1, ఆగస్టు 1న కూడా కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలను కంపెనీలు పెంచాయి. ఇక 14.2 కేజీల గృహ వినియోగ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదని, పాత ధరలే యథాతథంగా కొనసాగుతాయని చమురు కంపెనీలు స్పష్టం చేశాయి. ప్రతి నెలా 1న ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ధరలను సవరిస్తుంటాయి. అందులో భాగంగా మంగళవారమూ సవరించిన ధరలను ప్రకటించాయి.

'మూసీ' కూల్చివేతలు షురూ

స్వచ్ఛందంగా ఇండ్లను కూల్చుకున్న రివర్ బెడ్ నిర్వాసితులు

మలక్‌పేట్‌లోని పలు ప్రాంతాల్లో 150 ఇండ్ల గుర్తింపు

ఐదారు మినహా అన్నీ కూల్చివేత

వాహనాల్లో నిర్వాసితుల సామాన్ల తరలింపు

నాంపల్లి నుంచి జియాగూడ డబుల్ ఇండ్లకు మరో పది కుటుంబాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మూసీ ప్రక్షాళనకు వేగంగా అడుగులు పడుతున్నాయి. మొదటిదశలో భాగంగా ఆర్‌బీ-ఎక్స్ రెడ్ మార్క్ చేసిన రివర్ బెడ్ ఇండ్లను నిర్వాసితులే స్వచ్ఛందంగా కూల్చుకున్నారు. హైదరాబాద్ మలక్‌పేట నియోజకవర్గంలోని చాదర్‌ఘాట్‌లో గల శంకర్ నగర్, వినాయక వీధి, రసూల్‌పుర, మూసానగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం నుంచే కూల్చివేతలు ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే మహ్మద్ బిన్ బలాల, కార్పొరేటర్ల సహకారంతో నిర్వాసితులే స్వచ్ఛందంగా ఇండ్లను కూల్చుకున్నారు. వీరిని ఇప్పటికే చంచల్‌గూడ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సముదాయానికి తరలించారు. మరికొంత మంది నిర్వాసితులను తరలించేందుకు, ఇండ్లల్లోని సామగ్రి తీసుకెళ్లేందుకు అధికారులు వాహనాలను ఏర్పాటు చేశారు. ఒకవైపు కూల్చివేతలు జరుగుతుండగా, మరోవైపు మరికొందరు మూసీ రివర్ బెడ్ నుంచి సర్కారు పునరావాసం కింద ప్రకటించిన మలక్‌పేట్‌లోని పిల్లిగుడిసెలు డబుల్ ఇండ్లకు తరలివెళ్లారు. నిర్వాసితులు కూల్చివేతల దగ్గరే ఉండి తమకు కావాల్సిన ఐరన్, కిటికీలు తదితర వస్తువులు తీసుకున్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయా ప్రాంతాలకు వచ్చి కూల్చివేతల ప్రక్రియను పరిశీలించారు. చిన్నచిన్న ఘటనలు మినహా.. ఇండ్ల తొలగింపు ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది.

సర్వేకు మూడు బృందాలు

మలక్‌పేట్ ... 6లో

పేదలు చేసిన తప్పేంటి..?

మీకు ఓటు వేయకపోవడమేనా..

పండుగపూట పేదలను ఇబ్బంది పెడుతున్నారు

రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి కలిసి పేదలను ఆగం చేద్దామని మాట్లాడుకున్నారా? : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మూసీ పరివాహక ప్రాంతంలో పర్యటన

వివరాలు 13లో

నిర్వాసితులను ఒప్పించిన తర్వాతే కూల్చివేతలు

మూసీ బాధితులకు న్యాయం చేస్తాం

నది సుందరీకరణ నిర్ణయం బీఆర్‌ఎస్ సర్కార్‌దే: ఐటీ, పరిశ్రమలశాఖామంత్రి శ్రీధర్‌బాబు

వివరాలు 5లో

అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం

మీది జనతా గ్యారేజ్ కాదు..జనాన్ని ముంచే గ్యారేజీ

మూసీ పేరుతో వెయ్యి కోట్లు మింగారు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

వివరాలు 13లో

గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యం

రాష్ట్రాన్ని ఆ దిశగా తీర్చిదిద్దుతాం : జపాన్ పర్యటనలో డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సాంకేతికతను అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దీనికోసం జపాన్ కంపెనీ యమానాషీ సహకారాన్ని తీసుకుంటామన్నారు. భవిష్యత్‌లో థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా పునరుత్పాదక విద్యుత్తును ఉత్పత్తి చేయాల్సి ఉందనీ, దానికోసం ఇప్పటి నుంచే పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జపాన్‌లోని టోక్యో నగరానికి వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న యమానాషీ గ్రీన్ హైడ్రోజన్ కంపెనీ పరిశోధన మరియు అభివృద్ధి కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. అక్కడి సైంటిస్టులు, నిర్వహకులతో గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఉత్పత్తి ప్రక్రియ, ఇతర పునరుత్పాదక విద్యుత్ సాంకేతికతలపై చర్చించారు. ఆయన వెంట రాష్ట్ర ఆర్థికశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సీఎమ్‌డీ ఎన్ బలరాం తదితరులు ఉన్నారు. సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తూ నీటిని ఎలక్ట్రోలైజింగ్ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్ మరియు ఆక్సిజన్‌గా విడగొట్టే యంత్రభాగాలను యమానాషి కంపెనీ రూపొందిస్తోంది. ఈ విధంగా ఉత్పత్తి అయిన హైడ్రోజన్‌ను రేసింగ్ కార్లకు ఇంధనంగా, సూపర్ మార్కెట్లలో ఫ్యూయల్ సెల్స్‌గా, ఫ్యాక్టరీల్లో బాయిలర్లకు ఉష్ణాన్ని అందించేలా వినియోగిస్తున్నారని అక్కడి నిర్వాహక ఇంజినీర్ కునిగి వివరించారు. ఈ మొత్తం ప్రక్రియలో



థర్మల్ విద్యుత్‌ను కాకుండా సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తున్నామనీ, అందుకే దాన్ని గ్రీన్ హైడ్రోజన్‌గా పిలుస్తున్నామని తెలిపారు. ఈ తరహా ప్లాంట్లను రాష్ట్రంలో నెలకొల్పేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర అధికారుల్ని ఆదేశించారు. రాష్ట్రంలో నీటి వసతి, సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలు విస్తారంగా ఉన్నందున గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్లను ఏర్పాటు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యే గ్రీన్ హైడ్రోజన్ ఎరువుల కర్మాగారాలు, ఆర్టీసీ, ఇతర పరిశ్రమలకు సరఫరా చేయోచ్చన్నారు. అలాగే సోలార్ ప్లాంట్లలో బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం(బిఇఎస్ఎస్) తయారీ విభాగాన్ని కూడా డిప్యూటీ సీఎం బృందం పరిశీలించింది. పగటిపూట ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను నిల్వ చేసేందుకు ఈ బ్యాటరీలు ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ తరహా సాంకేతికత లేనందున సోలార్ మిగులు విద్యుత్ వృథా అవుతున్నదని ఆయన చెప్పారు. సింగరేణి ఏర్పాటు చేసిన 245 మెగావాట్ల సోలార్ ప్లాంట్లకు, త్వరలో ఏర్పాటు చేయనున్న మరో వెయ్యి మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్లకు ఈ సాంకేతికత ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా యమానాషీ సంస్థ అధికారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాటు, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టం సాంకేతికత వినియోగంపై ఉమ్మడి భాగస్వామ్యంతో ప్లాంట్ల నిర్మాణం కోసం కలిసి రావాలని కోరారు. దీనిపై యమానాషీ అధికారులు సానుకూలంగా స్పందించారు. ఉన్నత స్థాయిలో చర్చించి నిర్ణయిస్తామన్నారు.

షిబుయా క్రాసింగ్ తరహాలో జంక్షన్ల అభివృద్ధి

టోక్యో నగరంలోని షిబుయా క్రాసింగ్ ఒక అద్భుతమనీ, హైదరాబాద్‌లో కూడా ఆ తరహా జంక్షన్లను అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. మూడు రోజుల జపాన్ పర్యటనలో భాగంగా మంగళవారంనాడాయన టోక్యో నగరంలో హచుకో రైల్వేస్టేషన్ దగ్గరి షిబుయా క్రాసింగ్‌ను సందర్శించారు. ఒకేసారి మూడువేల మంది బాటసారులు ఎటువంటి ఆటంకం లేకుండా రోడ్లు దాటడానికి చేసిన ఏర్పాటును ఆయన పరిశీలించారు. రోజుకు కనీసం 5 లక్షల మంది పాదచారులు ఒక్క చిన్న ప్రమాదం జరగకుండా ఈ రైల్వే మరియు రోడ్డు కూడలి నుండి దాటుతుంటారని, ప్రపంచంలోనే ఇది అతి పెద్ద రక్షణతో కూడిన పాదచారుల క్రాసింగ్ అని ఆయన ప్రశంసించారు. హైదరాబాద్ లో అత్యంత రద్దీగా ఉండే కూడళ్లలో షిబుయా తరహా ట్రాఫిక్ నియంత్రణ పద్ధతిని అమలుచేస్తామన్నారు. షిబుయా క్రాసింగ్ వద్ద భారత ఎంబసీ అధికారులు అక్కడ వినియోగిస్తున్న అత్యాధునిక సాంకేతికతను డిప్యూటీ సీఎం బృందానికి వివరించారు.

మహాత్ముడికి సీఎం నివాళి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అహింసనే ఆయుధంగా మలిచి, మానవాళికి మానవత్వం నేర్పిన మహనీయుడు మహాత్మాగాంధీ అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీజయంతి సందర్భంగా మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర్య పోరాట దిక్సూచి, భరతజాతి మౌలిక స్ఫూర్తి, అంతర్జాతీయ సత్యాగ్రహ దినోత్సవంగా గాంధీ జయంతిని పాటిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీకి ఆయన నివాళులు అర్పించారు.

లాల్‌బహదూర్ శాస్త్రికి నివాళి

'జై జవాన్ జై కిసాన్' నినాదం ద్వారా రైతులు, సైనికుల గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కొనియాడారు. అక్టోబర్ 2న లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పించారు. నిరాడంబరుడైన శాస్త్రి రాజకీయ నేతల్లో అరుదైన వ్యక్తి అనీ, దేశాన్ని అమితంగా ప్రేమించే నాయకుడిగా కీర్తిగడించారని చెప్పారు. తన జీవితాన్ని దేశ సేవకు అంకితం చేశారనీ, ఆయన వ్యక్తిత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఎంఎస్ఎంఈలో బీసీలకు సబ్సిడీలు వర్తింపచేయాలి

మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ - 2024 లో ఇతర వర్గాలకు ఇచ్చిన మాదిరిగానే బీసీలకు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులు తీసుకొచ్చి బీసీల అంశాలను చేర్చేందుకు సానుకూలంగా స్పందించారు. దీంతో మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావుతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మేధావులు , రిటైర్డ్ ఐఏఎస్‌లు ,బీసీ ఎమ్మెల్యేలు , కార్పొరేషన్ చైర్మెన్లు , పారిశ్రామిక వేత్తలతో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎంఈ జాతీయ రిటైర్డు డైరెక్టర్ ఆఫ్ జనరల్ చుక్కా కొండయ్యతో పాటు రిటైర్డు ఐఏఎస్ లు , మేధావులు ,పారిశ్రామికవేత్తలతో కలిపి కమిటీ వేయాలని నిర్ణయించారు. ఎంఎస్ఎంఈలో బీసీలకు సంబంధించిన అంశాలను చేర్చేందుకు వారి సలహాలు సూచనలు తీసుకొని అందులో చేర్చాల్సిన అంశాలపై కమిటీ నిర్ణయం తీసుకోనుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ పాలసీ దేశంలోనే బెస్ట్ విధానంగా అభివర్ణించారు. ఇందులో ఇతర వర్గాలకు ఇచ్చిన మాదిరి బీసీలకు కల్పిస్తే వారిలో పారిశ్రామిక అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ ఎంఎస్ఎంఈలో బీసీలకు సంబంధించిన ఎలాంటి అంశాలు చేర్చలేదని సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు బీసీ కులాలకు సంబంధించిన కుల వృత్తులే అధికంగా ఉంటాయనీ,ఈ విధానంలో బీసీలకు సబ్సిడీలు ఇతర అంశాలు చేరిస్తే లక్షలాది కుటుంబాలు ఈ పాలసీ ద్వారా ఉపాధి అవకాశాలు దొరకటంతో పాటు స్వతహాగా కుల వృత్తులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆర్థిక వృద్ధి సాధించటానికి ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి బీసీ కుటుంబం ఒక సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమ అని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం తెలిపారు. గోల్డ్ స్మిత్ ,రజక ,నాయి బ్రాహ్మణ ,తదితర చేతి వృత్తుల వారికి బీసీల అంశాలు చేరిస్తే ఎంఎస్ఎంఈ లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. జాతీయ ఎంఎస్ఎంఈలో ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న సబ్సిడీల్లో బీసీ ,మైనారిటీ డిజేబుల్ వాళ్ళకి కూడా ఇవ్వాలని రిటైర్డు ఐఏఎస్ చిరంజీవులు సూచించారు. ఎంఎస్ఎంఈ లో బీసీలకు ప్రత్యేక విధానం ఉండాలనీ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు రాష్ట్రంలో బీసీలకు అందించవచ్చని సూచించారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్ , వీర్లపల్లి శంకర్ బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవల్ని వినియోగించుకోండి

- ఆత్మీయులకు బహుమతులు పంపండి
- నాలుగు నెలలపాటు

డాక్ పార్సిల్ మహోత్సవ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



దసరా, దీపావళి, గురునానక్ జయంతి, క్రిస్టమస్, న్యూ ఇయర్, సంక్రాంతి...వచ్చే నాలుగునెలలు వరుస పండుగలే. ఈ సీజన్‌లో ఆత్మీయులకు తక్కువ ఖర్చుతో, వేగంగా బహుమతుల్ని చేరవేసేందుకు తపాలాశాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. దానికోసం వచ్చే నాలుగునెలలు వర్తించేలా 'డాక్ పార్సిల్ మహోత్సవ్' ను నిర్వహిస్తున్నది. స్థానికంగానే కాకుండా, దేశంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా, విదేశాలకు సైతం పార్సిళ్లను బట్వాడా చేసేలా ఏర్పాట్లు చేసామని తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ హెచ్ శరత్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 6,268 పోస్టాఫీసుల్లో పార్సిల్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. అదేసమయంలో రాష్ట్రవ్యాప్తంగా 31 ప్రత్యేక కేంద్రాలను కూడా నెలకొల్పినట్టు ఆయన వివరించారు. పార్సిల్ బుకింగ్స్ కోసం పోస్టాఫీసుల్లో పనిగంటలు పొడిగించామనీ, ఇండ్లు, కార్యాలయాల నుంచి నేరుగా పార్సిళ్లు సేకరించే ఏర్పాటు కూడా చేశామన్నారు. గ్రామస్థాయి పరిశ్రమలకు సేవలు అందించేందుకు 1,036 కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటయ్యాయనీ, 48 ఫ్రాంఛైజీ ఔట్‌లెట్లలో కూడా స్పీడ్ పోస్ట్ సౌకర్యాలు కల్పించామన్నారు. 31 పార్సిల్ ప్యాకింగ్ యూనిట్లతో పాటు సూక్ష్మ చిన్న, మధ్య తరహా పరిశ్రమల సరుకు ఎగుమతులు, స్వయం సహాయక బృందాలు, హస్తకళలు (హ్యాండీక్రాఫ్ట్), చేనేతరంగానికి సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే ఇంటర్నేషనల బిజినెస్ సెంటర్ (ఐబీసీ) ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సర్వీసులు కూడా ఉన్నాయని తెలిపారు. వినియోగదారులకు తమ వస్తువుల బట్వాడాకు సంబంధించి ప్రీ డెలివరీ అలెర్ట్స్‌తో పాటు ఆన్‌లైన్ ట్రాకింగ్, డోర్ డెలివరీ సౌకర్యాలు కూడా కల్పిస్తున్నామని ఆయన వివరించారు. పార్సిళ్లు చేరవేసేందుకు దేశీయంగా వివిధ నగరాలను కలుపుతూ 37 డైరెక్ట్ విమాన సర్వీసుల్ని వినియోగించుకుంటున్నామనీ, మరో 13 విదేశీ విమానాల ద్వారా కూడా పార్సిళ్లను బట్వాడా చేస్తున్నామని చెప్పారు. పోస్టాఫీసుల ద్వారా పార్సిళ్లను బుక్ చేసుకుంటే రకరకాల ఆఫర్లు, సేవల్ని కూడా వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు పోస్టల్ పార్సిల్ సర్వీసుల్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రుణమాఫీ

- దుర్బుద్ధితోనే సర్కారుపై బీఆర్ఎస్, బీజేపీ విమర్శలు : మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మూడు విడతల్లో రూ.18వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమచేశామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.7,656 కోట్లు రైతుబంధు బకాయిలు కూడా వేశామన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి విలేకర్లతో మాట్లాడారు. రైతులను ఆదుకుంటున్న ప్రభుత్వానికి బీఆర్ఎస్, బీజేపీ నేతలు సహకరించకపోగా తమపై విమర్శలు చేస్తున్నారన్నారు. 42 లక్షల మందికి రుణమాఫీ చేశామని ఎప్పుడూ చెప్పలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బకాయిలను ఆ పార్టీ లెక్కలోకి తీసుకోవడం లేదని విమర్శించారు. పంటరుణాలు తీసుకున్న 42లక్షల మంది రైతుల వివరాలను బ్యాంకర్లు ఇచ్చారనీ, వారికి రూ.31వేల కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉందన్నారు.రుణమాఫీ కాని వారి వివరాలు పంపాలని అధికారులను ఆదేశించామన్నారు. ఒకే నెలలో 22లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.18వేల కోట్లు జమ చేశామని గుర్తు చేశారు. రూ.2లక్షలకు పైగా రుణం ఉన్న వారికి రూ.2లక్షలు వేస్తామని చెప్పాం. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలనే దుర్బుద్ధితో ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లు పాలించిన పార్టీ నేతలు కూడా రుణమాఫీని విమర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు.

పామాయిల్ రైతులకు దసరా కానుక

రూ. 17,043కు పెరిగిన గెల ధర

పామాయిల్ గెల ధర రూ. 17,043కు పెరగడంతో రైతులకు దసరా కానుక అందిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. రాష్ట్రంలో పామాయిల్ పామ్ సాగు లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని చెప్పారు. పామాయిల్ దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకునేందుకు చర్యలను తీసుకోవాలని కేంద్రాన్ని కోరామన్నారు.

సామాజిక వర్గ ఉద్యమాల సూరీడు 'ఏచూరి'

ఆయన మరణం దేశానికి తీవ్ర నష్టం

- రక్తం ఎర్రగా ఉన్నంత కాలం కమ్యూనిస్టులు ఉంటారు: సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- బీమా ప్రయివేటీకరణను అడ్డుకున్న నాయకులు ఏచూరి: రాజ్యసభ మాజీ సభ్యులు, సీనియర్ నాయకులు పి.మధు
- గొప్ప మేధావి, తాత్వికవేత్తను దేశం కోల్పోయింది : ఎమ్మెల్సీ, ప్రముఖ కవి గోరటి వెంకన్న
- మహబూబ్‌నగర్‌లో ఏచూరి సంస్మరణ సభ





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

సామాజిక వర్గ ఉద్యమాల సూరీడు, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభను మంగళవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రాములు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. జీవిత కాలంలో ఆయన ఎవరి కోసం తపన చెందేవారో.. ఏ సిద్ధాంతం కోసం పనిచేశారో.. ఆ ప్రజలు నేడు ఆయనను గుండెల్లో పెట్టుకున్నారని చెప్పారు.

ఆయన మరణం మనదేశానికి తీరని లోటన్నారు. విదేశాల్లో కమ్యూనిస్టు పార్టీలు కూడా తామొక ముఖ్య నేతను కోల్పోయామని విచారం వ్యక్తం చేశాయన్నారు. ఏచూరి మనకందించిన ఆశయాల బాటలో నడవడమే నిజమైన నివాళి అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక, ఆర్థిక, సామాజిక, ఫెడరలిజం గురించి ఆయన ప్రతి ఉపన్యాసంలోనూ విడమరిచి చెప్పేవారని గుర్తు చేశారు. నేడు దేశంలో లౌకిక తత్వానికి ఆటంకంగా, ప్రమాదకరంగా మారిన బీజేపీని సాగనంపడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు.ప్రజల ఆస్తి అయిన ప్రభుత్వరంగ సంస్థ ఎల్‌ఐసీని ప్రయివేటుపరం చేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని, పార్లమెంటులో బిల్లును అడ్డుకున్న మేధావి ఏచూరి అని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, రాజ్యసభ మాజీ సభ్యులు పి.మధు గుర్తు చేశారు.

పీడిత తాడిత ప్రజలు, దేశ, విదేశాల్లోని కమ్యూనిస్టు పార్టీల నేతలు, సామాజిక వేత్తలు ఏచూరి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారన్నారు. ఆయన మరణం దేశ అభివృద్ధికి, వామపక్ష పార్టీల ఎదుగుదలకు తీరని లోటన్నారు. జీవిత కాలంలో ఆయన అందించిన సేవలను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు. ప్రణబ్‌ముఖర్జీ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో బీమా బిల్లును పార్లమెంటులో అడ్డుకున్నారన్నారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం వద్దని ఆయన అనేక సార్లు నిలదీశారన్నారు. మనది బహుళ రాష్ట్రాలు కల్గిన విశాల లౌకిక భారతదేశం అని, మోడీ తలకిందులుగా తపస్సు చేసినా జమిలి ఎన్నికల నినాదం చెల్లుబాటు కాదని అన్నారు.

గొప్ప మేధావి..

ఈ దేశం గొప్ప మేధావి, తాత్వికవేత్తను కోల్పోయిందని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి, గాయకులు గోరటి వెంకన్న అన్నారు. విశాలమైన భారత తత్వ శాస్త్రాన్ని 10 వాక్యాలలో చెప్పారంటే ఆయన ఎంత మేధావో అర్థం చేసుకోవచ్చని చెప్పారు. ఒక్క మాట పొల్లు పోకుండా మాట్లాడేవారని, సంగీతం సైతం ఆయనకు బాగా తెలుసని అన్నారు. ప్రచండ లాంటి కమ్యూనిస్టులకు సైతం ఏచూరి మార్గదర్శి అన్నారు. సుందరయ్య వంటి కమ్యూనిస్టు అగ్ర నేతల్లో ఆయన చేరిపోయారన్నారు. ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, అభ్యుదయ వాది జనార్ధన్, మున్సిపల్ చైర్మెన్ ఆనంద్‌గౌడ్, సీపీఐ సీనియర్ నాయకులు కందాల రామకృష్ణ, బాలకృష్ణ, మాస్ నాయకలు రామ్‌చందర్, సీపీఐ(ఎం) నాయకులు కిల్లెగోపాల్, పద్మ, కురుమూర్తి, చంద్రకాంత్, బెక్కెం జనార్ధన్, కడియాల మోహన్, ప్రశాంత్, భరత్, రాజ్‌కుమార్, నందు, భాస్కర్ పాల్గొన్నారు.

- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

జమిలీ ప్రజాస్వామ్య విరుద్ధం

(మొదటిపేజీ తరువాయి)

కొండ ప్రాంత జిల్లాలకు సరిహద్దుల్లో గల ప్రాంతాల్లో దాడులు చోటు చేసుకుంటున్నాయి. మౌలికమైన సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యాయి. ఈ పరిస్థితి ఘర్షణలకు దారి తీస్తోంది. జాతుల విభజన మరింత ధృడమయ్యే పరిస్థి తులు అభివృద్ధి చెందడానికి అనుమతిస్తోంది.మణిపూర్ పట్ల కేంద్రం తన బాధ్యతను విడనాడిందనేది అత్యంత స్పష్టంగా కనిపిస్తోంది. గత 16 మాసాల్లో ఒక్కసారి కూడా ప్రధాని మోడీ మణిపూర్‌లో పర్యటించకపోవడమనే వాస్తవం దీనికి బలం చేకూరుస్తోంది. సమస్యను పరిష్కరించడానికి అవసరమైన రాజకీయ చర్చలు, పరిష్కారాలకు అనువైన పరిస్థితులు సృష్టించే దిశగా మొదటి చర్యగా ముఖ్యమంత్రి బీరేన్ సింగ్‌ను తొలగిం చాలని సీపీఐ(ఎం) పునరుద్ఘా టిస్తోందని చెప్పింది. అన్ని కమ్యూనిటీల ప్రజల హక్కులకు హామీ కల్పించడంతో పాటూ శాంతి, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు అనువైన పరిస్థితిని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకుని, ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ చర్చల ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేసింది.



ఇజ్రాయిల్‌కు దారుణమైన మద్దతు

పాలస్తీనియన్ల ప్రయోజనాలకు మద్దతునిస్తూ భారత్ దీర్ఘకాలంగా అనుసరిస్తూ వచ్చిన విధానాన్ని మోడీ ప్రభుత్వం విడనాడింది. ఆక్రమిత భూభాగాల నుండి 12 మాసాల్లోగా ఇజ్రాయిల్ వైదొలగాలని కోరుతూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో తీర్మానం పెట్టి దానిపై ఓటింగ్ జరిపితే భారత్ ఓటు వేయకుండా గైర్హాజరైంది. భారత్‌లో తయారయ్యే ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఇజ్రాయిల్‌కు ఎగుమతి చేయడానికి ప్రభుత్వం అనుమతిస్తోంది. ఈ ఆయుధాలను గాజాలో ఇజ్రాయిల్ సాయుధ బలగాలు ఉపయోగిస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధాల ఎగుమతులపై తక్షణమే నిషేధం విధించాలని కేంద్ర కమిటీ డిమాండ్ చేసింది.

నిర్మలా సీతారామన్‌పై కేసు

ఎన్నికల బాండ్ల పథకం ద్వారా పార్టీలకు విరాళాలను బలవంతంగా గుంజారంటూ వచ్చిన ఫిర్యాదులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, తదితరులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని బెంగళూరులోని ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేయడాన్ని కేంద్ర కమిటీ గమనంలోకి తీసుకుంది. ఈ కేసును సక్రమంగా దర్యాప్తు చేయాలని, ఇందుకు సంబంధించి ఆర్థిక మంత్రిని ఇంటరాగేట్ చేయాలని కోరింది.

సమ్మె పోరాటాలకు మద్దతు

తమిళనాడులోని కాంచీపురంలో సమ్మె చేస్తున్న శాంసంగ్ కార్మికులకు కేంద్ర కమిటీ పూర్తి మద్దతును ప్రకటించింది. "యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి గల హక్కును వినియోగించుకోవడానికే కార్మికులు సమ్మె చేస్తున్నారు. అయితే కార్మికులు యూనియన్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించేది లేదంటూ శాంసంగ్ స్పష్టం చేసింది. ఇప్పటివరకు యూనియన్ నమోదుకు కార్మిక శాఖ కూడా అనుమతించకపోవడం దురదృష్టకరం. వెంటనే ఈ విషయంలో జోక్యం చేసుకుని, యూనియన్ రిజిస్టర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలి" అని తమిళనాడు ప్రభుత్వానికి కేంద్ర కమిటీ విజ్ఞప్తి చేసింది.

సెప్టెంబరు 28 నుంచి నిరవధిక సమ్మెకు దిగిన ఫెర్రో స్క్రాప్ నిగమ్ లిమిటెడ్ (ఎఫ్ఎస్ఎన్ఎల్) కార్మికులకు కేంద్ర కమిటీ సంఘీభావం తెలిపింది. లాభాలు ఆర్జిస్తున్న మినిరత్న కంపెనీ ఎఫ్ఎస్ఎన్ఎల్‌ను ప్రయివేటీకరించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ కార్మికులు సమ్మెకు దిగారు. జపాన్ బహుళ జాతి కంపెనీకి ఈ కంపెనీని విక్రయించాలన్నది ప్రభుత్వ ఆలోచనగా వుంది. దేశంలో కీలకమైన ఉక్కు పరిశ్రమలో ఎఫ్ఎస్ఎన్ఎల్ భాగమైనందున ఇది స్వీయ ఓటమి చర్యగా వుంది.

నేడు ఎంగిలి పూల బతుకమ్మ

- తొమ్మిది రోజుల పాటు వేడుకలు
- 10న సద్దుల బతుకమ్మతో ముగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



చిన్నా పెద్దా అనే తేడా లేకుండా బతుకమ్మ పండుగను అంగరంగా వైభవంగా తెలంగాణ మహిళలు జరుపుకుంటారు. తీరొక్క పూలతో సాగే వేడుకను 9 రోజులపాటు నిర్వహిస్తారు. పెత్తర అమావాస్య రోజు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై ఈనెల 10న సద్దుల బతుకమ్మతో వేడుకలు ముగియనున్నాయి. తెలంగాణ సంస్కృతికి చిహ్నం బతుకమ్మ పండుగ. రంగురంగుల పూలతో ప్రతి గ్రామం శోభాయమానంగా మారిపోతుంది. ప్రపంచంలో పూలను పూజించే అరుదైన పండుగ ఇది. జీవితమంతా సంతోషంగా సాగిపోవాలనేది బతుకమ్మ పండుగ ఆంతర్యం. గునుగు, తంగేడు, పట్టుకుచ్చు, బంతి, చామంతి వంటి రకరకాల పూలతో బతుకమ్మను పేర్చుతారు. సాయంత్రం సమీపంలో ఉన్న దేవాలయాలు, చెరువుల వద్ద మహిళలంతా గుమిగూడి పాటలు పాడుతూ బతుకమ్మ వేడుకలు జరుపుకుంటారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు.ఆట పూర్తయిన తర్వాత మహిళలు ప్రసాదాన్ని ఒకరికొకరు వాయినం ఇచ్చిపుచ్చుకుంటారు.

ఎంగిలి పూల బతుకమ్మ

బతుకమ్మ తయారీ కోసం ఒక రోజు ముందే పూలను సేకరిస్తారు. అలా నిద్ర చేసిన పూలతో బతుకమ్మను పేర్చడం వల్ల ఎంగిలిపూల బతుకమ్మ అని పిలుస్తారని కథనం. కొన్ని ప్రాంతాల్లో తిన్న తర్వాత బతుకమ్మను పేరుస్తారు. కాబట్టి ఎంగిలి పూల బతుకమ్మ అనే పేరొచ్చిందని చెబుతుంటారు .తొమ్మిది రోజులు సాగే బతుకమ్మ పండుగ వేడుకకు ఒక్కో రోజు ఒక్కో పేరుంది. రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానె బియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా పిలుస్తారు.

ఆడబిడ్డలకు గవర్నర్, సీఎం బతుకమ్మ శుభాకాంక్షలు

తెలంగాణ ఆడబిడ్డలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో నేటి నుంచి 9 రోజుల పాటు సాగే ఈ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సాముహిక జీవన విధానానికీ, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమన్నారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ అందరూ కలిసి పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, వారి కష్టాలను తొలగించాలని కోరుకున్నారు.

పేదల పక్షపాతి బొట్ల శ్రీనివాస్

సంస్మరణ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-జనగామ



కమ్యూనిస్టు ముద్దుబిడ్డ పేదల పక్షపాతి కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ సంఘరి చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన బొట్ల శ్రీనివాస్ సంస్మరణ సభ నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ బొట్ల శ్రీనివాస్ చిత్రపటానికి తమ్మినేనితో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం.కనకారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడారు. శ్రీనివాస్ మృతి పార్టీకి, ప్రజలకు తీరనిలోటని అన్నారు. బొట్ల శ్రీనివాస్.. ప్రజా ఉద్యమాల సారధిగా, కార్మికనేతగా, జనగామ మున్సిపాలిటీలో ఫ్లోర్ లీడర్‌గా ప్రజల కోసం పనిచేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ముఖ్యంగా జిల్లాలో జరిగిన భూపోరాటాలు, ఇండ్ల స్థలాల పోరాటాలు, విద్యా వైద్యం, సాగునీరు, దళిత, గిరిజన సమస్యలపై జరిగిన పోరాటాల్లో ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఉద్యమాల నాయకునిగా నీతి, నిజాయితీగా, నిబద్ధతగా ఉండి కార్యకర్తలను తయారు చేసి పార్టీని నిర్మించారని కొనియాడారు. జనగామ మున్సిపాలిటీలో కౌన్సిలర్‌గా రెండు పర్యాయాలు గెలిచి పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు పెంచుతోందన్నారు.

మత విద్వేషాలు రెచ్చగొట్టి పాలన కొనసాగించడమే కాక, జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసే చర్యలకు పూనుకుంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వరదలు వచ్చి నష్టపోయిన రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని తెలిపారు. శ్రీనివాస్ భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన ఎంచుకున్న ఆశయాలు, సిద్ధాంతాల కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ పార్టీల నాయ కులు, ప్రముఖ డాక్టర్లు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ.. శ్రీనివాస్ అందరివాడంటూ ఆయనతో తమకున్న అనుబంధాన్ని నెమర వేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, వరంగల్ జిల్లా నాయకులు సారంపల్లి వాసుదేవారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి, రాష్ట్ర నాయకులు స్కైలాబ్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ వైద్యులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సుగుణాకర్ రాజు, వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు రాగల్ల ఉపేందర్, గద్దల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



యువత సృజనాత్మకతకు అవకాశం ఇచ్చేందుకే యూత్ లిటరరీ

తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

యువతలో ఉన్న సృజనాత్మకశక్తిని వెలికి తీయటం, వారిలో ఉన్న వినూత్న భావాలను వారే స్వేచ్ఛగా ప్రకటించుకునే అవకాశాన్ని కల్పించటమే యూత్ లిటరరీ ఫెస్ట్ ప్రధాన లక్ష్యమని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎం.వెంకటేష్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యూత్ లిటరరీ ఫెస్ట్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. బుధ, గురువారాల్లో యూత్ లిట రరీ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిలో యువత(40ఏండ్ల లోపు వారే)కు అవకాశం ఇస్తు న్నట్టు తెలిపారు. స్వీయ నవలా విశ్లేషణ, స్వీయ కథా విశ్లేషణ, విమర్శ, కవిత్వం, పాటపై చర్చిస్తారని పేర్కొన్నారు.. బుధవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. యువ కవులు, రచయితలు ఉపయోగించుకోవాలని కోరారు. కార్య క్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహన్ కృష్ణ , డీవైఎఫ్ఐ హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు హస్మీబాబు, జావేద్, గోపి పాల్గొన్నారు.

సంపాదకీయం

బతుకమ్మ



> బతుకమ్మ వచ్చిందంటే ఆడపచుకులకు చీరలు పంచిపెట్టి చేతులు దులుపుకోవడంలో ప్రభుత్వాలు తల మునకలవు తున్నాయి. మహిళలను ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు పండుగలను సైతం ఓ ఎరగా వాడు కుంటున్నాయి. ఈ సృష్టికి మూలమైన అమ్మాయిని కాపాడుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బతికేది ఎట్టమ్మ ఉయ్యాలో' అంటూ దశాబ్దాలుగా పాడుకుంటున్నా ఆ ప్రశ్నకు సమాధానం నేటికీ దొరకలేదు.

ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ. ఈ సృష్టికి మూలమైన మహిళను అగ్రభాగాన నిలిపే పండుగ. ప్రకృతిని పూజించే గొప్ప పండుగ. సామాజిక అనుబంధాల సమాహారమీ పండుగ. తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అన్నం పెట్టే మట్టిని గౌరవిస్తూ, పూలను పూజిస్తూ మహిళలంతా కలసి ఆడిపాడటం ఒక్క బతుకమ్మలోనే మనకు అగుపిస్తుంది. ఆడపిల్లను 'బతుకమ్మా' అని కోరుకునే పండుగ. అందుకే దీన్ని మహిళల పండుగంటారు.

పండుగంటే ఓ ఆనందం. పండుగంటే ఓ ఉత్సాహం. పండుగంటే ఓ చైతన్యం. అందునా బతుకమ్మంటే ఆడపిల్లల సంబురం. అయితే బంధాలన్నీ ఆధునికతలో కొట్టుకుపోతున్న సమాజంలో మనం బతుకుతున్నాం. ఈ యాంత్రిక సమాజంలో ఆమె వేదన, బాధ, దు:ఖం, సుఖం, సంతోషం పంచుకునే వారే కరువయ్యారు. ఆ లోటును కాస్తయినా భర్తీ చేసేదే ఈ పండుగ. ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతకనిద్దాం... చదవనిద్దాం.. అంటూ జరుపుకునే పండుగ. ఇలా అమ్మాయిల సమానత్వాన్ని కోరుతూ బతుకమ్మను దశాబ్దాలుగా జరుపుకుంటున్నాం. ఏడాదికేడాది పండుగ ప్రధాన్యం పెరుగుతూనే ఉంది. పండుగలు వస్తున్నాయి, పోతున్నాయి. సమానత్వం మాత్రం కనుచూపుమేర అగుపించడం లేదు. ఆడపిల్ల మనుగడ ప్రశ్నగానే మిగిలిపోయింది. ఇది అత్యంత విషాదం.

దేశం గుండె జల్లుమనిపించిన కోలకత్తా డాక్టర్ ఘటన దీనికి ఓ నిదర్శనం. గుజరాత్ మారణహోమంలో తన వారిని పోగొట్టుకొని, సామూహిక లైంగిక దాడికి గురైన బిల్కిస్‌బానో మరో సజీవ సాక్ష్యం. తనకు జరిగిన అన్యా యానికి కుంగిపోకుండా పోరాటం చేసి నిందితులను జైలుకు పంపిన సాహస వనిత బిల్కిస్. అలాంటి నీచమైన వారిని బీజేపీ పాలిత గుజరాత్ ప్రభుత్వం విడుదల చేసింది. కాషాయ దళం వారిని పూలదండలతో ఊరంతా ఊరేగించింది. ఈ ఒక్క ఉదాహరణ చాలదూ మహిళల పట్ల వారి గౌరవం ఏపాటిదో అర్థం చేసుకోవడానికి.

కోకొల్లలుగా జరుగుతున్న ఇలాంటి అమానుష ఘటనలు అమ్మాయిలకు బతుకు లేకుండా చేస్తుంటే.. ఆడపిల్లను భారంగా భావిస్తున్న వాళ్లను ఈనాటికీ చూస్తూనే ఉన్నాం. పుట్టక ముందే ఉసురు తీస్తున్న వారు కొందరైతే, పురిట్లోనే ఊపిరి తీసేసేవారు మరికొందరు. పుట్టాక పారేసే వారు ఇంకొందరు. ఇన్ని అవాంతరాలు దాటి కళ్లు తెరిచి భూమ్మీదకి వచ్చినా ఆడబిడ్డ అడుగడుగునా వివక్షకు గురవుతూనే ఉంది. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని తెలిసినా కొనసాగుతూనే ఉన్నది. కారణంగా స్త్రీ, పురుష నిష్పత్తిలో ఊహించని తేడా వస్తోంది. ఇప్పటికే వివాహానికి ఆడపిల్లలు దొరక్క ఇబ్బంది పడుతున్న వారిని మనం చూస్తున్నాం.

2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యిమంది పురుషులకు 940 మంది మాత్రమే మహిళలున్నట్టు తేలింది. ఇలా బాలికల సంఖ్య అతి వేగంగా తగ్గడానికి లింగ వివక్షే ప్రధాన కారణం. చట్టాలెన్ని వచ్చినా పరిస్థితిలో ఏ మాత్రం మార్పు లేదు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. ఆడపిల్లలకు విద్యావకాశాలు కూడా తగ్గిపోతున్నాయి. పెండ్లి పేరుతో ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారు. పోషకాహార లోపం కూడా వారి ఎదుగుదలకు మరో ప్రధాన సమస్య. కుటుంబ ఆర్థిక సమ్యలే ఇందుకు కారణం. పనికోసం వలసలు పోతున్న అమ్మాయిల సంఖ్య తక్కువేమీ లేదు. అక్కడ ఆదుకునేవారు లేక లైంగిక దాడులకు గురవుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే ప్రభుత్వాలు చెబుతున్న మహిళా సాధికారత కేవలం ఉపన్యాసాలకే పరిమితమని స్పష్టమవుతోంది.

బతుకమ్మ వచ్చిందంటే ఆడపచుకులకు చీరలు పంచిపెట్టి చేతులు దులుపుకోవడంలో ప్రభుత్వాలు తల మునకలవుతున్నాయి. మహిళలను ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు పండుగలను సైతం ఓ ఎరగా వాడు కుంటున్నాయి. ఈ సృష్టికి మూలమైన అమ్మాయిని కాపాడుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయి. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బతికేది ఎట్టమ్మ ఉయ్యాలో' అంటూ దశాబ్దాలుగా పాడుకుంటున్నా ఆ ప్రశ్నకు సమాధానం నేటికీ దొరకలేదు. ఇక 'బేటీ బచావో.. బేటీ పడావో' అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్న బీజేపీ నినాదాలు వింటూ మురిసిపోవడానికి తప్ప మరెందూ పనికి రావడం లేదు.

మహిళల రక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యతగా ఉండాలి. పాఠశాల విద్య నుండే మహిళా సమానత్వంపై విద్యార్థుల్లో అవగాహన కల్పించాలి. అమ్మాయి కూడా తనతోటి మనిషే అనే స్పృహ అబ్బాయిల్లో కల్పించాలి. అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచినపుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అన్న గాంధీజీ జయంతి కూడా ఈరోజే. గాంధీ కోరిన అలాంటి రోజు రావాలంటే లక్షలు ఖర్చుపెట్టి బతుకమ్మను ఘనంగా జరిపితే సరిపోదు. ఈ బతుకమ్మ పండుగ సాక్షిగా నిజమైన మహిళా సాధికారత దిశగా పాలకుల విధానాలు ఉండాలి. నడిచే బతుకమ్మలకు రక్షణ కల్పించాలి. అప్పుడే నిజమైన బతుకమ్మ సంబురం.

మెయిల్ @ నవతెంగాణ

చీకటి జీవో 317 రద్దు చేయండి సార్...

గత ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవో 317 వలన ఎంతోమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం అవగాహన లేకుండా, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా తీసుకొచ్చిన ఈ చీకటి జీవో ఉద్యోగుల పాలిట ఓ గుదిబండగా మారింది. స్థానికతకు సరికొత్త నిర్వచనాన్ని చెప్పిన ఈ జీవోను ఉద్యోగులు వ్యతిరేకించినా పాలకులు పట్టించు కోలేదు. పాలనా సౌలభ్యం కోసమంటూ ఏర్పాటు చేసినా జిల్లాలను జోన్లుగా విభజించి ఎక్కడికి పడితే అక్కడికే బదిలీలు చేయడంతో కుటుంబాలకు దూరంగా ఉంటూ నానా అవస్థలు పడుతున్నారు. మరికొంత మంది విధులకు రోజువచ్చి, పోయే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. మరికొంతమంది మనోవేధనకు గురై గుండెపోటుతో చనిపోతున్నారు. ఇలాంటి పరిస్థితి కల్పించిన జీవోను రద్దు చేయాలని శాంతియుత ధర్నాలు, ఉద్యమాలు, నిరాహార దీక్షలు చేసినా నాటి పాలకులు స్పందించిన పాపాన పోలేదు. ఉద్యోగుల సర్దుబాటు పేరుతో సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా బలవంతంగా పక్క జిల్లాలకు బదిలీలు చేశారు. ఇది అన్యాయమంటూ ఎంత మొత్తుకున్నా పట్టించుకోకపోగా నిరసన తెలిపిన ఉద్యోగుల్ని అక్రమంగా అరెస్టులు చేశారు. అప్పుడు పీసీసీ అధ్యక్షునిగా ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్యోగుల పోరాటానికి సంఘీభావం తెలుపుతూ తాము అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. జీవోను రద్దు చేస్తామని హామీనిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆధ్యక్షతన 317 జీవోపై మంత్రివర్గ సంఘం ఏర్పాటు చేశారు. ఈ జీవోను ఎప్పుడు రద్దు చేస్తారా అని ఉద్యోగులు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారు. ఉద్యోగ,ఉపాధ్యాయుల్లో రోజురోజుకూ పెరుగుతున్న అసంతృప్తి, అలాగే ఆందో ళన వల్ల విధులు కూడా సక్రమంగా నిర్వహించలేక పోతు న్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తున్నట్టు మంత్రులు, అధికారులు చెబుతున్నారు. అది వాస్తవమేనని నిరూపించబ డాలంటే ఇచ్చిన మాట ప్రకారం జీవో 317ను రద్దుచేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తు న్నారు. తమ ఆవేదనను తెలియజేయ డానికి గాంధీ జయంతి సందర్భంగా నేడు హైదరాబాద్‌లో గాంధీభవన్ వద్ద తల పెట్టిన మహా శాంతియుత ర్యాలీకి అత్యధికంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరా వాలని కోరుతు న్నాము.

- హరిశంకర్, 8639149923

హెచ్చరిక బోర్డు సరే.. సమస్యకు పరిష్కారమెప్పుడు?

హైదరాబాద్ నగరంలో నలభై శాతం రోడ్లు డ్రెయినేజీ నీటితో తడిసి ముద్దవుతున్నాయి. చిన్నపాటి వర్షానికే రోడ్లపై నుంచి డ్రెయినేజీ నీరు ప్రవహిస్తుండడంతో ప్రజల ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. చాలా పోష్ లొకాలిటీ అలాగే గ్రీన్ ఛాలెంజ్‌లో ఉత్తమ కాలనీగా గుర్తింపు పొందిన కాలనీలు సైతం డ్రెయినేజీ కంపుతో సతమతమ వుతున్నాయి. ఏండ్ల క్రితం వేసిన పైపులైన్ వాటి మీద పెద్ద పెద్ద చెట్లు, వాటి వేర్లతో పైప్ లైన్ ధ్వంసమైన ఆనవాళ్లు చాలా చోట్ల ఉన్నాయి. ఎల్‌బి నగర్, బియన్‌రెడ్డి నగర్, వనస్థలిపురం, మీర్‌పేట్, టికేఆర్ కమాన్, జిల్లెలగూడ, బాలాపూర్‌లలో ఈ సమస్య ఎక్కువగా ఉన్నది. పెరిగిన జనాభాకు తగినట్టుగా పైపులైన్లు ఏర్పాటు చేయకపోవడంతో వర్షం పడినప్పుడల్లా భవంతుల మధ్య ఉన్న రోడ్లపై మురుగునీరు ధారావాహికంగా ప్రవహిస్తోంది. ఈ విషయమై సోషల్ మీడియా ద్వారా పోస్టులు పెట్టినా, కాల్స్ చేసి ఫిర్యాదు చేసినా జీహెచ్ఎంసీ, సీవరేజ్ బోర్డు అధికారుల్లో చలనం లేదు. బియన్ రెడ్డి, బీడి గార్డెన్స్, చైతన్యపురి, కర్మన్‌ఘాట్ దగ్గర మురుగునీరు మోకాలిలోతు వెళుతున్నా చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారే తప్ప సమస్య పరిష్కరించాలనే ఆలోచన లేదు. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత డ్రెయినేజీ పైపులైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో తరుచూ మ్యాన్ హోల్స్ పొంగి రోడ్లపై మురుగు నీరు పారుతోం దనేది తెలియని విషయమా? అక్కడక్కడ గుంతల్లో మురుగునీరు నిల్వ ఉండటంతోవిపరీతమైన దుర్వా సన కూడా వస్తోంది. దోమలు వృద్ధి చెంది కాలనీ వాసులు విషజ్వరాల బారిన పడుతున్నారు. మ్యాన్‌హోల్ ధ్వంసమై రోడ్లు గుంతలమయమైతే నాలుగు కర్రలు నాటి, ప్లాస్టిక్ బాక్సులు పెట్టి హెచ్చరిక బోర్డుపెడుతున్నారే తప్ప శాశ్వత పనులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేద్దామన్న స్పృహ మాత్రం కార్పొరేటర్లకు లేకుండా పోయింది. స్థానిక ఎమ్మెల్యే గెలిచిన పార్టీలో లేకపోవడంతో సమస్యల పరిష్కారానికి ఉత్సాహం కనపరచడం లేదనే విమర్శ కూడా వినిపిస్తోంది.ఏడాదిలో రెండు వందల రోజులకు పైగా మురుగు నీటిలోనే వెళ్లాల్సి న దుస్థితి ఉందంటే ఇక్కడి కాలనీవాసులు ఎలాంటి పరిస్థితుల మధ్య జీవిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా స్థానిక నాయకులు, అధికారులు చొరవ తీసుకుని రోడ్లపై మురుగు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- డా. ఏ. ప్రణయనాథ్ రెడ్డి

---

75 వసంతాల చైనా


> నేడు అంతర్జాతీయంగా ఓ సగటు మనిషి జీవితకాలం 73 ఏండ్లు. చైనా ఈ సగటుని ఎప్పుడో మించిపోయింది. చైనాలో వ్యవస్థ కొలబద్ధగా తీసుకునే కాల ప్రమాణాలే వేరు. కొన్నేండ్ల క్రిందట ఒక చైనా ప్రభుత్వాధికారి, చైనా తొందరలో భూగర్భ ఇంధనాలపై ఆధారపడని ఆర్థిక వ్యవస్థలోకి వెళుతుందని నాతో అన్నాడు. అంత తొందరగా ఎలా అవుతుంది? అని నేనడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ దిశగా వేసిన ప్రణాళిక, దానికి చేకూర్చుకుంటున్న వనరులగురించి వివరించి, వచ్చే యాభై ఏళ్లలో ఇది పూర్తవుతుందని చెప్పాడు.గట్టిగా పట్టుబట్టి చేస్తే పీపుల్స్ రిపబ్లిక్ చైనా, శతజయంతి సమయానికి ఈ ఆశయం సాధించగలమని అన్నాడు. ఇలా పదుల ఏండ్లు పట్టే దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయగల ఆత్మవిశ్వాసం, పెట్టుబడిదారీ వ్యవస్థని నడిపే స్వల్పకాలిక ప్రయోజనాల చెరబయట ఉన్న చైనా సమాజంలోనే సాధ్యం.

- విజయ్ ప్రసాద్

75 ఏళ్ల కిందట, 1949, అక్టోబర్ 1న చైనాలో ప్రజారాజ్యం ఏర్పాటును ప్రపంచానికి ప్రకటించాడు, మావో జెడాంగ్. తాము పురుడుపోసిన ఈ నూతన సమాజానికి, 'సోషలిస్ట్ రిపబ్లిక్' అన్నపేరు పెట్టలేదు. ఈ సరికొత్త చైనాకి పీపుల్స్ రిపబ్లిక్ అని నామకరణం చేశారు కమ్యూనిస్టులు. అప్పుడే ఏర్పడిన ఆ ప్రజారాజ్యం, వెనువెంటనే సామ్యవాద దేశంగా మారబోదన్నది చైనా కమ్యూనిస్టు పార్టీ అంచనా. 1931లో జపాన్ సామ్రాజ్య వాదులు ఉత్తర చైనాను ఆక్రమించినప్పుడు మొదలై పద్దెనిమిదేళ్ల పాటు మండిన యుద్ధపు మంటల్లో కోటి 50 లక్షల మంది బలయితే, ఆ శిధిలాలపై కొత్త రాష్ట్రాన్ని, సమాజాన్ని నిర్మించడానికి నడుముకట్టిన కమ్యూనిస్టులకు సామ్యవాద సమాజానికి దారితీసే ఆ తోవపై దశాబ్దాల ప్రయాణం ముందున్నదన్న విషయంపై ఆనాడే స్పష్టత ఉంది.'ఇకపై చైనా ప్రపంచంలో శాంతి, స్వేచ్ఛలని కోరుకునే ప్రపంచ దేశాలన్నిటికీ చెందుతుంది' అని 1949, సెప్టెంబర్ 21న జరిగిన చైనా ప్రజా రాజకీయ సంప్రదింపుల సభ (చైనీస్ పీపుల్స్ పొలిటికల్ కన్సల్టేటివ్ కాన్ఫరెన్స్) మొదటి ప్లీనరీ సమావేశంలో మావో ఎలుగెత్తి చాటాడు. ఒడిదుడుకులకు తలొగ్గక, శాయశక్తులా తమ నాగరికత అభివృద్ధికి, ప్రజాశ్రేయస్సు పెంపునకు పాటు పడుతూనే; నూతన చైనా ప్రపంచశాంతి, స్వేచ్ఛలకి దన్నునిస్తుందని ప్రకటించాడు. 'మనం సగర్వంగా నిలబడ్డాం! ఇకపై అవమానాలు, తలవంపుల కింద మన దేశం నలగబోదు' అని ఉద్ఘాటించాడు. ఆ సభలో మావో అన్నమాటలు, ఆనాడు ప్రపంచమంతటా జరుగుతున్న సామ్రాజ్య వాద వ్యతిరేక ఉద్యమాల ఆశయాలకు ప్రతిబింబం. భారతదేశంలో నెహ్రూ కాని, ఈజిప్టులో గమాల్ అబ్దుల్ నాస్సర్ కాని, ఆనాటి వలసపాలన వ్యతిరేక జాతీయోద్యమ నాయకులందరి గొంతుల్లో, ఇవే భావాలు పలికేవి. వలసపాలన అవశేషాలు మిగలకుండా ముగియడానికి ప్రపంచశాంతి, సమతలు ఎంతైనా అవసరం. శాంతి, సమతల నీడనే, ఉక్కుపాదం కిందనుండి బయటపడిన ప్రజలు తమ కాళ్ల మీద తాము నిలబడగల సమాజాల్ని నిర్మించుకోగలరు. 2024లో, ఆనాడు మావో ఇచ్చిన సందేశం నెమరువేసుకుంటూ, మనచుట్టూ చూస్తే –వలసపాలన నుండి స్వాతంత్ర్యం సాధించిన దేశాలు ఎన్ని ముందడుగులు వేశాయో, అదే సమయంలో, ఎంత మొండిగా అవే వలసవాద, సామ్రాజ్యవాద శక్తులు ఇప్పటికీ ఈ దేశాల ప్రగతిని అడ్డగిస్తున్నాయో కనిపిస్తుంది.ఈ రోజు పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న మారణ కాండ, ఇజ్రాయిల్ చేతిలో భీకరమైన బాంబు దాడులకి గురవుతున్న లెబనాన్ - మనల్ని, తునకలు చేసి బయటికి రావాలనుకున్న వలస వాద గతంలోనే కట్టి ఉంచు తున్నాయి. సామ్రాజ్యవాద దేశాలు మనపై రద్దుతున్న యుద్ధాలు, మావో వక్కాణించిన 'నాగరికతల అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు', 'ప్రపంచ శాంతి, స్వేచ్ఛ' లకు అడ్డంకులు. వలసవాదం కింద నలిగిన బయటపడిన దేశాల ముందు రెండు దారులున్నాయి.

ఒకరినొకరు ప్రత్యర్థులుగా చూస్తూ, మన సంపద, శక్తులని వినాశకర యుద్ధాలకి తగలపెట్టడమా, లేక మావో అన్నట్లు స్వేచ్ఛాప్రియ దేశాలతో అంతర్జాతీయ శాంతికాముక సమాజాన్ని నిర్మించడమా! సామ్రాజ్యవాద దేశాల కంపెనీలకు అతి చౌక ధరల్లో ముడి వస్తువులు సరఫరా చేయడానికి ఒకరితో ఒకరు పోటీ పడుతున్న మూడవ ప్రపంచ దేశాలు, తమ శ్రామికుల వేతనాలు తొక్కిపెడితే - వారి శ్రమని దోచి బహుళ జాతి కంపెనీలు భారీ ఎత్తున లాభాలు ఆర్జిస్తున్నాయి. ప్రపంచ కార్మికులని దోచి కూడగట్టిన ఈ లాభాలని కొత్త టెక్నాలజీల అభి వృద్ధిపై వెచ్చించి, తమదేశాల ఉత్పత్తి శక్తుల్ని బలపరచుకుంటూ, టెక్నాలజీ పోటీలో ముందుంటూ, ఆధిపత్యం చెలాయిస్తున్న వీటి గుప్పిటనుండి మూడో ప్రపంచ దేశాలు బయటపడి, స్వయం ప్రతిపత్తి పెంచుకోవడం ఎలా? చాలీచాలని వేతనాలు, కొనుగోలు శక్తి లేని ఆర్థిక వ్యవస్థలో చిక్కుకున్న ఈ దేశాలు, అభివృద్ధికి అవసరమైన వనరులు ఎలా సమకూర్చుకుంటాయి? ఈ సమస్యని అధిగమించడానికి చైనాతో సహా, కొన్ని దక్షిణాది దేశాలు తమ తమ మార్గాలు ఎంచుకున్నాయి. ఈ విషయంలో చైనా అనుభవం చర్చించ దగ్గది. విప్లవం తరువాత చైనా తన దగ్గర ఉన్న కొద్దిపాటి





వనరులు నేర్పుగా కూడగట్టుకుని, సోషలిస్ట్ రష్యా సహాయంతో పాత భూస్వామ్య వ్యవస్థను పెకిలించి, కొత్త వ్యవసాయిక వ్యవస్థకి పునాదులు వేసి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండే విద్య, వైద్య వ్యవస్థలని దేశవ్యాప్తంగా నిర్మించి జీవన ప్రమాణాల్ని మెరుగుపరిచింది. 1949, 1978 మధ్య సమయం చైనా అభివృద్ధి మొదటి దశ. ఈ కాలంలో చైనాలో ఏర్పడిన సమానత్వంవల్ల , విద్యావంతులై, ఆరోగ్యంతో ఉన్న జనాభా నిష్పత్తి తక్కిన మూడో ప్రపంచ దేశాల కన్నా చాలా ఎక్కువగా ఉండేది.

రెండవ దశలో 1979 నుండి, విద్య, నైపుణ్యం, ఆరోగ్యాలలో ముందున్న ఈ శ్రామికవర్గం ఆధారంగా చేసుకుని ప్రభుత్వం బహుళ జాతి కంపెనీల పెట్టుబడులని ఆకర్షించింది. ప్రణాళికాబద్ధంగా, సాంకేతిక పరిజ్ఞానం స్థానిక కంపెనీల చేతిలోకి మారేట్లుగా, చైనాలోకి పెట్టుబడి తెచ్చిన విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. దేశ కరెన్సీ వినమయ ధరని మార్కెట్ శక్తులకి వదిలేయకుండా, ప్రభుత్వం అదుపు చేసింది. ప్రభుత్వరంగ సంస్థలను ఈ నూతన సాంకేతిక అభివృద్ధిలో భాగంగా చేసింది. ఉదారవాద అంత ర్జాతీయ వ్యవస్థ పరిధిలో ఉంటూనే, సాంకేతిక పరిజ్ఞానం కోసం సామ్రాజ్యవాద దేశాలపై ఆధారపడే అవసరాన్ని అధిగమించి చైనా సాధించిన గణనీయమైన ఆర్థిక, సాంకేతిక అభివృద్ధులకు కారణం పైన తెలిపిన ప్రణాళికలు. నేడు అంతర్జాతీయంగా ఓ సగటు మనిషి జీవితకాలం 73 ఏండ్లు. చైనా ఈ సగటుని ఎప్పుడో మించిపోయింది. చైనాలో వ్యవస్థ కొలబద్ధగా తీసుకునే కాల ప్రమాణాలే వేరు. కొన్నేండ్ల క్రిందట ఒక చైనా ప్రభుత్వాధికారి, చైనా తొందరలో భూగర్భ ఇంధనాలపై ఆధారపడని ఆర్థిక వ్యవస్థలోకి వెళుతుందని నాతో అన్నాడు. అంత తొందరగా ఎలా అవుతుంది? అని నేనడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆ దిశగా వేసిన ప్రణాళిక, దానికి చేకూర్చుకుంటున్న వనరులగురించి వివరించి, వచ్చే యాభై ఏళ్లలో ఇది పూర్తవుతుందని చెప్పాడు.గట్టిగా పట్టుబట్టి చేస్తే పీపుల్స్ రిపబ్లిక్ చైనా, శతజయంతి సమయానికి ఈ ఆశయం సాధించగలమని అన్నాడు. ఇలా పదుల ఏండ్లు పట్టే దీర్ఘకాలిక ప్రణాళికలను అమలు చేయగల ఆత్మవిశ్వాసం, పెట్టుబడిదారీ వ్యవస్థని నడిపే స్వల్పకాలిక ప్రయోజనాల చెరబయట ఉన్న చైనా సమాజంలోనే సాధ్యం.

20 ఏండ్ల కిందట బీజింగ్‌లో తామరతంపరగా పెరిగిన కార్లు, చలికాలపు బొగ్గు వాడకం వల్ల, ఆ మహా నగరంలో పొగ మంచుతో కూడిన విషపుగాలులు వీచాయి. ఆ తరువాత వచ్చిన పంచ వర్ష ప్రణాళికలల్లో ఆర్థిక పారిశ్రామిక అభివృద్ధి వల్ల పర్యావరణం హాని జరగ కూడదని చేసిన తీర్మానం అమలు పరుస్తూ, ప్రభుత్వం బీజింగ్‌లో రైలు, బస్సు ఇతర ప్రభుత్వ రవాణా వ్యవస్థను మెరుగుపరిచి, బీజింగ్ వాసులు తమ అవసరాలకు కాలినడకన వెళ్లగలిగే విధంగా పట్టణ ప్లానింగ్ చేయసాగింది. ప్రపంచంలోఉన్న 3,85,000 ఎలక్ట్రిక్ బస్సుల్లో 99 శాతం చైనా పట్టణాల్లో ఉన్నాయి. వీటిలో 6584 ఒక్క బీజింగ్‌లోనే ఉన్నాయి. ఈ ప్రయత్నాల వల్ల బీజింగ్‌లో కాలుష్యం చాలా తగ్గింది. ఇప్పటికీ మెరుగుపడుతూనే ఉంది. బీజింగ్ పై ఉన్న రెండుకోట్ల పైచిలుకు జనాభా వల్ల పెరుగుతున్న ఒత్తిడి తగ్గించడానికి, మరో పట్టణాన్ని కట్టి, బీజింగ్‌లో ఉన్న వివిధ సంస్థల్ని, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, వైద్య, విత్త సంస్థలు మొదలైన వాటిని - ఈ కొత్త పట్టణానికి తరలించాలని పదేళ్ల క్రితం చైనా ప్రభుత్వం నిర్ణయించింది. బీజింగ్ నుండి 100 కిమీ దూరంలో, హెబై ప్రాంతంలో, జోంగ్‌ఆన్ లో అదే పేరుతో కొత్త పట్టణాన్ని మొదలుపెట్టింది. పునాదులనుండి పోస్తున్న ఈ కొత్త పట్టణాన్ని భూగర్భ ఇంధనాల వాడుక లేకుండా, అంతటా పచ్చదనం ఉండేలా నిర్మించాలని ప్రణాళిక వేసింది. జోంగ్‌ఆన్ ప్రాంతంలో అతి ముఖ్యమైన బయ్యాంగ్డియన్ సరస్సు ఉంది. ఆ సరస్సు పరిసరాలు చైనా మొత్తంలోనే అతిపెద్ద చిత్తడినేలలు. ఈ క్రమంలో ఆ సరసు ప్రాంతాన్ని 170 చదరపు కిమీ నుండి 300 లకి పెంచి, ఆ నీరు తాగ డానికి యోగ్యం చేశారు. అంతరించిపోతున్న బాయర్స్ పోచర్డ్ అనే ఆ ప్రాంతపు బాతుల సంఖ్యను పునరుద్ధరిం చారు. ఇప్పుడు ఆ చిత్తడి నేలల్లో అంతటా ఇవి దర్శనమిస్తాయి.

జోంగ్‌ఆన్ కొత్త పట్టణంలో నగర కట్టడాలు, దట్టమైన హరిత ప్రాంతం, అన్నీ మిళితమై ఉంటాయి. కొత్త అటవీ వనాలు, పెద్ద పట్టణ పార్కులు, నివాస ప్రాంతాల్లో కమ్యూనిటీ పార్కులు, అలాగే నగరమంతా చిరుపార్కులతో –జోంగ్‌ఆన్ మూడు అంచెల నగరంగా ఎదగబోతోంది. మొదటి అంచెగా నేలపైన నివాస స్థలాలు, ఆఫీసులూ; రెండో అంచెగా నేలకింద ఉన్న వ్యాపార–వాణిజ్య ప్రాంతాలు, జన రవాణా, కరెంటు, ఆప్టిక్ కేబుల్, నీరు, విద్యుత్, గ్యాస్, మురుగునీటి వ్యవస్థలు; మూడవ డిజిటల్ అంచెపై రెంటినీ సమన్వయం చేసి, కొత్త రవాణా వ్యవస్థకి కావాల్సిన డాటాని అందించి, సెన్సర్లతో ఆయా వ్యవస్థల పరికరాలని సమీక్షిస్తుంది. వయసు పైబడినవారి అవసరాలను పర్యవేక్షిస్తుంది. మావోకి ఈ కొత్త పట్టణం బాగా నచ్చి ఉండేది.. తన 75 ఏళ్ల విప్లవాత్మక పయనంలో చైనా గొప్ప ముందంజలు వేసింది. ఈ ప్రక్రియలో పట్టించుకోవాల్సిన కొత్త, పాత సమస్యలు కూడా ఎన్నో ఉన్నాయి. ఈ సమస్యలపై మేము నడిపే 'వెన్హువా జోంగ్ హంగ్' ఇంటర్నెట్ పత్రికలో జరిగే చర్చలు మీరు చదవవచ్చు. ఇన్ని సమస్యలున్నా, మూడో ప్రపంచపు దేశాలను కట్టి ఉంచుతున్న సామ్రాజ్యవాద ఆర్థిక సంకెళ్లని తెంచుకుని ముందుకు పోతున్న చైనా సాధించిన విజయాలపై లోతైన అవగాహన కోసం కూడా చర్చ అవసరం.

శ్రీలంకకు తొలి వామపక్ష అధ్యక్షుడు

శ్రీలంక అధ్యక్ష పదవికి సెప్టెంబరు 21న జరిగిన ఎన్నికల్లో జనతా విముక్తి పెరుమున (జె.వి.పి), నేషనల్ పీపుల్స్ పవర్ (వామపక్ష ప్రగతి శీల శక్తుల కూటమి–ఎన్.పి.పి) నాయకుడు అనుర కుమార దిసనాయకె 57,40,179 (42.3 శాతం) ఓట్లతో విజయం సాధించారు. ఇవి 2019లో ఆయన పోటీ చేసినప్పుడు వచ్చిన 4,18,553 (3.16 శాతం)కన్నా గణనీయమైన పెరుగుదలగా వున్నాయి. శ్రీలంకలో తొలిసారి ఒక వామపక్ష నాయకుడు గెలుపు సాధించిన చారిత్రిక విజయమిది.

దేశాన్ని కుదిపివేసిన ప్రజా పోరాటంలో ఆయన పార్టీ భాగం పంచుకున్న ప్రత్యక్ష ఫలితమే దిసనాయకె మద్దతు ఇంతగా పెరగడం, విజయం లభించడం. వ్యవస్థాగతమై పోయిన రాజకీయ అవినీతి, పెట్రోలు, గ్యాస్ వంటి నిత్యావసరాల కొరతతో ప్రజలు విసుగెత్తిపోయారు. అప్పటి అధ్యక్షుడు గొటబయ రాజపక్ష నాయకత్వంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారు నిరసనల్లో కదలివచ్చారు. గత ఏడు దశాబ్దాలలో అను సరించిన వినాశకర ఆర్థిక విధానాల కారణంగా రైతుల కష్టాలు, నిరుద్యోగం పెరిగిపోయాయి. జీవన ప్రమాణాలు క్షీణించి పోయాయి. వీటిపై పేరుకు పోయిన ఆగ్రహం నిరసనల రూపంలో బద్దలైంది. దేశాధ్యక్షుడు రాజపక్ష రాజీనామా చేసి పారిపోవలసి వచ్చింది. రెండు ప్రధాన పాలక పార్టీల మధ్యనే అధికారాన్ని అట్టిపెట్టుకోవాలనే ప్రయత్నంలో భాగంగా రణిల్ విక్రమ్ సింఘె పూర్తిగా రాజపక్ష మద్దతుపై ఆధారపడి అధికారం స్వీకరించారు.

వైఫల్యాలు, నిర్బంధాలకు తిరస్కారం

దేశాన్ని ఎదుర్కొంటున్న వ్యవస్థాగతమైన అంశాలను సరిదిద్దడానికి సుముఖంగా లేని విక్రమ సింఘె పరిస్థితిని దారికి తేవడంలో విఫలమైనాడు. అనేక కఠోర షరతులకు తలవంచి ఐ.ఎం.ఎఫ్ దగ్గర అప్పు కోసం చర్చలు జరిపాడు. అవినీతి జాడ్యాన్ని అరికట్టలేకపోయాడు. ఆయన విధానాలు పరిస్థితిని మెరుగుపర్చకపోగా ప్రజలపై భారం మరింత పెరగడానికి కారణమైనాయి. అసమానతలు మరింత పెరిగిపోయాయి. దేశ జనాభాలో 20 శాతం మంది మొత్తం సంపదలో సగానికి పైగా పొందుతుంటే అట్టడుగున వున్న 20 శాతం మంది కేవలం 5 శాతం మాత్రమే పొందగలిగారు. తన వైఫల్యాలపై తలెత్తే ఎలాంటి నిరసననైనా నిర్బంధ బల ప్రయోగంతో అణచివేసే ప్రభుత్వ వైఖరి ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీసింది. ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛలను అణచివేసేందుకు ప్రభుత్వం ఆన్‌లైన్ భద్రతా చట్టం, టెర్రరిజం వ్యతిరేక చట్టం వంటివి తీసుకొచ్చింది.

ఇలాంటి నేపథ్యంలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల ప్రచారంలో అన్ని పార్టీలూ ఆర్థిక వ్యవస్థను పునరు ద్ధరించడం ఎలాగనే దాని చుట్టూనే తిరిగాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎలా పరిష్కరించాలో చెప్పిన ఎన్.పి.పి, దిసనాయకేల ప్రచారం వారిని ఆకట్టుకుంది. ఆర్థిక వ్యవస్థను సంస్కరించాలనే దానికే దిసనాయకె ఎన్నికల ప్రణాళిక ప్రాధాన్యత నిచ్చింది. పెరిగిపోతున్న అసమా నతలను పరిశీలించి సమానత్వాన్ని పెంపొందిం చేందుకు విధానాలలో మార్పులు తీసుకు వస్తామని కూడా అది వాగ్దానం చేసింది. కనీస సేవలూ అవకాశాలూ పౌరులందరికీ అందుబాటులో వుండేలా చూస్తామన్నది. ఇందులో భాగంగానే విద్యారంగం, వైద్య సేవల వ్యవస్థాగత పరిమితులను సంస్కరించగలననీ వాగ్దానం చేసింది.

ఎన్నికల వాగ్దానాలు, విశ్వసనీయత

నిర్లక్ష్యానికి గురై కష్టాలపాలైన తరగతులను ఆదుకోవడానికి గాను సంక్షేమ పథకాలూ, ప్రభుత్వ మద్దతూ కల్పిస్తామని కూడా ఆ ప్రణాళిక



> మైనారిటీల పట్ల ప్రభుత్వం అనుసరించే వైఖరి ఏమిటన్నది మరో ప్రధాన సవాలుగా వుంటుంది. వాస్తవం చెప్పాలంటే దిసనాయకె తమిళుల ఓట్లలో కొద్ది భాగం మాత్రమే తెచ్చుకోగలిగారు. మైనార్టీలు ప్రత్యేకించి తమిళుల పట్ల ఆయన పార్టీ వైఖరి ఎలా వుంటుందనే సందేహాన్ని ఇది వెల్లడిస్తుంది. యుద్ధం, ఆర్థికంగా వెనుకబడిపోవడం మైనార్టీలలో విస్తారమైన భాగాన్ని దూరం చేశాయి. ఈ గాయాలను మాన్పవలసిన బాధ్యత దిసనాయకె మీద వుంది. ఉత్తరంలో తూర్పులో తమిళులకు అధికార వికేంద్రీకరణ ఎలా చేయాలన్నది ప్రశ్న.

నొక్కిచెప్పింది. భాషాపరమైన, మతపరమైన మైనార్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం గురించి కూడా ప్రస్తావించింది. 2009లో అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి తమిళులు అధికార వికేంద్రీకరణ, పునరేకీకరణ కోరుతున్నారు. వరసగా వచ్చిన ప్రభుత్వాలు ఈ రెండు విధాలుగానూ ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోక పోవడం మైనార్టీలలో ఇబ్బంది కరమైన భావనలకు దారి తీసింది. వెంటనే ఎన్నికలు జరిపిస్తామనీ, వారి ఆందోళనలను పరిగణనలోకి తీసుకునేలా కొత్త రాజ్యాంగం తీసుకొస్తామనీ ఎన్.పి.పి వాగ్దానం చేసింది.రాజకీయ రంగంలో చూస్తే దిసనాయకె అధ్యక్ష తరహా పాలనను రద్దు చేస్తామని వాగ్దానం చేశారు. 1978 నుంచి ఏదో ఓ విధంగా ఇది అమలులో వుంది. పార్లమెంటును వెంటనే రద్దు చేస్తామనీ కొత్త పార్లమెంటు కోసం ఎన్నికలు జరిపి స్తామనీ ఆయన మాటిచ్చారు. అవినీతి జాత్యహంకార సంస్కృతిని నిర్మూలిస్తాననీ, వాగ్దానం చేశారు. వ్యవస్థను వెంటాడుతున్న బేఖాతరుతనాన్ని అంతమొందించి జవాబుదారీతనాన్ని పాటించేలా సంస్కరణలు తెస్తామన్నారు. ఈ వాగ్దానాలకు ప్రజల ఆమోదం లభించింది.రెండు ప్రధాన పాలక పార్టీల పరిమితులేమిటో 2022 పోరాటం బహిర్గతం చేసింది. వాటితో ప్రజలు విసిగిపోయారు. తమను చుట్టుముట్టిన ఆర్థిక రాజకీయ ఊబినుంచి బయిట పడేయడం కోసం సంప్ర దాయ రాజకీయ పార్టీలను విశ్వసించలేమని వారు భావించారు. వారు ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తుండగా జె.వి.పి/ ఎన్.పి.పి ఆ ప్రత్యామ్నాయంగా రూపొందాయి. వారు పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నవారు కావడం, రాజకీయాలలో విశు ద్ధంగా నిజాయితీగా వుండటం సహాయపడింది.

ముందున్న పెనుసవాళ్లు

ఎన్నికల విజయం తర్వాత ఇప్పుడు దిసనాయకె, ఆయన కూటమి ముందు పెద్ద సవాళు ఎదురు చూస్తున్నాయి. ఆయన వెనువెంటనే ఆలోచించవలసింది ఐ.ఎం.ఎఫ్ రుణం పట్ల అనుసరించాల్సిన చర్యల గురించి. షరతులపై మరోసారి సంప్రదింపులు జరుపుతాననీ ప్రజల సంక్షేమం విషయంలో రాజీ పడకుండా చూస్తాననీ ఆయన వాగ్దానం చేశారు. దీంతోపాటే వివిధ అంతర్జాతీయ ఒప్పందాల సమస్య వివిధ దేశాలతో సంబంధాలను పునర్ నిర్వచించుకోవాల్సి వుంటుంది. ప్రత్యేకించి పక్కనే వున్న దేశాలు, ఈ ప్రాంతంలోని దేశాల విషయంలో సంబంధాలపై మరోసారి దృష్టి సారించాలి. హిందూ మహా సముద్రంలో శ్రీలంక ఉనికి వ్యూహాత్మక ప్రదేశంగా వుంది. ఈ జలాలను తన కాపలాలో వుంచుకోవాలని అమెరికా ప్రయ త్నాలు చేస్తున్న రీత్యా ఈ కర్తవ్యం సవాలు అవు తుంది. తన స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కాపాడు కోవడం, బహుళ ధ్రువ స్వభావాన్ని బలోపేతం చేసుకోవడం జరగాలి. సార్క్‌లోనూ, అలీనోద్యమం లోనూ సభ్యురాలిగా తన సముచిత పాత్ర పోషించడం ద్వారా ఈ పని చేయవలసి వుంటుంది.

మైనారిటీల పట్ల ప్రభుత్వం అనుసరించే వైఖరి ఏమిటన్నది మరో ప్రధాన సవాలుగా వుంటుంది. వాస్తవం చెప్పాలంటే దిసనాయకె తమిళుల ఓట్లలో కొద్ది భాగం మాత్రమే తెచ్చుకోగలిగారు. మైనార్టీలు ప్రత్యేకించి తమిళుల పట్ల ఆయన పార్టీ వైఖరి ఎలా వుంటుందనే సందేహాన్ని ఇది వెల్లడిస్తుంది. యుద్ధం, ఆర్థికంగా వెనుకబడిపోవడం మైనార్టీలలో విస్తార మైన భాగాన్ని దూరం చేశాయి. ఈ గాయాలను మాన్పవలసిన బాధ్యత దిసనాయకె మీద వుంది. ఉత్తరంలో తూర్పులో తమిళులకు అధికార వికేంద్రీ కరణ ఎలా చేయాలన్నది ప్రశ్న. దిసనాయకెకూ ఎన్.పి.పి కూటమి నిజాయితీపై నమ్మకంతో ఎన్నికల ప్రచారంలో తీసుకొచ్చిన కొత్త గాలులతో ప్రజలు వారికి ఓట్లేశారు. ఇప్పుడు తమ వాగ్దానాలను నిలబెట్టుకోవడం, ప్రజల ఆకాంక్షలను అందుకోవడం విజేతల ముందున్న బాధ్యత. దిసనాయకెకు జె.వి.పికి అత్యుత్తమ ఫలితాలు కలగాలని ఆశిస్తూ శుభాకాంక్షలు చెబుతున్నాము. వాగ్దానం చేసిన మార్పులను వారు తీసుకొస్తారనీ వామపక్షాన్ని బలోపేతం చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం.పాలకవర్గ పార్టీలకు వ్యతిరేకంగా ఎన్నికల విజయాలు సాధించాలంటే అది పోరాటాలు నడిపించడం వాటిలో పాల్గనడం ద్వారానే సాధ్యమన్న నమ్మకాన్ని మరోసారి తీసుకురావడంలో దిసనాయకె విజయం ఎంతైనా ప్రభావం చూపిస్తుంది.

(సెప్టెంబరు 25 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

తెలుగు రాష్ట్రాలకు వరద సాయం



- తెలంగాణకు రూ.416.80 కోట్లు, ఏపీకి రూ.1,036 కోట్లు
- అత్యధికంగా మహారాష్ట్రకు రూ.1,492 కోట్లు
- కేరళకు కేవలం రూ.145 కోట్లే

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఇటీవలి వరదలు, భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలకు కేంద్రం వరద సాయం విడదల చేసింది. తెలంగాణకు రూ 416.80 కోట్లు తెలంగాణకు రూ.416.80 కోట్లు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మొత్తం 14 వరద ప్రభావిత రాష్ట్రాలకు రూ. 5,858.60 కోట్లు సహాయ నిధి విడుదల చేసింది. స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ (ఎస్‌డీఆర్ఎఫ్) నుంచి కేంద్ర వాటాగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్స్ (ఎన్‌డీ ఆర్ఎఫ్) నుంచి అడ్వాన్స్‌గా ఈ నిధుల్ని విడుదల చేసినట్టు వెల్లడించింది. ఈ మేరకు మంగళవారం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఇటీవల దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగిపడి విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఇందులో తీవ్రంగా దెబ్బ తిన్న ఏపీకి రూ.1,036 కోట్లు, తెలంగాణ కు రూ.416.80 కోట్లు, మహారాష్ట్రకు రూ.1,492 కోట్లు, అసోంకు రూ.716 కోట్లు, బీహార్‌కు రూ.655.60 కోట్లు, గుజరాత్‌కు రూ.600 కోట్లు, హిమాచల్ ప్రదేశ్‌కి రూ.189.20 కోట్లు, కేరళకు రూ.145.60 కోట్లు, మణిపూర్‌కు రూ. 50 కోట్లు, మిజోరంకు రూ.21.60 కోట్లు, నాగాలాండ్‌కు రూ.19.20 కోట్లు, సిక్కిం కు రూ.23.60 కోట్లు, త్రిపురకు రూ.25 కోట్లు, పశ్చిమ బెంగాల్‌కు రూ. 468 కోట్లు కేంద్రం విడుదల చేస్తున్నట్టు వెల్లడిం చింది. కాగా భారీ వరదలతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు జిల్లాలు పూర్తి గా నీట మునిగాయి. అలాగే పలు జిల్లాల్లో ప్రాణ, ఆస్తి నష్టం సంభవిం చింది. అలాగే ఏపీ, తెలంగాణతో పాటు వరద ప్రభావిత రాష్ట్రాలైన అస్సాం, మిజోరం, కేరళ, త్రిపుర, నాగాలాండ్, గుజరాత్, మణిపూర్ రాష్ట్రాల్లో ఇంటర్ మినిస్టియల్ సెంట్రల్ టీమ్స్ (ఐఎంసిటి) క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడికక్కడే నష్టాన్ని అంచనా వేసాయి. ఈ అంచనాల ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖకు పంపాయి.

317 జీవో బాధితులకు సత్వరమే న్యాయం చేయాలి

- మంత్రి దామోదర రాజనర్సింహకు టీఎస్‌యూటీఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో బాధిత ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ సత్వరమే న్యాయం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 317 జీవో మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్, మంత్రి దామోదర రాజనర్సింహ కార్యాలయంలో, సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శి బెన్హర్ మహేష్ దత్ ఎక్కాను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె జంగయ్య ప్రధాన కార్యదర్శి చావ రవి కలిసి వినతిపత్రం సమర్పించారు. క్యాడర్‌లో జూనియర్ అయిన కారణంగా స్థానికేతర మల్టీజోన్/జోన్/జిల్లాకు కేటాయించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులను వారి మొదటి ఆప్షన్ ప్రకారం స్థానిక మల్టీజోన్/జోన్/జిల్లాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీలు అందుబాటులో లేకుంటే సూపర్ న్యూమరరీ పోస్టులను సృష్టించి ఉద్యోగ విరమణ లేదా పదోన్నతుల కారణంగా ఏర్పడే ఖాళీల్లో దశలవారీగా సర్దుబాటు చేయాలని సూచించారు. నూతన జిల్లాలు ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లా ప్రాతిప్రతిదికన నిర్వహించిన టీఆర్టీ-2017లో ఎంపికైన స్థానికేతర జిల్లాల్లో నియామకమైన ఉపాధ్యాయులను వారి ఆప్షన్ మేరకు స్థానిక జిల్లాకు బదిలీ చేయాలని కోరారు. స్థానికేతర జిల్లాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎవరైనా డీఎస్సీ-2024 ద్వారా స్థానిక జిల్లాలో అదే కేటగిరీ లేదా మరో కేటగిరీ పోస్టులో ఉపాధ్యాయులుగా ఎంపికైతే వారికి సర్వీస్ ప్రొటెక్షన్, పే ప్రొటెక్షన్ కల్పించడం ద్వారా కొందరికి న్యాయం చేయొచ్చని వివరించారు. 317 జీవో అమలు కారణంగా ఇతర మల్టీజోన్/జోన్/జిల్లాకు కేటాయించిన ఉద్యోగులకు మానవతాదృష్టితో పూర్తి సర్వీసును పరిగణనలోకి తీసుకుని మొదటి ఆప్షన్ ఇచ్చిన జిల్లాకు కేటాయించాలని తెలిపారు. కారుణ్య నియామకం పొందిన వితంతువులకు మాత్రమే గత కేటాయింపులో ప్రాధాన్యత ఇచ్చారనీ, ఈ వివక్ష సమంజసం కాదని పేర్కొన్నారు. వితంతువులైన మహిళా ఉద్యోగులందరికీ వారి ఆప్షన్ ప్రకారం కోరుకున్న మల్టీజోన్/జోన్/జిల్లాకు బదిలీ చేయాలని కోరారు. వైకల్యం 40 శాతం పైబడిన విభిన్న ప్రతిభావంతుల (వికలాంగుల)కు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రాధాన్యత కల్పించి వారి ఆప్షన్ ప్రకారం కోరుకున్న మల్టీజోన్/జోన్/జిల్లాకు కేటాయించాలని సూచించారు. దంపతులైన ఉద్యోగులందరినీ వారి ఆప్షన్ ప్రకారం ఒకే మల్టీజోన్/ జోన్/ జిల్లాకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగ దంపతులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయుల్లో 19 జిల్లాల స్పౌజ్‌లకు బదిలీలు నిర్వహించారనీ, మిగిలిన 13 జిల్లాల స్పౌజ్‌లలో 647 మంది స్కూల్ అసిస్టెంట్లకు బదిలీలు చేశారని వివరించారు. ఇంకా 1,500 మంది మాత్రమే వేర్వేరు మల్టీజోన్/ జోన్/ జిల్లాల్లో మిగిలిపోయారని పేర్కొన్నారు. వారందరినీ ఆప్షన్ ప్రకారం ఒకే మల్టీజోన్/జోన్/జిల్లాకు బదిలీ చేయాలని కోరారు.

ఎంఈవో క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ చేయండి

- విద్యాశాఖ సంచాలకులకు టీఎస్‌జీహెచ్ఎంఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఎంఈవో క్యాడర్ స్ట్రెంత్ అప్‌డేట్ కాకపోవడం వల్ల బదిలీపై వచ్చిన రెగ్యులర్ ఎంఈవోలు వేతనాలు పొందడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం (టీఎస్ జీహెచ్ఎంఏ) కోరింది. ఎంఈవో క్యాడర్ స్ట్రెంత్‌ను అప్‌డేట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి రాజభాను చంద్రప్రకాశ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాల విద్యాశాఖ ఆధీనంలోని డైట్, సీటీఈ, ఐఏఎస్ఈ, ఎస్‌సీఈఆర్టీ, జీసీపీఈ వంటి సంస్థల్లో చేసిన హేతుబద్ధీకరణ తర్వాత ఎక్కువ పోస్టులు గురించిన ఉమ్మడి జిల్లాల డీఈవోల పరిధిలో ఉన్న అన్ని రకాల ఖాళీ పోస్టులతోపాటు వాటి క్యాడర్ స్ట్రెంత్ వివరాలను ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు. ఆ వివరాలను ట్రెజరీకి సమర్పించాలని సూచించారు.148 నూతన మండలాల్లో ఎంఆర్సీ భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరైనా నిర్మాణాలు పూర్తికాలేదనీ, వాటిని పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్థిక శాఖ అధికారులతో సంప్రదించి ట్రెజరీ వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

జేఎల్ తుది ఫలితాలతోనే ప్రభుత్వ జూనియర్ కాలేజీల బలోపేతం

- అభ్యర్థుల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ పాఠశాలలతోపాటు జూనియర్ కళాశాలల బలోపేతం కావాలంటే 1,392 జూనియర్ లెక్చరర్ల (జేఎల్) పోస్టులకు తుది ఫలితాలు విడుదల చేసి వారికి నియామక పత్రాలను ఇవ్వాలని పలువురు అభ్యర్థులు కోరుతున్నారు. విద్యను బలోపేతం చేయడంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు కూడా చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్రంలో 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయనీ, బోధించే వారు సరిగ్గా లేకపోవడం వల్ల విద్యా వ్యవస్థ కుంటుపడుతున్నదని పేర్కొన్నారు. 2022లో 1,392 జేఎల్ పోస్టులకు టీజీపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిందని వివరించారు. 2023లో పరీక్షలు నిర్వహించిందనీ, ఈ ఏడాదిలో జీఆర్ఎల్‌ను ప్రకటించిందని తెలిపారు. 1:2 పద్ధతిలో ధ్రువపత్రాల పరిశీలన పూర్తయ్యిందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు తుది ఫలితాలు రాకపోవడం వల్ల జేఎల్ అభ్యర్థులు మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు. 56 రోజుల్లోనే డీఎస్సీ ఫలితాలను ప్రకటించిన ప్రభుత్వం ఈనెల తొమ్మిదిన ఉపాధ్యాయ అభ్యర్థులకు నియామక పత్రాలను ఇస్తున్నట్టు ప్రకటించిందని తెలిపారు. కానీ రెండేండ్లుగా ఎదురుచూస్తున్న జేఎల్ అభ్యర్థులకు మాత్రం తుది ఫలితాలను ప్రకటించి నియామక పత్రాలను అందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల బాగుకోసం ఉపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కాలేజీల బలోపేతానికి జూనియర్ లెక్చరర్లు ఎంతో అవసరమని వివరించారు. అందుకే జేఎల్ పోస్టులకు తుది ఫలితాలను ప్రకటించి 1,392 మంది జేఎల్స్‌కు నియామక పత్రాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని ఫలితాలు ప్రకటించేలా చూడాలని కోరారు.

నిర్వాసితులను ఒప్పించిన తర్వాతే కూల్చివేతలు

నది సుందరీకరణ నిర్ణయం బీఆర్ఎస్ సర్కార్‌దే : ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్‌బాబు

నవతెలంగాణబ్యూరో - హైదరాబాద్

మూసీ నిర్వాసితులకు న్యాయం చేసిన తర్వాతే, వారిని అక్కడి నుంచి తరలిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలను ఇబ్బంది పెట్టదని స్పష్టం చేశారు. నిర్వాసితులకు డబుల్‌బెడ్ రూం ఇండ్లు, ఉపాధి, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్లల్లో చదువుకునే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2017లో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ చేసిన పనులను ఆ పార్టీ నేతలు మర్చిపోయినట్టున్నారని ఎద్దేవా చేశారు. "2018లో మూసీకి సంబంధించిన ప్రాజెక్టును ఏవిధంగా చేపట్టాలనే దానిపై సమావేశం నిర్వహించారు. 15 మే 2019లో నిపుణుల కమిటీ ప్రక్షాళనపై నివేదికను తయారు చేసింది. 55 కిలోమీటర్ల



మూసీ రివర్ ఇరు వైపులా సర్వే చేశారు. మూడు జిల్లాలు, 47 గ్రామాల పరిధిలో జరిగిన సర్వేలో నది సరిహద్దు, మండలాల మ్యాప్‌లను నిర్ధారించారు. ఆ క్రమంలోనే మూసీకి ఇరు వైపులా 50 మీటర్లను బఫర్ జోన్‌గా గుర్తించాలని జీవో 7ను జారీ చేశారు. ఆ ప్రాతిపదికన 8,480 అక్రమ నిర్మాణాలను ఆనాటి వరకు అధికారులు గుర్తించారు. యుద్ధప్రాతిపదికన వాటిని తొలగించాలని నాటి సమావేశాల్లోనే నిర్ణయించారు. మూసీ నిర్వాసితులకు పరిహారం చెల్లించి మాస్టర్ ప్లాన్ పూర్తి చేయాలని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశించారు. ప్రజలకు పరిశుభ్రమైన గాలి, నీరు అందించాలనే ఆలోచన చేశారని మేం కూడా అనుకున్నాం. కానీ పేపర్లకే పరిమితమై మాటలతోనే కాలం గడిపారు. మూసీ ప్రక్షాళన ప్రక్రియ చాలా క్లిష్టమైనది. సమస్యలను బీఆర్ఎస్ నేతలు ఇంకా జఠిలం చేస్తున్నారు. అందరికీ ఉపయోగపడే పనులపై వారు రాద్ధాంతం చేస్తున్నారు" అని శ్రీధర్‌బాబు విమర్శలు గుప్పించారు. నిర్వాసితులందరితో చర్చించి ముందుకెళ్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ఇవ్వకుండానే బలవంతంగా వెళ్లగొట్టారని మండి పడ్డారు. తాము మాత్రం మూసీ బాధితులకు మరో చోట ఆవాసం కల్పించిన తర్వాతే ఇండ్లను తొలగిస్తామని స్పష్టం చేశారు. మూసీ డీపీఆర్ సిద్ధం కాకుండానే ప్రాజెక్ట్ వ్యయంపై బీఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. రాజకీయాలు మాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

మూసీ బాధితులకు న్యాయం చేస్తాం

రేపటి నుంచి సెర్చ్ కమిటీల భేటీ

కొత్త వీసీల నియామకంపై కసరత్తు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విశ్వవిద్యాలయల ఉప కులపతుల (వీసీ) నియామకం ప్రక్రియకు సంబంధించి గురువారం నుంచి సెర్చ్ కమిటీల సమావేశాలు ప్రారంభం కాను న్నాయి. శుక్ర, శనివారాల్లోనూ ఈ భేటీలు జరుగుతాయని విశ్వసనీయంగా తెలిసింది. కొన్ని విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సెర్చ్ కమిటీల సభ్యులు విదేశాల్లో ఉన్నారని సమాచారం. అందులో కొందరు వర్చువల్‌గా పాల్గొనే అవకాశమున్నది. మరి కొన్ని వర్సిటీల సెర్చ్ కమిటీ సభ్యులు నేరుగా పాల్గొనేందుకు వీలు కాదని సమా చారం ఇచ్చినట్టు తెలిసింది. దీంతో సెర్చ్ కమిటీల భేటీలు ఆలస్యమయ్యే అవకాశ మున్నది.

జేఎన్ఏఎఫ్ ఏయూతో పాటు మరో విశ్వ విద్యాలయం సెర్చ్ కమిటీల భేటీ తేదీల్లో మార్పు ఉండనుంది. వాటి భేటీ ఖరారయ్యాక రాష్ట్రంలో పది విశ్వ విద్యాలయాల వీసీలకు సంబంధించి ముగ్గురు పేర్ల ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వానికి సెర్చ్ కమిటీలు సిఫారసు చేస్తాయి. వాటిని న్యాయశాఖ పరిశీలించిన తర్వాత గవర్నర్ ఆమోదానికి ప్రభుత్వం పంపిస్తుంది. ముగ్గురు పేర్లలో ఒకరిని గవర్నర్ ఆమోదించిన తర్వాత వీసీల నియామకానికి ఉత్తర్వులు వెలువడతా యి. అయితే ఈ ప్రక్రియ పూర్తి కావడాని కి కొంత సమయం పట్టే అవకాశ మున్నది.

దసరా తర్వాతే వీసీల నియామకం ఉంటుందని ప్రభుత్వం భావిస్తున్నది. ఇంకోవైపు వీసీల నియామకాల్లో సామాజిక తరగతుల వారీగా ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అయితే ఆశావహుల్లో ఆసక్తి నెలకొన్నది. ఎవరి స్థాయిలో వారు పైరవీలు జోరుగా చేస్తున్న ట్టు సమాచారం. ఢిల్లీ స్థాయిలో ఏఐసీసీ అగ్ర నాయకులను కొందరు ప్రొఫెసర్లు కలిసి వీసీ పదవులను ఇప్పించాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నారు. వీసీ పదవులు ఎవరిని వరిస్తాయో వేచి చూడాల్సిందే.

శ్రీచైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల అనుబంధ హాస్టళ్లను నడపకుండా చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీచైతన్య విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మాదాపూర్‌లోని శ్రీచైతన్య విద్యాసంస్థలో వంద మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో ఆస్పత్రి పాలయ్యారని తెలిపారు. దాని వెనుక ఉన్న కారణాలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద పర్యటించిన సందర్భంలో అనేక విషయాలు బయటకు వచ్చాయని తెలిపారు. కనీస సౌకర్యాలు లేకుండా నడుపుతున్నదని విమర్శించారు. ఇంటర్ బోర్డు అధికారులు లంచాలు తీసుకుని కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న అరాచకాలకు వంతపాడుతున్నారని పేర్కొన్నారు. ఆ విద్యాసంస్థలపై ఫుడ్ సేఫ్టీ అధికారులు, విజిలెన్స్ అధికారులు, ఇంటర్ బోర్డు అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాంకుల వేటలో పడి కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించొద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

వయోధికుల సమస్యలు పరిష్కరించాలి

- సారంపల్లి మల్లారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వయోధికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐకేఎస్ జాతీయ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని చిక్కడపల్లిలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వయోధికుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోధికులకు ప్రభుత్వం ఏం చేయాలో ప్రాతినిధ్యాలతోపాటు సమస్యలను పరిష్కరించేలా నివేదికను ఇవ్వాలని సూచించారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎలాంటి చర్యలు చేపడితే ఆ సమస్యలు పరిష్కారమవుతాయో వివరించాలని చెప్పారు. 80 ఏండ్ల కన్నా ఎక్కువ వయస్సున్న మల్లారెడ్డితోపాటు రాజారావు, మహతాబ్ ఎస్ బాష్మీ, వెంకటాచలం, మోతుకూరి నరమరి, బి కళావతి, సరస్వతి, భాస్కర్‌రావు తదితరులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి తూపురాణి సీతారాం, పి నారాయణరెడ్డి, ఎల్ అరుణ, బీజెఎం రెడ్డి, ఎస్ బ్రహ్మచారి, స్వామి, విద్యావతి, మస్తాన్‌రావు, రాధాకృష్ణ, స్వరాజ్‌కుమార్, అశోక్, వి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

'మూసీ' కూల్చివేతలు షురూ

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలోని శంకర్‌నగర్, మూసానగర్, వినాయక వీధి, రసూల్‌పురా బ్రిడ్జి తదితర ప్రాంతాల్లో సర్వే చేయడానికి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మూడు బృందాలను నియమించారు. ఇందులో హిమాయత్ నగర్, షేక్‌పేట్, మారేడుపల్లి తహసీల్దార్లతో కూడిన మూడు టీములు రివర్ బెడ్ ప్రాంతంలో మొత్తం 151 నివాసిత ఇండ్లను గుర్తించి, ఆర్‌బీఎక్స్ రెడ్ మార్క్ వేశారు. నిర్వాసితులతో మాట్లాడి, డబుల్ ఇండ్లకు వెళ్లడానికి ఒప్పించారు. ముందుగానే వారు కోరుకున్న చోట ఇండ్ల పట్టాలను అందించారు. మొత్తం 151 డబుల్ ఇండ్లకు పట్టాలు అధికారులు పంపిణీ చేశారు. ఐదారుగురు మినహా అందరూ డబుల్ ఇండ్లకు తరలివెళ్లారు. ఆ ఇండ్లకు వెళ్లిన నిర్వాసితులే, మంగళవారం స్వచ్ఛందంగా ఇండ్ల వద్ద నిల్చొని స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు నియమించిన లేబర్ ద్వారా తొలగించుకున్నారు. మంగళవారం మొత్తం చాలా వరకు ఇండ్లను తొలగించుకున్నారని రెవెన్యూ అధికారులు తెలిపారు.

మరో పది కుటుంబాల తరలింపు


నాంపల్లి, మలకపేట్ మండలాల పరిధిలో మొత్తం 174 కుటుంబాలకు ఇప్పటి వరకు అధికారులు డబుల్ ఇండ్ల పట్టాలను అందజేశారు. శంకర్ నగర్, మూసానగర్, వినాయక వీధి, రసూల్‌పురా ప్రాంతం నుంచి 133 కుటుంబాలు పిల్లిగుడిసెలలో ఉన్న డబుల్ ఇండ్లకు, మరో 16 కుటుంబాలు ప్రతాపసింగారంలో ఉన్న డబుల్ ఇండ్లకు వెళ్లాయి. నాంపల్లి మండలం నుంచి ఇప్పటికే 15 కుటుంబాలు జియాగూడ డబుల్ ఇండ్లకు వెళ్లగా, మంగళవారం చంద్రకిరణ్ బస్తీకి చెందిన మరో పది కుటుంబాలు తరలివెళ్లాయి. వివిధ కారణాలతో మరో నాలుగైదు కుటుంబాలు ఎలాటి నిర్ణయమూ తీసుకోలేదని అధికారులు వివరించారు.

కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్

మూసీ పరివాహక ప్రాంతం నుంచి స్వచ్ఛందంగా డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయంలోనికి వెళ్లిన వారి సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేశామని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతం నుంచి పిల్లిగుడిసెలు, జియాగూడ డబుల్ బెడ్ రూమ్ భవన సముదాయాల్లోకి స్వచ్ఛందంగా వెళ్లిన వారికి విద్యుత్, నీటి సరఫరా తదితర ఏ సమస్యలు ఉన్నా హైదరాబాద్ కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

జంట జలాశయాల గేట్లు ఎత్తివేత

- ఉస్మాన్‌సాగర్ 6, హిమాయత్‌సాగర్ ఒక గేటు ఎత్తి నీటి విడుదల
- పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు



నవతెలంగాణ-గండిపేట

హైదరాబాద్ నగర శివారులోని జంట జలాశయాలు నిండుకుండలా మారడంతో జలమండలి అధికారులు గేట్లును ఎత్తి నీటిని దిగువకు వదిలారు. గండిపేట్ (ఉస్మాన్‌సాగర్) ఆరు గేట్లు, హిమాయత్ సాగర్ ఒక గేటును ఎత్తి నీటిని వదిలారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో ఎగువ ప్రాంతమైన అనంతగిరి కొండల నుంచి మూసీ, ఈసీ వాగుల ద్వారా 1,750 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. దాంతో జంట జలాశయాలు నిండుకున్నాయి. వెంటనే అప్రమత్తమైన అధికారులు గేట్లు ఎత్తి 1,776 క్యూసెక్కుల నీటిని మూసీలోకి వదిలారు.హిమాయత్‌సాగర్, గండిపేట్ పరివాహక ప్రాంతాలైన మంచిరేవుల,నార్సింగి, బైరాగిగూడ, హైదర్‌షాకోట్, హిమాయత్‌సాగర్, కిస్మత్‌పూర్, బండ్లగూడ కార్పొరేషన్ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. హిమాయత్‌సాగర్, మంచిరేవుల బ్రిడ్జి వద్ద మున్సిపల్, పోలీస్ అధికారులు రాకపోకలు నిలిపివేసి, భద్రత ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పన్నుల సంస్కరణల్లో తెలంగాణ భేష్

- ఉత్తమ పనితీరుకు కాంస్య పతకం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పన్నుల విధానంలో తెలంగాణ రాష్ట్రం తన పనితీరును చాటింది."ట్యాక్స్ ఇండియా ఆన్లైన్" (టీఐఓఎల్) వెబ్ పోర్టల్ 2024కు సంబంధించి పరోక్ష పన్నులు, వాణిజ్య పన్నుల విధానంలో 'నేషనల్ టాక్సేషన్ అవార్డ్స్' తెలంగాణ ప్రభుత్వానికి కాంస్య పురస్కారాన్ని అందించింది. ప్రజలకు, వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేలా పారదర్శక పన్ను వ్యవస్థను రూపొందించినందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఈ అవార్డు వరించింది. ఈ పన్ను విధానాల ద్వారా పన్నులు కట్టడంలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వామ్యమయ్యేలా ప్రభుత్వం చైతన్యపరిచింది. తద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెరగడంతో పాటు, స్నేహపూర్వక వ్యాపార కేంద్రంగా తెలంగాణ రాష్ట్రం అవతరించింది. ఈ సంస్కరణల ద్వారా జవాబుదారీతనం పెంపొందటంతో పాటు, ప్రజలకు సంస్కరణల ఫలాలు దక్కాయి. డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల నుంచి సరళీకృత పన్ను చెల్లింపుల వరకు ఆర్థిక విధానాలను ఆధునీకరించి, తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు మార్గదర్శిగా నిలిచింది.

మంగళవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును రాజ్యసభ డిప్యూటి చైర్మెన్ హరివంశ్ నారాయణ్ సింగ్, తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ కు అందజేశారు. ఈ సందర్భంగా గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ, దూరదృష్టితో కూడిన పాలనతో ఎలాంటి అద్భుతాలు సాధించవచ్చో చాటడానికి ఈ అవార్డు ఒక ఉదాహరణ అని అన్నారు. ఆర్థిక సంస్కరణలు అమలుచేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలవడం తెలంగాణ ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని ఆయన తెలిపారు. 2 లక్షల మంది పౌరుల ఓట్లు, జ్యూరీ సభ్యుల ప్రమేయంతో ఈ అవార్డును అందజేస్తూ ఉంటారు.

క్లైమేట్ మార్చ్‌కు బ్రేక్



(మొదటిపేజీ తరువాయి)

కారణంగా భద్రతాపరమైన సమస్యలు ఎదురవుతాయని అంటూ హర్యానా, జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న శాసనసభ ఎన్నికలను ప్రస్తావించారు. ఢిల్లీ సరిహద్దుల నుండి వ్యక్తుల రాకపోకలపై నిరంతర నిఘా వేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. వక్ఫ్ సవరణ బిల్లు, ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల ఫలితాలు ఇప్పటికీ పెండింగులో ఉండడం వంటి అంశాలను కూడా వారు ఉదహరిస్తున్నారు. పైగా దసరా, దీపావళి పండుగలు సమీపిస్తున్నాయని గుర్తు చేశారు. గాంధీజీ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు వస్తారని, ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకొని నిషేధాజ్ఞలు విధించామని వివరించారు. ఢిల్లీ సరిహద్దులన్నింటితో పాటు ఉత్తర, మధ్య ప్రాంతాలలో ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. గత నెల 1వ తేదీ నుండి వాంగ్‌చుక్ ప్రదర్శన శాంతియుతంగా జరుగుతున్నప్పటికీ పోలీసులు నిషేధాజ్ఞల పేరిట అడ్డంకులు సృష్టించడం గమనార్హం. పైగా వారు చెబుతున్న కారణాలలో ఏ మాత్రం పస కన్పించడం లేదు.

నన్ను అదుపులోకి తీసుకుంటున్నారు

కాగా హర్యానాలోని సింఘూ సరిహద్దు వద్ద సోమవారం రాత్రి వాంగ్‌చుక్ తన సామాజిక మాధ్యమ హ్యాండిల్స్‌లో ఓ పోస్టు పెడుతూ పోలీసులు తమను నిర్బంధించే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆ తర్వాత కొద్ది సేపటికి ఓ బస్సులో నుండి రికార్డు చేసిన వీడియో ఎక్స్‌లో కన్పించింది. 'నన్ను అదుపులోకి తీసుకుంటున్నారు' అని వాంగ్‌చుక్ ఆ వీడియోలో చెప్పారు. హర్యానా నుండి ఢిల్లీ సరిహద్దుల వరకూ రెండు రాష్ట్రాల పోలీసులు తమను అనుసరించారని ఆయన చెప్పారు. 'మాకు ఏమవుతుందో తెలియడం లేదు. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో...ప్రజాస్వామ్యానికి తల్లి వంటి దేశంలో...హే రామ్' అని భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. ఇద్దరు పోలీసు అధికారులు బస్సులో తనతో వచ్చారని, ఢిల్లీ సరిహద్దుల వద్ద వెయ్యి మంది పోలీసులు మోహరించి ఉన్నారని, అన్ని దారులలో బారికేడ్లు ఏర్పాటు చేశారని వారు చెప్పారని వివరించారు. ఢిల్లీలోని లడఖ్ భవన్‌లో ఉన్న లడఖ్ నేతలను ఓ విధమైన గృహ నిర్బంధంలో ఉంచారని తెలిపారు. రాజధానిలో లడఖ్ విద్యార్థులు నివసిస్తున్న ప్రాంతాలలో కూడా బారికేడ్లు ఏర్పాటు చేశారని తనకు సమాచారం అందిందని చెప్పారు. 'పాదయాత్ర నిర్వహించడం వారికి ఇష్టం లేనట్లు కన్పిస్తోంది. అంతా శాంతియుతంగా జరుగుతోంది. అయినా వారు మా పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ దేశం మా వెంట ఉంది. ధర్మం మా వెంట ఉంది. ధర్మం జయిస్తుంది. జైహింద్' అని వాంగ్‌చుక్ తన పోస్ట్‌లో తెలియజేశారు.

ఢిల్లీ ప్రజలను తాము గౌరవిస్తామని చెబుతూ జిందాబాద్, ముర్దాబాద్ అని నినాదాలు చేయడం లడఖ్ సంస్కృతి కాదని వాంగ్‌చుక్ అన్నారు. ప్లకార్డులు కూడా పట్టుకోమని, స్వచ్ఛత, స్నేహం, ధర్మానికి ప్రతిరూపమైన తెల్లని కండువాలు మాత్రమే ధరిస్తామని చెప్పారు.

నిర్బంధాల నడుమ...

క్లయిమేట్ మార్చ్‌లో పాల్గొన్న పలువురు కార్యకర్తలను ఢిల్లీలోని బవానా పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించినట్లు పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ పోలీస్ అధికారి తెలిపారు. వాంగ్‌చుక్‌తో కలిసి వస్తున్న ఓ వ్యక్తి అర్ధరాత్రి దాటిన తర్వాత 'ది వైర్' పోర్టల్‌కు సమాచారం అందిస్తూ రోహిణిలో 20 మందిని అదుపులోకి తీసుకున్నారని చెప్పారు.

క్లిష్టమైన ప్రాంతాలు దాటుకుంటూ...

లెహ్‌లో గత నెల 1వ తేదీన వాంగ్‌చుక్ నేతృత్వంలో క్లయిమేట్ మార్చ్ ప్రారంభమైంది. అప్పటి నుండి వాంగ్‌చుక్, ఆయనతో పాటు ఉన్న 150 మంది లడఖ్ వాసులు కాలినడకన వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించారు.

సముద్ర మట్టానికి 17,000 అడుగుల ఎత్తులో ఉన్న తగ్లాంగ్ పా పాస్ సహా పలు క్లిష్టతరమైన ప్రాంతాలను దాటుకుంటూ వారు గమ్యస్థానం వైపు అడుగులు వేశారు. మంగళవారం ఢిల్లీ చేరుకొని, బుధవారం గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో నివాళులు అర్పించాలని వారు భావించారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు కింద లడఖ్‌కు రక్షణ కల్పించాలన్న తమ డిమాండ్‌ను కేంద్రం దృష్టికి తేవడమే ఈ మార్చ్ వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. అంతేకాదు...హిమాలయాలలో వాతావరణ మార్పుల కారణంగా తలెత్తుతున్న సమస్యలను భారతీయులతో పాటు ప్రపంచానికి అంతటికీ తెలియజేయాలన్నది కూడా వారి ఉద్దేశం.

ఆమోదయోగ్యం కాదు : రాహుల్

పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను, ఆయనతో పాదయాత్ర చేస్తున్న వారిని అదుపులోకి తీసుకోవడంపై ప్రతిపక్ష నేతలు తీవ్రంగా మండిపడ్డారు. వాంగ్‌చుక్ నిర్బంధం ఆమోదయోగ్యం కాదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. లడఖ్ భవిష్యత్తు కోసం పోరాడుతున్న వయోధికులను ఎందుకు నిర్బంధించారని నిలదీశారు. పోలీసుల చర్య దారుణమని ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. దేశ రాజధానిలో ప్రవేశించేందుకు ప్రతి వ్యక్తికీ హక్కు ఉన్నదని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.

ఖర్గేతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

(మొదటిపేజీ తరువాయి)

రైతులకు రుణమాఫీ, హైడ్రా, మూసీ రివర్ డెవలప్‌మెంట్, ఇతర అంశాలపై కూలంకషంగా ఖర్గేకు వివరించారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల నుంచి వస్తోన్న సానుకూల స్పందన, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం, రాబోయే రోజుల్లో ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాలను వివరించారు.అయితే హైడ్రా ఏర్పాటు తరువాత మారుతున్న సమీకరణలు, ప్రతిపక్షాల గగ్గోలు, ప్రజల నుంచి వస్తున్న సానుకూల స్పందన గురించి ప్రత్యేకంగా తెలిపారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ విషయంలో పేదల పేరుతో బీఆర్ఎస్, బీజేపీ చేస్తోన్న ఆందోళనలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. అయితే నిజమైన పేదలకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యామ్నాయ చర్యలను వివరించారు. ఇందులో బాధితులకు మరో చోట ఇండ్లు, వారి పిల్లల విద్య మధ్యలో ఆగకుండా మరోచోట ఏర్పాట్లు, రోజువారీ ఉపాధి విషయంలో ప్రభుత్వం చొరవ వంటి వివరాలను ఆయన ముందు పెట్టినట్టు సమాచారం. అలాగే తెలంగాణలో ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేలా జరుగుతున్న కుట్రలను సీఎం ఈ సందర్భంగా ఖర్గేకు వివరించినట్టు తెలిసింది. రాజకీయ కక్షలో భాగంగా ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై జరిగిన ఈడీ దాడుల విషయాన్ని ప్రస్తావించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

కెసి వేణుగోపాల్‌తో రేవంత్ సమావేశం

అంతకు ముందు పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు సాగిన ఈ భేటీలో ప్రధానంగా రాష్ట్రంలోని రాజకీయ అంశాలపై చర్చించారు. ప్రభుత్వ పాలన తీరును వివరించారు. ఇటీవల నూతన పీసీసీగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతల స్వీకరణ తరువాత, పార్టీ, ప్రభుత్వం మధ్య సఖ్యతను వివరించారు. అలాగే త్వరలో ప్రకటించబోయే నూతన కమిటీలపై కూడా చర్చించినట్టు తెలిసింది. ఇందులో ఎస్సీ, ఎస్టీ, బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసేలా ఆలోచన చేయాలని కెసి సూచించారు. అలాగే హైడ్రా కూల్చివేతలు, మూసీ రివర్ డెవలప్‌మెంట్‌పై ప్రతిపక్షాల ఆందోళనలను, ప్రభుత్వ చర్యలను రేవంత్ వివరించారు. చివరగా త్వరలో మంత్రి వర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ, ఇతర అంశాలపై చర్చ జరిగినట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. సాయంత్రం తెలంగాణ నుంచి రాజ్యసభకు వెళ్లిన సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్విని కలిసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా రాజ్యసభలో విభజన చట్టంలో తెలంగాణకు జరిగిన అన్యాయం, హామీల్లో జాప్యం, ఇతర విషయాలను లేవనెత్తాలని సూచించారు. అనంతరం ఢిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

ఇరాన్ ప్రతీకారం

(మొదటిపేజీ తరువాయి)

కొన్ని చిత్రాలు సోషల్ మీడియాలో కూడా వెలువడ్డాయి,

ఇజ్రాయిల్‌పై దాడి తర్వాత ఇరాన్ ప్రకటన

ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేసిన తరువాత, ఇరాన్ ఒక ప్రకటన విడుదల చేసింది. హిజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ రాజకీయ నాయకుడు ఇస్మాయిల్ హనియాల మరణానికి ప్రతీకారం తీర్చుకున్నట్టు పేర్కొంది.

మరోవైపు ఇజ్రాయిల్ దేశమంతా సైరన్లను మోగించింది. ప్రాణాలు కాపాడుకో వటానికి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఇజ్రాయిల్ అధ్యక్షుడు సూచనలు చేశారు. ఇరాన్ దాడుల నుంచి తనను తాను కాపాడుకునేందుకు ఇజ్రాయిల్ చేసే యత్నాలకు అమెరికా మద్దతు ఉంటుందని అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. పశ్చిమాసియా అంతటా అమెరికా తన బలగాలను పెద్దఎత్తున మోహరించింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను కూల్చివేయాలని బైడెన్ అమెరికా సైన్యాన్ని ఆదేశించారు. పశ్చిమాసియాలో ఘర్షణలు విస్తరిస్తుండడం పట్ల ఐరాస చీఫ్ ఆంటోని గుటెరస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

భూతల దాడులకు దిగిన ఇజ్రాయిల్

హిజ్బుల్లా స్థావరాలను, కమాండర్లను లక్ష్యంగా చేసుకుని ఇప్పటివరకు వైమానిక దాడులతో విరుచుకుపడిన ఇజ్రాయిల్ ఇక భూతల దాడులు చేసేందుకు సిద్ధమైంది. దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు మంగళవారం చొచ్చుకువెళ్ళాయి. ఇజ్రాయిల్ సరిహద్దుకు సమీపంలోని గ్రామాల్లో లక్షిత దాడులకు దిగుతున్నాయి. కాగా ఈ దాడులు స్థానికమైనవని, పరిమితమైనవని మిలటరీ చెబుతోంది. సరిహద్దు నుంచి 60 కిలోమీటర్ల మేర విస్తరించిన ప్రాంతాల నుంచి తక్షణమే ప్రజలు ఖాళీ చేయాలని ఆర్మీ ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర ప్రాంతంలో ఆపరేషన్ల కోసం మరిన్ని రిజర్వ్ బలగాలను ఇజ్రాయిల్ సమీకరిస్తోంది. దక్షిణ లెబనాన్‌లో లక్షిత దాడులపై ఇజ్రాయిల్, అమెరికాకు సమాచారమందించింది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్‌తో ఇజ్రాయిల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్ మిలటరీ ఆపరేషన్స్‌పై సవివరంగా చర్చించారని ఆయన కార్యాలయం పేర్కొంది.

గాజాలో దాడులు ఆరంభమైనప్పటి నుంచి పాలస్తీనాకు మద్దతుగా హిజ్బుల్లా, ఇజ్రాయిల్‌పై రాకెట్, క్షిపణుల దాడులకు దిగుతోంది. ఈ నేపథ్యంలో హిజ్బుల్లాపై ఒత్తిడి పెంచాలన్నది ఇజ్రాయిల్ ఆలోచనగా వుంది. 2006 తర్వాత ఇజ్రాయిల్ హిజ్బుల్లా మధ్య భూతల పోరు మళ్ళీ ఇప్పుడే జరుగుతోంది. కాగా దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు ప్రవేశించాయన్న వార్తలను హిజ్బుల్లా ఖండించింది. శత్రువుతో ప్రత్యక్షంగా పోరుకు దిగేందుకు తమ ఫైటర్లు సిద్ధంగా వున్నారని హిజ్బుల్లా గ్రూపు ప్రతినిధి మహ్మద్ అసిఫి తెలిపారు. ఇజ్రాయిల్‌లోని లక్ష్యాలపై మధ్యంతర శ్రేణి క్షిపణులు ప్రయోగిస్తున్నామని, ఇది కేవలం ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు.

ఇదిలావుండగా, ఇజ్రాయిల్‌పై బాలిస్టిక్ క్షిపణి దాడులకు దిగేందుకు ఇరాన్ సమాయత్తమవుతోందని అమెరికా అధికారులు తెలిపారు. దీనివల్ల ఇరాన్‌కే విపత్కర పర్యవసానాలు వుంటాయని హెచ్చరించారు.

ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమే

కాగా, భూతల దాడులను ప్రపంచనేతందరూ ముక్త కంఠంతో ఖండించారు. ఇది ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. తక్షణమే కాల్పుల విరమణ జరగాలని పిలుపిచ్చారు. గాజా, లెబనాన్ ప్రజలకు అండగా వుంటూ హింస, దాడులు విరమించాలని యావత్ ప్రపంచం పిలుపిస్తూ వుంటే అమెరికా మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతు ప్రకటిస్తోంది. సైనిక పరంగా, ఆర్థిక పరంగా ఇజ్రాయిల్‌కు అండగా వుంటామని తెలిపింది.

లెబనాన్‌లోకి చొరబడి ఇజ్రాయిల్ దాడులు జరుపుతున్న తరుణంలో లెబనాన్ ప్రజలకు బాసటగా నిలబడతామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రకటించారు. ఇటువంటి క్లిష్ట సమయంలో తమ లెబనాన్ సోదరులను విడిచిపెట్టలేమని అన్నారు. మరోవైపు లెబనాన్ నుంచి బలగాలను ఉపసంహరించుకోవాల్సిందిగా ఇజ్రాయిల్‌ను రష్యా కోరింది. ఈ భూతల దాడుల వల్ల పరిస్థితులు మరింత దిగజారుతాయని, పశ్చిమాసియాలో హింస పెచ్చరిల్లే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టింది. మధ్య ప్రాచ్యంలో ఘర్షణలు పరిష్కరించుకోవడానికి శాంతియుత మార్గాలను అన్వేషించాల్సిందిగా కోరింది.

లెబనాన్‌పై భూతల దాడులకు దిగడమంటే ఆ దేశ ప్రాదేశిక సమగ్రతను ఉల్లంఘిం చడమే అవుతుందని చైనా పేర్కొంది. ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని స్పష్టం చేసింది. సంబంధిత సైనిక చర్యల వల్ల ప్రాంతీయ ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతాయని ఆందోళన చెందింది.

ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాల (యూఎన్ఐఎఫ్ఐఎల్)కు చెందిన భారత బృందం దక్షిణ లెబనాన్‌లో మకాం వేసింది. 900మందికి పైగా సైనికులు వున్న భారత బెటాలియన్, ఇజ్రాయిల్ దాడులను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

దక్షిణ లెబనాన్‌లోకి ఇజ్రాయిల్ బలగాలు చొచ్చుకు వెళ్ళి పరిమిత పదాతిదళ దాడికి దిగడమంటే ఇజ్రాయిల్ ఆత్మ రక్షణ హక్కు కిందకే వస్తుందని వాషింగ్టన్ వ్యాఖ్యానం చెప్పింది.

లెబనాన్‌లో చెలరేగుతున్న హింస ఏ ఒక్కరికీ మంచిది కాదని ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమన్వయకర్త జెనిస్ హెనిస్ వ్యాఖ్యానించారు. హింస ప్రమాదకర స్థాయిలకు చేరుతోందని అన్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కతార్, జపాన్ సహా పలు దేశాలు ఇప్పటికే తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేశాయి.

పించన్ల పెంపుపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పించన్ల పెంపు, ప్రతి నెల మొదటి వారంలో చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ అధ్యక్షతన మేడ్చల్, హైదరాబాద్ జిల్లా కమిటీల సమావేశాన్ని నిర్వహించినట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 10 నెల్ల నుంచి 44 లక్షల మంది ఆసరా పెన్షన్ లబ్దిదారులు ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంపు కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వటానికి లబ్దిదారుల ఎంపికను వెంటనే పూర్తి చేయాలని కోరారు. సదరం క్యాంపుల నిర్వహణ అస్తవ్యస్తంగా తయారు అయిందని తెలిపారు. క్యాంపుల దగ్గర కనీస సౌకర్యాలు కల్పించటం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21రకాల వైకల్యాల ప్రకారం వికలాంగుల జనాభా లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం



ప్రత్యేక పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించటం కోసం 25-27 తేదీల్లో ఎన్పీఆర్డీ రాష్ట్ర నాలుగో మహాసభలు హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు తెలిపారు. మహాసభలకు 33 జిల్లాల నుంచి 450మంది ప్రతినిధులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. సమావేశంలో ఎన్పీఆర్డీ హైదరాబాద్ సిటీ గౌరవాధ్యక్షులు పి శశికళ, కార్యదర్శి ఆర్ వెంకటేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చంద్రమోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుల్తాన్ రమేష్, కోశాధికారి జె మల్లేష్, జిల్లా నాయకులు ఆదర్శ్, మహమ్మద్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

ఎన్డీటీవీ మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై

సీబీఐ కేసు మూసివేత

- ఏడేండ్ల వేధింపుల అనంతరం విముక్తి



న్యూఢిల్లీ : ఎన్డీటీవీ మాజీ ప్రమోటర్లు ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌పై అక్రమంగా బనాయించిన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) మంగళవారం మూసివేసింది. 2009లో రుణ సెటిల్మెంట్‌లో భాగంగా ఐసీఐసీఐ బ్యాంకుకు రూ.48 కోట్ల మేర నష్టాన్ని కలిగించారంటూ వీరిద్దరిపై 2017లో

నమోదైన కేసును సీబీఐకి అప్పగించారు. అప్పటి నుంచి ఏడేళ్ల పాటు దర్యాప్తు సాగించిన సీబీఐ..ప్రణయ్ రాయ్, రాధికా రాయ్‌కి వ్యతిరేకంగా ఎటువంటి సాక్ష్యాధారాలు లభించలేదని కేసును మూసివేస్తూ మంగళవారం నాడు సీబీఐ తన క్లోజర్ రిపోర్టును సమర్పించింది. క్వాంటమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్‌కు చెందిన సంజయ్ దత్ ఫిర్యాదు మేరకు 2017లో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. రాయ్‌లకు చెందిన ఆర్ఆర్‌పిఆర్ హోల్డింగ్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ ఎన్‌డిటిలో 20 శాతం వాటాను పబ్లిక్ ఓపెన్ ఆఫర్ కింద దక్కించుకోవడానికి ఇండియా బుల్స్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ నుంచి రూ.500 కోట్లు రుణంగా తీసుకున్నట్లు సంజయ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ తర్వాత ఈ రుణాన్ని చెల్లించడానికి 19 శాతం వార్షిక వడ్డీ రేటుతో ఐసీఐసీఐ బ్యాంకు నుంచి రూ.375 కోట్లు ఆర్ఆర్‌పిఆర్ హోల్డింగ్స్ అప్పుగా తీసుకుందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈ రుణానికి కొల్లటరల్‌గా తమ మొత్తం షేర్లను రాయ్స్ హామీ (ప్లెడ్జ్)గా చూపెట్టారని, కానీ ఈ విషయాన్ని సెబీ కి కానీ లేదా సమాచార, ప్రసారాల మంత్రిత్వశాఖకు కానీ తెలియజేయలేదని ఫిర్యాదులో ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే 2022లో అదానీ గ్రూపు సంస్థల అధినేత గౌతమ్ అదానీ దొడ్డి దారిన ఎన్డీటీవీని కైవసం చేసుకుంది. రైతుల ఆందోళనలను, దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వినాశకర విధానాలను ఎండగడతూ కథనాలు ప్రసారం చేస్తుండటంతో ప్రణయ్ రాయ్ నేతృత్వంలోని ఎన్డీటీవీపై కేంద్రం కక్ష సాధింపులకు పాల్పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్డీటీవీ అదానీ వశమైంది. ఎన్డీటీవీని వీడి బయటకు వచ్చి ప్రత్యామ్నాయ మాధ్యమాలను ఏర్పాటు చేసిన ప్రణయ్ బృందం మోడీ సర్కార్‌పై నిర్భయంగా పోరాడుతూనే వస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను రంగంలోకి దింపి మోడీ సర్కార్ ఎన్ని వేధింపులకు గురి చేసినా ప్రణయ్ రాయ్ బృందం లొంగలేదు. ఇన్నేళ్ల వేధింపుల తర్వాత చేసేదేమీ లేకపోవడం సీబీఐ సాక్ష్యాధారాలేవీ లేవని కేసు మూసివేసింది. ఇది ప్రణయ్ రాయ్ అనుసరించిన స్వతంత్ర పాత్రికేయ విలువలకు దక్కిన విజయం అని హక్కుల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

గప్‌చుప్..

- సెబీ చీఫ్‌కు బోర్డు దాసోహం..!
- మాధబిపై ఆరోపణలను చర్చించని సభ్యులు



సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ) బోర్డులో సెబీ చీఫ్‌నకు వ్యతిరేకంగా ఉద్యోగుల నిరసనలను అదుపుచేయటంతో పాటు..ఇపుడు బోర్డు మీటింగ్‌లోనూ మమా అనిపించారని తెలుస్తోంది. ఆ రెగ్యులేటరీ చైర్‌పర్సన్ మాధబి పూరీ బుచ్‌పై వచ్చిన తీవ్ర ఆరోపణలపై గప్‌చిప్‌గా ఉండటం వెనుక..అదానీ, మోడీ పవర్ ఉండి వచ్చనే అనుమానాలు వ్యాపారవర్గాల్లో వ్యక్తమవుతున్నాయి.

ముంబయి : మాధబి బచ్ చుట్టూ ఆర్థిక లావాదేవీల ముళ్లు పెనవేసుకుంటున్నాయి. బచ్‌పై ఏదో జరుగుతుందని చర్చకు తెరలేపింది. అయితే సెబీ బోర్డు సభ్యులు కనీసం చర్చించకుండా.. విషయాన్ని పక్కదారి పట్టించారని స్పష్టమవుతోంది. అదానీ విదేశీ సంస్థలతో మాధబి అంటకాగారని.. పలు సంస్థల నుంచి ఇప్పటికీ ఆదాయాలను పొందుతున్నారని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్, ప్రతిపక్షాలు తీవ్రంగా ఆరోపించాయి. హిండెన్‌బర్గ్ రిపోర్ట్ తర్వాత తొలిసారి సోమవారం జరిగిన సెబీ బోర్డు భేటీలో మాధబిపై వచ్చిన ఆరోపణలపై తీవ్రంగా చర్చించే అవకాశం ఉందని భావించగా.. అలాంటిదేమీ చర్చకే రాకపోవడం గమనార్హం. సెబీ నిబంధనలను ఉల్లంఘించి మాధబి ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి ఆదాయాలను పొందుతున్నారని కాంగ్రెస్ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. అదే విధంగా సెబీ విచారణను ఎదుర్కొంటున్న ఓ కంపెనీకి చెందిన అనుబంధ సంస్థకు మాధబి దంపతులు తమ ముంబయిలోని ఆస్తిని అద్దెకు ఇచ్చారని.. దీని వల్ల పరస్పర ఆదాయాలను పొందారని ఆరోపించింది. ఆమె భర్త ధవల్ బుచ్, వారి కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీకి కార్పొరేట్‌లు పలు చెల్లింపులు చేశారని విమర్శలు చేసిన విషయం తెలిసిందే. మాధబిపై వచ్చిన పరస్పర ప్రయోజనాల ఆరోపణలపై ఎలాంటి చర్చ జరగలేదని ఇద్దరు బోర్డు సభ్యులు పేర్కొన్నారు. ఇది తమలో కొంత మందిని నిరాశకు గురి చేసిందన్నారు. మాధబిపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం ఆరోపణలు చేస్తున్నప్పటికీ.. దీనిపై బోర్డు చర్య తీసుకోవడానికి పరిమిత పరిధి ఉంటుందన్నారు. చైర్‌పర్సన్, పూర్తికాల సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమించడమే ఇందుకు కారణమన్నారు.

"చైర్‌పర్సన్, బోర్డు సభ్యులపై క్రమశిక్షణా చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. ఒక సాధారణ కంపెనీ బోర్డు తరహాలో సెబీ ఉండదు. బోర్డు సభ్యులను తొలగించడం లేదా జరిమానా విధించడం సాధ్యం కాదు. మాధబి పరస్పర విరుద్ధ ప్రయోజనాల విషయంలో కూడా చర్యలు తీసుకోవడానిక సెబీ బోర్డుకు అధికారం ఉండదు. " అని సెబీ మాజీ చైర్‌పర్సన్ ఒక్కరు తెలిపారు.

ప్రస్తుతం సెబీకి చైర్‌పర్సన్‌తో కలిపి ఎనిమిది మంది బోర్డు సభ్యులు ఉన్నారు. ఇందులో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శి అజయ్ సేథ్, ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ రాజేశ్వర్ రావు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెక్రెటరీ దీప్తి గౌర్ ముఖర్జీ సభ్యులుగా ఉన్నారు. "సెబీ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా వ్యవహరించే అధికారం సెబీ బోర్డుకు లేకపోయినప్పటికీ.. వారు కనీసం ఈ అంశంపై చురుకుగా చర్చించాల్సింది. రెగ్యులేటర్ సమస్యను తప్పించుకుంటోందన్న అభిప్రాయాన్ని అధిగమించడానికి ఇది సహాయపడేది. మాధబి అన్ని ఆరోపణలను ఖండించినప్పటికీ, సెబీ బోర్డు ఒక సంస్థగా కూడా ఈ సమస్యను చర్చించి ఉండాల్సింది." అని ఇన్‌గవర్న్ రీసెర్చ్ సర్వీసెస్ వ్యవస్థాపకుడు, ఎండీ శ్రీరామ్ సుబ్రమణియన్ పేర్కొన్నారు.

దసరా బోనస్‌గా నెలజీతం ఇవ్వాలి

- టీజేఎమ్‌యూ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులకు దసరా బోనస్‌గా నెలరోజుల జీతం ఇవ్వాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టీజేఎమ్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే హన్మంతు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. రంజాన్, క్రిస్మస్ పండుగలకు కూడా ఆర్టీసీ కార్మికులకు బోనస్ ఇవ్వాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మహాలక్ష్మి స్కీంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణీకుల సంఖ్య బాగా పెరిగిందనీ, సిబ్బంది మరమనుషులుగా కష్టపడుతున్నారని పేర్కొన్నారు. పనిభారాలు తగ్గించట్లేదనీ, ఆర్థిక ప్రయోజనాలు కల్పించట్లేదని విమర్శించారు.

నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం
బుధవారం అక్టోబర్ 02, 2024 www.navatelangana.com



స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా హయత్‌నగర్ కోర్ట్ 14వ అదనపు మెట్రో పాలిటన్ జడ్జి సల్మా ఫాతిమా, 7వ అదనపు జడ్జి సాంకేత్ మిత్రాలు మంగళవారం హయత్ నగర్ కోర్ట్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. వారి వెంట కోర్టు సూపరిటెండెంట్ ధారా రాములు, కోర్టు నాజర్ లక్ష్మి, నారాయణ రెడ్డి, శారద, బార్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఏజిపి సురేందర్ రెడ్డి, ఈ వేణుగోపాల్, ఏ రామ్మోహన్, జి. శ్రీనివాస్ రెడ్డి, బండి నరేష్, ప్రభాకర్ గౌడ్, ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్

కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - వనస్థలిపురం



హయత్‌నగర్ డివిజన్‌లోని కమలానగర్ మహిళా సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంగళవారం హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత కార్పొరేటర్ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మోతె పూలమ్మ, ఉపాధ్యక్షురాలు బండారి మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి గాలివీటి రమణి, సంయుక్త కార్యదర్శులు విజయ నిర్మల, కన్నె కంతమ్మ, కోశాధికారి కొంటెం ఇందిరమ్మ కార్యవర్గ సభ్యులు కొండూరి సత్యశ్రీ, హేమాద్రిభొట్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మా ప్రభుత్వం ఏ ఇంటినీ అక్రమంగా కూల్చదు

- మూసీ సమీప నివాసులతో మధుయాష్కీ గౌడ్



నవతెలంగాణ- ఎల్బీనగర్

మా కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఇంటిని అక్రమంగా కూల్చదు, పిల్లాపాపలతో నిశ్చింతంగా నిద్రపోండి నాది గ్యారెంటీ అని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మెన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ అన్నారు. మూసీ సుందరీకరణలో భాగంగా సమీప కాలనీలలోని ఇళ్లు కూలగొడతారని, మార్కింగులు ఇచ్చారని ప్రజలు గందరగోళానికి గురవుతున్న నేపథ్యంలో మధుయాష్కిగౌడ్ మంగళవారం కొత్తపేట, చైతన్యపురి డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదలకు ఇళ్లు ఇచ్చే ప్రభుత్వమని, ఎవరి ఇళ్లు కూలగొట్టదు అని పేర్కొన్నారు. మీ ఇళ్ల పైకి ఒక్క గడ్డపార రాదని, ఒక ప్రోక్లనర్ కూడా రాకుండా చూసే బాధ్యత నాది అని పేర్కొన్నారు. ఒకవేళ అన్యాయంగా ప్రజల ఇళు కూలగొడితే అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటుందని అన్నారు. తాను కూడా అధిష్టానం దృష్టికి తీసుకుపోయే స్థాయిలో ఉన్నానని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన స్వార్థం కోసం మూసీ సుందరీకరణ చేపట్టడం లేదన్నారు. మూసీలో ప్రవహించే మురుగునీరు వల్ల ప్రజలు రోగాల బారిన పడకుండా ఐదు టీఎంసీల గోదావరి నీటిని ప్రవహింపజేసి మురుగు కంపు తొలగించి, మంచినీటిని ప్రవహింప చేయాలన్నా సంకల్పం ప్రభుత్వానికి ఉందన్నారు.

నోటీసులు ఇవ్వకుండా, ప్రజల అంగీకారం లేకుండా ఏ ఇల్లు కూలదన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఇళ్ళు కూల్చాలి అంటే, యూపీఏ హాయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ విలువకు నాలుగింతల నష్టపరిహారం చెల్లించాల్సిందేనని పేర్కొన్నారు.

మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించి, సుందరీకరణ కూడా చేయవచ్చు అని పేర్కొన్నారు. నదికి ఇళ్లు ఉన్న వైపు కాకుండా పొలాలు ఉన్న వైపు ఎక్కువ స్థలాన్ని సేకరించి సుందరీకరణ చేయవచ్చు అని సూచించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, నాయకులు మూసీ పరివాహక ప్రాంతంతో పాటు చెరువులు, కుంటలను కబ్జా చేసి అక్రమంగా సంపాదించారని ఆరోపించారు. వారే ఈరోజు ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, ప్రజల వద్దకు వచ్చి నీతి మాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. అక్రమాలకు పాల్పడ్డ అధికారులు, కబ్జా రాయుళ్లు, బిల్డర్లపై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వజీద్ ప్రకాష్ గౌడ్, సీనియర్ నేత ఎస్వీ కృష్ణ ప్రసాద్, లింగాల కిషోర్ గౌడ్, శశిధర్ రెడ్డి, రజిని రావు తదితరులు ఉన్నారు.

పలు చోట్ల ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ- సిటీబ్యూరో

మెగాసిటీ హైస్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ నుండి 10వ తరగతి విద్యార్థులు వివిధ రకాల డ్రెస్సులతో వచ్చి రకాల పూలతో బతుకమ్మలు పేర్చి తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేస్తూ భిన్నత్వంలో ఏకత్వం అని చాటేలా వేడుకలు జరుపుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ డైరెక్టర్ స్వాతి, ప్రిన్సిపాల్ వాసు, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వనస్థలిపురం



వనస్థలిపురం ఆటోనగర్ లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రముఖ రచయిత్రి, గాయని డాక్టర్ సుజాతా శేఖర్, చైర్మెన్ ఆకాశ్, డైరెక్టర్స్ సాంబశివరావు, మౌలాలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుజాత శేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సాంప్రదాయాలను, సంస్కృతిని ఇముడింపజేసేదే ఈ బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అలేఖ్య, ఉపాధ్యాయ బృందం, తల్లీదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్‌నగర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్‌నగర్‌లో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ పండుగ ప్రారంభం కాబోతున్న సందర్భంగా కళాశాల సాంస్కృతికశాఖ బతుకమ్మ వేడుకలను నిర్వహించింది. విద్యార్థినులు బృందాలుగా ఏర్పడి బతుకమ్మలను పేర్చారు. అనంతరం కళాశాల సాంస్కృతికశాఖ అందంగా పేర్చిన బతుకమ్మలను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపిక చేసింది. ప్రథమ బహుమతి - మానస బృందం బీఎస్సీ తృతీయ సంవత్సరం, ద్వితీయ బహుమతి - ఖలీల్ బృందం - బీఏ తృతీయ సంవత్సరం, తృతీయ బహుమతి - మమత బృందం బీకాం తృతీయ సంవత్సరం గెలుచుకున్నారు. తర్వాత కళాశాల ప్రిన్సిపల్ డా.కె. జ్యోత్స్నప్రభ విజేతల బృందాలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ వేడుకలలో కళాశాల సాంస్కృతికశాఖ అధ్యక్షులు డా. అపర్ణాచతుర్వేది, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. యాదగిరిరెడ్డి, డా. శారద, వ్యాయామ విద్య అధ్యాపకులు డా. అనిత ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్



ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల్లో మహిళలు, ఆడపడుచులు బతుకమ్మలను పేర్చి ఆటాపాటాలాడారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బాలాపూర్ గ్రామం జ్ఞానోదయ గ్రామర్ స్కూల్‌లో జరిగిన బతుకమ్మ వేడుకలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, నాయకులు ఎర్ర జైహింద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- ఎల్బీనగర్



బతుకమ్మ వేడుకలను జరుపుకుంటున్న ఎల్బీనగర్‌లోని ఆక్స్‌ఫోర్డ్ స్కూల్ యాజమాన్యం

క్రీడలతోనే మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

యువతకు క్రీడలతోనే మానసిక ఉల్లాసంతో పాటు మనో ధైర్యం కలుగుతుందని కాంటెస్టెంట్ ఎమ్మెల్యే, పీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్‌లోని క్రీడామైదానంలో ఎం.ఎ.ఐ. ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్ 4 ఆర్గనైజర్ తాహర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, అచన శ్రీనివాస్, సర్వర్ అలీ, నవాబ్ ఖాన్, అబ్దుల్ కలీం, ఆసిఫ్, జిలాని, సలీం పాల్గొన్నారు.

'సమాజ సేవలో యువత ముందుండాలి'



నవతెలంగాణ-చంపాపేట్

యువత సమాజ సేవలో ముందుండాలని నేషనల్ హుమాన్స్ రైట్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్, నేషనల్ అవార్డు గ్రహీత, జాతీయ కార్యదర్శి డాక్టర్ జగన్ నాయక్ అన్నారు. హైదరాబాద్ యాకుత్‌పురా నియోజకవర్గం రవీంద్ర భారతిలో నేషనల్ హుమన్స్ రైట్స్ కమిషన్ అండ్ సోషల్ జస్టిస్ (ఎన్‌హెచ్ఆర్‌సిఎస్‌జె) ఆధ్వర్యంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు తమ హక్కులతో పాటు పరిరక్షణ చట్టాలను గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. యువతీ యువకులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలంటే నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తూ, అన్ని వేళలలో అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు ఆకాష్, జాతీయ చైర్మెన్ శ్రీనివాసరావు, సామాజికవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ జగదీష్ బాబు, డాక్టర్ నీరజ, డీఎస్పీ శేఖర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు చైతన్య, సాయిశివరావు, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

గుప్పెడంత గుండెకు కామినేని రక్షణ



- ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్యాకేజి
- రూ.999కే గుండె వైద్య పరీక్షలు
- డాక్టర్ ఎంఆర్ఎం బాబు

నవతెలంగాణ-హయత్‌నగర్

గుప్పెడంత గుండెను కాపాడుకోవడం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యమని, అందుకే ఎప్పటికప్పుడు తగిన వైద్య పరీక్షలు చేయించుకుంటూ దాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రి కార్డియాలజీ విభాగాధిపతి, కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎంఆర్ఎం బాబు అన్నారు. సెప్టెంబర్ 29న ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా కామినేని ఆస్పత్రిలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 5వ తేదీ వరకు అమల్లో ఉండేలా ఒక ప్రత్యేక గుండె పరీక్షల ప్యాకేజిని ఆయన ఆవిష్కరించారు. దాంతో పాటు ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రి ప్రాంగణంలో సాధారణంగా రూ. 2,210 విలువ చేసే గుండె పరీక్షలను రూ.999కే అందిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ఈసీజీ, 2డి ఎకో వైద్యపరీక్షలతో పాటు కార్డియాలజిస్టు కన్సల్టేషన్ కూడా అందిస్తామన్నారు. ఒకవేళ అవసరం అనుకుంటే, కేవలం రూ.5000 తోనే కరోనరీ యాంజియోగ్రామ్ పరీక్ష కూడా చేస్తారని చెప్పారు. వైద్యుల సలహా మేరకు ఇతర వైద్య పరీక్షలన్నింటిపైనా 20 శాతం రాయితీ అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ సాగర్ భుయార్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ ఎ. రవికాంత్, కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ జి. శివప్రసాద్, కన్సల్టెంట్ కార్డియాలజిస్టులు డాక్టర్ శశిధర్ మడక తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు రుణాలు మాఫీ చేయని బీజేపీ'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతోనే దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ, కార్పొరేట్ పాలన చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి నాటకం ఆడుతున్నాయని విమర్శించారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయసాధనకు కృషి చేద్దాం



సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జి. రాములు

నవతెలంగాణ - మీర్‌పేట్

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర నాయకులు జి. రాములు అన్నారు. బాలాపూర్ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మీర్ పేట్ చౌరస్తాలో మంగళవారం సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదాన్ని, మతోన్మాద రాజకీయాలను సమర్థవంతంగా ఎదుర్కొన్న సమర్థవంతమైన నాయకుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. గత ఎన్నికల్లో దేశంలో బీజేపీ మతోన్మాద పార్టీలను కట్టడి చేసేందుకు ఇండియాకుటంలో ప్రధాన పాత్ర పోషించిన నాయకుడు సీతారాం ఏచూరి అని గుర్తుచేశారు. సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ సీపీఐ(ఎం) మండల కన్వీనర్ దాసరి బాబు, రాష్ట్ర వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు యాదగిరి చారి, బాలాపూర్ సీపీఐ మండల కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్టు అరవింద్ శర్మ, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, సీపీఐ(ఎం) మండల నాయకులు ధనుంజయ్, ప్రకాష్, బహుజన సంఘం రాజలింగం, మల్లికార్జున్, చంద్రయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మహిళలను వేధింపులకు గురిచేస్తే జైలుకే

- రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-హయత్‌నగర్

మహిళలను, యువతులను వేధింపులకు గురిచేసిన, వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించినా జైలుకే అని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు హెచ్చరించారు. ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో పోకిరీలకు మంగళవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజుల్లో 283 మంది పోకిరీలను రాచకొండ షీ టీం సిబ్బంది పెట్టుకున్నారని చెప్పారు.బాలికలను, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలన్నారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని వివరించారు. షీ టీమ్స్ రాచకొండ తమ పరిది ఏరియాలలో డెకాయ్ ఆపరేషన్స్ నిర్వహించి, గణేష్ మండపాల వద్ద, గణేష్ నిమజ్జనం చెరువుల వద్ద, రోడ్డు మీద వెళ్తున్నమహిళలను, ఆడపిల్లలను వేధిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్న 268 మంది పోకిరీలను అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసి, వారికి ఎల్బీనగర్ సీపీ క్యాంప్ కార్యాలయం (ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆఫీసు)లో, కౌన్సిలర్స్‌తో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్టు తెలిపారు. గత నెల -1 నుండి 30 వరకు 343 ఫిర్యాదులు అందినాయని, వాటిలో ఫోన్ల ద్వారా వేధించినవి-69 , సోషల్ మీడియా యాప్స్ ద్వారా - 91, నేరుగా-183.. వాటిలో క్రిమినల్ కేసులు-11 , పెట్టి కేసులు- 107 , 174 మందికి కౌన్సెలింగ్ ఇచ్చినట్టు విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ ఉషా విశ్వనాథ్ తెలిపారు. వాట్సప్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని 10 ప్రత్యేక బృందాలు నిర్విరామంగా విశ్రాంతి లేకుండా పని చేసి నిందితుని పట్టుకున్న వారిని అభినందించారు.

అవగాహన కార్యక్రమాలు :

గత నెల 1 నుండి 30 వరకు షీ టీమ్స్ రాచకొండ మొత్తం 98 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, దాదాపు 21840 మందికి మహిళా చట్టాలు, హక్కులు, నేరాలు, జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు.

మహిళలు వేధింపులకు గురైనప్పుడు వెంటనే షీ టీమ్స్‌ని,రాచకొండ వాట్సాప్ నెంబర్ 8712662111 ద్వారా లేదా ప్రాంత షీ టీమ్ అధికారుల నెంబర్లు భువనగిరి ఏరియా- 8712662598, చౌటుప్పల్ ఏరియా - 8712662599, ఇబ్రాహీం పట్నం ఏరియా - 8712662600, కుషాయిగూడ ఏరియా - 8712662601, ఎల్బీనగర్ ఏరియా -8712662602, మల్కాజిగిరి ఏరియా -8712662603, వనస్థలిపురం ఏరియా -8--o712662604లకు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్ఐ రాజు, షీ టీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో దంత వైద్య శిబిరం



నవతెలంగాణ-వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో 'స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం - ఆరోగ్య ఇండియా'లో భాగంగా తేజశ్రీ దంత వైద్యశాల వనస్థలిపురం ఆధ్వర్యంలో మంగళవారం దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ మాట్లాడుతూ దంతాల పరిశుభ్రత, దంత సమ స్యలకు చేపట్టవలసిన నివారణ పద్ధతులను వివ రించారు. చిన్న వయసులోనే పళ్ళు పుచ్చి పోవడానికి గల కారణాలు మనం తీసుకునే ఆహారం, జీవనశైలి దంతాలపై ఎటువంటి ప్రభావం చూపిస్తుందో చక్కగా వివరించారు. రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని, తీపి పదార్థాలను తక్కువగా తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరికీ ఉచిత దంత పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ జోన్ ఏ.జీ.ఎం. టి. సతీష్, కోఆర్డినేటర్ జితేందర్, ఆర్ఐ వెంకట్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మంగళ గౌరీ, డీన్ మహేష్, సి. బ్యాచ్ ఇంచార్జి రమేష్, పీఆర్ఓ మల్లేష్, వైద్య సిబ్బంది వీణ, మౌనిక పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న 18వ డివిజన్ సీపీఎస్ఆర్ టౌన్ షిప్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మంగళవారం కార్పొరేటర్ బండారు మనోహర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, నాయకులు తుమ్మల అప్పారావు, కాలనీ కమిటీ సభ్యులు సంజీవ రెడ్డి, సతీష్ రెడ్డి, రాంప్రసాద్, ఉమాకాంత్, నాగేంద్ర, విష్ణువర్ధన్ రెడ్డి, రాంబాబు, లోకేష్, శ్రీవారి తదితరులు పాల్గొన్నారు.

'డివిజన్‌లో సమస్యలు తలెత్తకుండా చూడాలి'



నవతెలంగాణ - చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గం సైదా బాద్ మండలం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలో సమస్యలు తలెత్తకుండా చూడాలని కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి కోరారు. సింగరేణి ఆఫీసర్స్ కాలనీలో బాక్స్ డ్రైన్ లోని సిల్ట్ మరియు సీసీ రోడ్డు మరమ్మత్తు పనులను మంగళవారం జోనల్ కమిషనర్ వెంకన్న నాయక్‌తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఎస్ ఎన్‌డీపీ అధికారులు, ఇంజనీరింగ్ డీఈ దేవేందర్, అన్సారీ, శానిటేషన్ వెంకట్ రాజు, జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ కమిటీ సభ్యులు సిఎస్ఎన్ రెడ్డి, కెఎస్ఆర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

'సత్యశోధక సమాజ్ 151వ వార్షికోత్సవం'



నవతెలంగాణ - వనస్థలిపురం

తెలంగాణ అధ్యయన వేదిక, ప్రగతిశీల మహిళా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సత్యశోధక సమాజ్ 151వ వార్షికోత్సవం సందర్భంగా వనస్థలిపురంలోని బీసీ బాలుర హాస్టల్‌లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు అనసూయ, తెలంగాణ అధ్యయన వేదిక కన్వీనర్ కట్ట భగవంత రెడ్డి, విశ్రాంత బీసీ సంక్షేమ ఉప కమిషనర్ బాలచందర్, తెలంగాణ రాష్ట్ర పెన్షనర్ల సంఘ రాష్ట్ర కార్యదర్శి బీ జె యం రెడ్డి లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్య శోధక సమాజ్ ఆశయాలను, జ్యోతిబాపూలే విద్యావ్యాప్తిపై, కుల నిర్మూలనకై చేసిన కృషిని వివరించారు. వెనుకబడిన దళిత విద్యార్థులకు కొంత మేరకైనా స్కాలర్ షిప్ లు, విద్యా సౌకర్యాలు, రిజర్వేషన్లు అందుతున్నాయి అంటే అది జ్యోతిబాపూలే, అంబేద్కర్, పెరియార్ రామస్వామి వంటి మహానుభావుల కృషి వల్లనే అని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం పాలకుల కుయుక్తులు, స్వార్థ రాజకీయాల వలన కుల నిర్మూలనకు బదులుగా కులాలు బలపడే విధంగా ప్రజలను విభజిస్తున్నారన్నారు. ప్రజలు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. అణగారిన ప్రజల విభజన, అనైక్యత వారిని బానిసత్వంలోకి నెట్టి వేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

నాగారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఏ.నాగమణి



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా ఏ.నాగమణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుట్ల చంద్రారెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ మేనేజర్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శన రఘు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి గొప్పది : ప్రిన్సిపాల్ సంగి రమేష్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

భారతీయ సంస్కృతి మహోన్నతమైనదని, భిన్నత్వంలో ఏకత్వంతో భారతదేశం విరాజిల్లుతోందని ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్ అన్నారు. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ కళా ఉత్సవంలో భాగంగా హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు, విద్యార్థులు సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. ఈశాన్య రాష్ట్రాలైన ఎనిమిది రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలను వారి ఆహార, ఆహార్యాలను, నృత్య ప్రదర్శనలను విద్యార్థులు ఆలకించి ఎంతో సంతోషంగా వివిధ స్టాళ్లను సందర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి.ఎస్ జగన్, అధ్యాపకులు వెంకటరెడ్డి, హరిత, శైలజ, స్వాతి, లలిత, గుణకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బొంతు రామ్మోహన్‌కు పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి బొంతు కమలమ్మ మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, మహమూద్ అలీ, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్‌లు మంగళవారం చర్లపల్లిలోని బొంతు రామ్మోహన్ వాసానికి వెళ్లి కమలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వర్, కాసం మహిపాల్, శివ గౌడ్, చక్రపాణి గౌడ్ ,రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నరేందర్, నిసార్ అహ్మద్ గోరి పాల్గొన్నారు.

నైతిక విలువలు పాటిస్తేనే గౌరవం



- టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు
- ఉమ్మడి శామీర్‌పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ సమావేశం
- ఇండ్ల పట్టాల దరఖాస్తులు జిల్లా అధ్యక్షుడికి అందజేసిన భూపాల్

నవతెలంగాణ-శామీర్‌పేట

నైతిక విలువలు పాటించినప్పుడే సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు శామీర్‌పేట విలేకరులకు సూచించారు. మంగళవారం ఉమ్మడి శామీర్ పేట మండల మీడియా ప్రెస్‌క్లబ్ సమావేశం మండల కేంద్రంలోని ఓ రిసార్ట్స్‌లో అధ్యక్షుడు రాజిగాళ్ల భూపాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయమై పలు సూచనలు చేశారు. విలేకరుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే ధ్యేయమన్నారు. అనంతరం ఉమ్మడి శామీర్‌పేట మండల విలేకరుల ఇండ్ల పట్టాల దరఖాస్తులు శామీర్‌పేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆయనకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డి. కృష్ణ, ఉపాధ్యక్షులు బి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి సింగం పవన్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, కోశాధికారి క్యాతం రవి, వివిధ పత్రికల పాత్రికేయులు రమేష్, భుపేందర్, ప్రభాకర్, రవీందర్, శ్రవణ్, మధు, కార్తీక్, శ్రీహరి పాల్గొన్నారు.

చెత్త రహిత నగరాన్ని అభివృద్ధి చేసుకుందాం



- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌ను చెత్త రహిత నగరంగా అభివృద్ధి చేసుకుందామని, ఇందుకు ప్రజలందరూ సహకరించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాలనీ సభ్యులు, పారిశుద్ధ్య సిబ్బందితో కలిసి మొక్కలు నాటేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఈ సందర్భంగా ఇండ్లలోని చెత్తను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంటాయని, ప్రజలు చెత్తను స్వచ్ఛ ఆటో వారికి ఇవ్వాలని సూచించారు. అనంతరం పెంటారెడ్డి నగర్‌లో మురుగునీటి పారుదల, వీధి దీపాలు, చెట్ల కొమ్మలు కత్తిరింపు, రోడ్డుకు ప్యాచ్ వర్క్ పనులను సత్వరమే చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ అభిషేక్,హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజర్ కృష్ణమాచారి, ఏహెచ్ఓ రజిని, ఎస్ఎస్ ప్రభాకర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు , శేఖర్ , మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం : నిహారిక గౌడ్



- రూ. 5 లక్షలతో డ్రయినేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-జవహర్‌నగర్

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ అన్నారు. మంగళవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ ముత్తు స్వామి కాలనీలో ఓపెన్ నాలా నుండి చందర్ ఇంటి వరకు మున్సిపల్ సాధారణ నిధులు రూ.5లక్షలతో చేపట్టిన డ్రయినేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్‌ను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, బూడిద వెంకటేష్, బాషపల్లి రమేష్ చారీ, చంద్రశేఖర్, చెన్నా రెడ్డి, మహేందర్ యాదవ్, మంజుల కాలనీ వాసులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-కాప్రా

కాప్రా జీహెచ్ఎంసీ కార్యాలయంలో నరికేసిన చెట్ల కొమ్మలను తొలగించ డంలో అధికారులు విఫలం అవుతున్నారు. గత కొన్ని రోజులుగా కొమ్మలు అలాగే ఉండడంతో దుర్వాసన, దోమల బెడద పెరుగుతుందని కార్యాలయాని కి వచ్చి పోయే ప్రజలు వాపోతున్నారు. కార్యాలయంలోని పరిసరాలు సైతం చెత్తా చెదారంతో నిండిపోతే బయట పరిసరాలు ఎలా శుభ్రం చేస్తారని అధికా రులను నిలదీస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

చికెన్ గున్యా నివారణకు స్పెషల్ డ్రైవ్

- కమిషనర్ ఆమ్రపాలి కాట



నవతెలంగాణ-సిటీబ్యూరో

చికెన్ గున్యా కేసుల నివారణకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి, యాంటీ లార్వా ఆపరేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 3 నుంచి నిర్వహించే స్పెషల్ డ్రైవ్‌లో చికెన్ గున్యా కేసు నమోదైన ఇల్లు చుట్టుపక్కల 50 నుండి వంద ఇండ్ల వరకు సర్వే చేసి దోమల ఉత్పత్తి జరిగే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నీరు నిల్వ ఉన్నట్లయితే యాంటీ లార్వల్ ఆపరేషన్, ఫాగింగ్ చేయాలని సూచించారు. తాళం వేసిన ఇండ్లు, భవన నిర్మాణ స్థలాలు, ఫంక్షన్ హాల్స్, ఓపెన్ ప్లాట్స్ ఏరియాలను సందర్శించి రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో చికెన్ గున్యా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. నీటి నిల్వ గల తొట్లు, డ్రమ్ములు, కూలర్లలో నీటిని తొలగించి శుభ్రం చేయాలని, అదేవిధంగా టైర్లు, ఖాళీ కొబ్బరి బోండాలను తొలగించాలని, చిన్న చిన్న నీటి గుంతలను పూడ్చాలని, నీటి నిల్వ గల మురికి నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, ఫ్రెష్ వాటర్ లో గంబూషియా చేపలు వదలాలని కమిషనర్ సూచించారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్స్, జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుని ప్రయివేట్ హాస్పిటళ్లలో నమోదైన చికెన్ గున్యా కేసులకు టెస్టులు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రయివేట్ హాస్పిటల్ నుంచి వచ్చే రోజువారీ కేసుల వివరాలు చీఫ్ ఎండమాలజిస్ట్ ఆఫీస్ కు పంపినట్లయితే వెంటనే యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్, పైరత్రం స్ప్రేలు చేసి చికెన్ గున్యా కేసులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అపార్ట్ మెంట్స్, సెల్లార్లలో యాంటీ లార్వా ఆపరేషన్లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో చికెన్ గున్యాకు సంబంధించిన రోగి వివరాలు, అడ్రస్ తో సహా విధిగా నమోదు చేయాలని తెలిపారు. క్షేత్ర పరిధిలో చికెన్ గున్యా ను నియంత్రించేలా ఎంటమాలజీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా అధికారులు సమన్వయంతో పనిచేసి నగరంలో చికెన్ గున్యా నివారణకు బాధ్యతగా పనిచేయాలని తెలిపారు.

4న శామిర్‌పేట ఐటీఐ కాలేజీలో జాబ్‌మేళా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ నెల 4వ తేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శామిర్‌పేట ఐటీఐ కాలేజీలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక తెలిపారు. ఈ జాబ్ మేళాలో క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ్ కంపెనీ పాల్గొననున్నట్టు తెలిపారు. ట్రైనీ కేంద్ర మేనేజర్ (ఫీల్డ్ ఎగ్జిక్యూటీవ్) (మేల్, ఫీమేల్) పోస్టులకు పది, ఇంటర్, ఏదైనా డిగ్రీ అర్హత గల వారు అర్హులు అని తెలిపారు. అర్హత గల యువతీ యువకులు www.nic.gov.in portal లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. కంపెనీకి చెందిన హెచ్‌ఆర్ ప్రతినిధులతో ఇంటర్వ్యూ ఉంటుందనీ, ఎంపికైన వారికి నెలకు రూ.15వేల జీతం ఉంటుందని తెలిపారు. మిగతా వివరాలకు 9866465024, 7386809422 నెంబర్లను సంప్రదించవచ్చు అని కోరారు.

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కుత్బుల్లాపూర్ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ నాగేందర్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక బతుకమ్మ వేడుకలో అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొని తీరొక్క రంగు పూలతో (9 రకాల పూలు) బతుకమ్మ పేర్చి, పూజించి ఆటా పాటలతో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఉపేందర్, పరశురాం, ఉపేందర్, సునీత, భవానీ, రజిత, విజయ లలిత, మానస, అనీలా, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వదలొద్దు

- ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులు
- పరిశ్రమలలో తనిఖీలు నిర్వహిస్తాం



నవతెలంగాణ-ఉప్పల్

పరిశ్రమల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఉప కమిషనర్ ఆంజనేయులు అన్నారు. నాచారం పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల నుండి వెలువడే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో విడుదల చేయడంతో హెచ్‌ఎంటీ చెరువు, నల్ల చెరువులలో తనిఖీలు చేయాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఉప కమిషనర్ ఆంజనేయులు, కాప్రా ఉప కమిషనర్ జగన్, టీజీఐఐసీ కమిషనర్ ప్రభాకర్, వాటర్ బోర్డు జీఎం సంతోష్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. హెచ్‌ఎంటీ చెరువు, నల్లచెరువు సరస్సుల్లో పారిశ్రామిక వ్యర్థాలను ధృవీకరించడానికి బృందం రసాయన కూర్పును తనిఖీ చేసింది. కాలుష్యానికి కారణమయ్యే భూగర్భ నెట్‌వర్క్‌ని ఉపయోగించి శుద్ధి చేయని, వ్యర్థాలను విడుదల చేయవద్దని హెచ్చరిస్తూ 40 పరిశ్రమలకు నోటీసులు జారీ చేసినట్టు టీజీఐఐసీ, కమిషనర్ తెలిపారు. వ్యర్థాలను విడుదల చేసే పరిశ్రమలను గుర్తించి మూసిసేస్తామని హెచ్చరించామని చెప్పారు. మ్యాన్‌హోల్స్‌లో వ్యర్థాలను డంపింగ్ చేసినట్టు తెలిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

ఓలా, ఊబర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి అసోసియేషన్ సభ్యులు వినతి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఓలా, ఊబర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతు ఓలా, ఊబర్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కర్ణాటక నుండి వచ్చిన కార్లు హైదరాబాదు నగరంలో నడవడం ద్వారా స్థానికులకు ట్రిప్స్ దొరకడం లేదని, కంపెనీలు కూడా ట్రిప్స్ తగ్గించాయని ఎమ్మెల్యేకు తెలిపారు. కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్ డా. ఇలాంబరి ఐఏఎస్ తో మాట్లాడి సమస్యను వివరించగా సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేష్ కుమార్, నరేందర్, వీరేష్, డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

కోనేరు స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ ఆఫీసులో ఫిర్యాదు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు గ్రామ దుర్గామాత కోనేరు (హరింత బొంద) స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హరింత బొంద స్థలాన్ని గ్రామస్తులు చాలా ఏండ్లుగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. కాగా ఆ స్థలంపై కన్నేసిన కొంతమంది అక్రమార్కులు తప్పుడు పేర్లతో పాత తేదీల్లో నకిలీ పత్రాలు సృష్టించి నిర్మాణాలు చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు గ్రామకంఠం గ్రామ కోనేరు (హరింత బొంద) కబ్జా కాకుండా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. వారిలో గ్రామస్తులు ఆర్.మల్లారెడ్డి,ఎన్.నర్సింహ రెడ్డి,అశోక్ యాదవ్, బాలకృష్ణారెడ్డి, జీ.ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.

స్వచ్ఛతపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్
- తూంకుంట మున్సిపాలిటీలో 2కే రన్



నవతెలంగాణ-శామీర్‌పేట

స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. స్వచ్ఛతా హి సేవ-2024లో భాగంగా తూంకుంట పురపాలక సంఘంలో కమిషనర్ ఆధ్వర్యంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రాంగణం వద్ద నుంచి పల్లవి ప్రోగ్రెసివ్ స్కూల్ వరకు విద్యార్థులతో కలిసి అధ్యాపకులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో స్వచ్ఛదనంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. తూంకుంట పట్టణ ప్రజలందరూ మహాత్మ గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛతపై, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, డీఈ సునీత , ఆర్ఐ భాస్కర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రేణుక, మున్సిపల్ వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

- అధ్యక్షులుగా లయన్ గుంజ వెంకట్రావు,
- సెక్రటరీగా లయన్ జాజుల అంజయ్య



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

లైయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ నూతన కార్యవర్గం సోమవారం రాత్రి ఎన్నికైంది. వారితో నేరేడ్‌మెట్ ఆర్కె నగర్‌లోని హెలెన్ కెల్లర్స్‌లో హెలెన్ కెల్లర్ సంస్థ చైర్మెన్ లయన్ పటాన్ ఉమర్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ సురేష్ జజ్జాని, లయన్ మోహన్ దాస్ లియో, క్లబ్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రెసిడెంట్‌గా కాంట్రాక్టర్ (జీహెచ్ఎంసీ) లయన్ గుంజా వెంకట్రావు, సెక్రటరీగా జాజుల అంజయ్య, కోశాధికారిగా లయన్ భిక్షపతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి లయన్ డాక్టర్ ఆర్ముగం మాస్టర్ ఆఫ్ శర్మని, లయన్ ఎం. శశిధర్ రెడ్డి, ఈవెంట్ చైర్మన్ లయన్ రాజేంద్ర కుమార్, ఈవెంట్ అడ్వైజర్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి లియో క్లబ్, లయన్స్ క్లబ్ మెంబర్స్ రీజనల్ చైర్పర్సన్ లయన్ పి. ఉమా శంకర్ రెడ్డి, లయన్ మురళీకృష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జజ్జాని మాట్లాడుతూ 2024-25 లయనిస్టిక్ ఏడాదికి ఎన్నికైన నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. తమ డిస్ట్రిక్ట్ 320ఎ బుధవారం ఏవీ కాలేజీలో జరిగే సీనియర్ సిటిజెన్ మెగా మెడికల్ క్యాంపునకు సీనియర్ సిటిజన్స్ ఉదయం ఎనిమిది గంటలకు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. జనరల్ మెడిసిన్ ఈఎన్టి, స్పీచ్ అండ్ హియరింగ్, ఆర్థోపెటిక్, కంటికి సంబంధించిన డాక్టర్లు, హార్ట్‌కు సంబంధించిన డాక్టర్లు, బీపీ, షుగర్, ఫిజియోథెరపీ, వివిధ రకాల డాక్టర్ల సలహాలను పొందవచ్చని సూచించారు.

పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత











- కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు భీమిడీ జైపాల్ రెడ్డి
- సెయింట్ మేరీస్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రకృతిని, పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రత్యేకత అని తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడీ జైపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్ పరిధిలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగు రంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి ఆటపాటలతో కనువిందు చేశారు. అదేవిధంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన శాఖ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లాలోని పలు పాఠశాలల విద్యార్థులతో పాటు దేవరయాంజాల్ సెంట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ నీరజా మైఖెల్, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్ ప్రభుత్వ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను కేసీఆర్ రాష్ట్ర పండుగగా చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రభుత్వం కూడా బతుకమ్మకు పండుగకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు షైనజ్, అనసూయ, సత్యవతి ,ఉమా, శారద తదితరులున్నారు.

స్ఫూర్తి మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మల సందడి

రామంతాపూర్‌లోని స్ఫూర్తి మహిళ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలను మంగళవారం సందడిగా నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మెన్ రావర్తి సురేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణలో బతుకమ్మ ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. బతుకమ్మ పండుగ అంటే బతుకు నేర్పిన పండుగ అన్నారు. బతుకమ్మలను పూల పండగ అని కూడా అంటారు. ఈ కార్యక్రమంలో కళాశాల మహిళా అధ్యాపకులు పాల్గొన్నారు

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, అధ్యాపకులు ఒకరితో ఒకరు పోటీ పడుతూ అందమైన బతుకమ్మలను తయారు చేసారు. అధ్యాపకులు బతుకమ్మలతో పాటు, విద్యార్థులతో బతుకమ్మ పూల ప్రత్యేకతలను తెలియజేసే పోస్టర్స్ తయారు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా సంగి రమేశ్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రత్యేకంగా పూలను పూజించే సంప్రదాయం మన తెలంగాణ లోనే ఉందని, బతుకమ్మకు ఉపయోగించే పూలలో ఎన్నో ఔషధగుణాలున్నాయని, తెలంగాణ ఉద్యమ సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలంగాణీయులను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమానికి ఊతగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే కేపీ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా సంక్షేమం, అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను కలిసి పలు ఆహ్వాన పత్రికలు, వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా సంక్షేమం కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

వికలాంగులకు బస్ పాస్ కౌంటర్ ప్రారంభం



నవతెలంగాణ - కూకట్‌పల్లి

టీజీఎస్ ఆర్టీసీ డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ బస్సు ప్రాంగణంలో వికలాంగులకు బస్సు పాసు కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని సీపీఐ కార్యకర్తలు కోరారు. అందుకు కూకట్‌పల్లి డిపో డీఎం ఈ విషయంపై ఉన్నతాధికారులను సంప్రందించి వారి ఆదేశాల మేరకు మంగళవారం వికలాంగులకు బస్సుపాస్ కౌంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి బస్సుపాసును యం.శివకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి.కృష్ణ, యూనిట్ సెక్రటరీలు యం. డి. ఇక్బాల్, కె. మోనోచారి, యం. డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతనిచ్చేది.. సీఎం సహాయ నిధి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పేదలకు సీఎం సహాయనిధి ఆరోగ్య భద్రతను ఇస్తుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 125 - గాజులరామారం డివిజన్ కైసర్ నగర్, హెచ్ఏఎల్ కాలనీలకు చెందిన బుట్టి, సంపూర్ణల ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే సీంఎ సహాయ నిధి నుంచి బుట్టి తండ్రి జోషెఫ్ రూ.50,000 సంపూర్ణ భర్త పి. వెంకటేశ్వర రెడ్డి రూ.1,10,000/- లకు మంజూరు చేయించి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థిక సహాయం కోసం ఎదురుచూసే వారికి సీఎం సహాయనిధి ఎంతో భరోసానిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్‌లో శరన్నవరాత్రి వేడుకలు



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఎస్ఎస్‌డీ గ్రామర్ హైస్కూల్లో శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నవరాత్రుల ప్రాముఖ్యతను, బతకమ్మ యొక్క విశిష్టతను వారి నృత్య గాన రూపంలో వివరించారు. జానపద కళలకు పెద్దపీట వేయాలనే ఉద్దేశ్యంతో, బతుకమ్మ విశిష్టతను బుర్రకథ రూపంలో తెలియజేస్తూ అలరించారు. మహిషాసురుని మర్దని చెడు మీద విజయం సాధించిన విజయానికి గుర్తుగా, నాటక రూపంలో ప్రదర్శించిన తీరు చూపరులను ఆకట్టుకుంది. కోలాటంతో వివిధ రకాల నృత్యాలతో వైభవంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులను స్కూల్ డైరెక్టర్ సురభి రవీందర్ రావు, ఆయన సతీమణి దుర్గావాణి, చైర్మెన్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ తేజస్విని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ, ఇన్‌చార్జి, స్టాఫ్, పేరెంట్స్ పాల్గొన్నారు.

'ఎంఎల్ఆర్ఐటీ'లో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని ఎంఎల్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలేజీ కేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యమంలో భాగంగా బతుకమ్మ, దాండియా, గర్బా లాంటి సంప్రదాయ ఉత్సవాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా కాలేజీ కోశాధికారి మర్రి మమతారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతీ ఏటా సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ, దాండియా వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భావి తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు అందించడం, విద్యార్థులను ప్రోత్సహించాలని లాంటి కార్యక్రమాలను రూపొందించి ఉత్సాహ భరితమైన వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. కాలేజీ ఫౌండర్ సెక్రెటరీ, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కళాశాల సిబ్బందిని అభినందించారు. తమ కాలేజీ మైదానంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవం ప్రధాన ఆకర్షణగా నిలిచిందని తెలిపారు. విద్యార్థులుఉపాధ్యాయులతో కలసి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ పలు బతుకమ్మ ఆట పాటలతో కళాశాల ప్రాంగణం మారు మోగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ విద్యా సంస్థల కోశాధికారి మర్రి మమతారెడ్డి, డైరెక్టర్ శ్రేయారెడ్డి, చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు, డీన్ డాక్టర్ రాధికాదేవి, కేం క్లబ్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ సందీప్, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

3 నుంచి 12 వరకు 'డోలా రే డోలా'



నవతెలంగాణ-సిటీబ్యూరో

సంధ్య కన్వెన్షన్ సెంటర్, ముప్పా ప్రాజెక్ట్స్, కోకా-కోలాలతో కలిసి, హైదరాబాద్‌లో అత్యంత ఉత్సాహంగా ఎదురు చూస్తున్న నవరాత్రి వేడుకైన "డోలా రే డోలా"ను ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించనున్నారు. మంగళవారం ఈవెంట్ అధికారిక పోస్టర్‌ను సంధ్య కన్వెన్షన్‌లో ముప్పా ప్రాజెక్ట్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కోడటి రాజశేఖర్, సేల్స్, మార్కెటింగ్ హెడ్ కకర్ల సతీష్, కుంకుమ ఈవెంట్స్ మేనేజింగ్ పార్ట్నర్ శ్రీకాంత్ నాథాని, డీజే ఖోజా చౌదరి, డీజే కిమ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోడటి రాజశేఖర్ మాట్లాడుతూ "ఈ ఈవెంట్ దాండియా, గార్బా సంప్రదాయాలను కలిగిన నత్యాలతో, అదే సమయంలో తెలంగాణ ప్రత్యేక పండుగ బతుకమ్మ ఉత్సవాన్ని కూడా ప్రదర్శిస్తుంది. పుష్పాల అమరికలు, సంగీతం, నత్యం, షాపింగ్, ఇంకా గొప్ప వారసత్వ సంప్రదాయాన్ని కలిపి జరుపుకోవడానికి కుటుంబాలు, కమ్యూనిటీలను ఆహ్వానిస్తున్నాం. టిక్కెట్ల ధర రూ.299 నుంచి ప్రారంభమవుతుంది. ముంబై నుంచి వచ్చిన ప్రముఖ డీజే ఆర్టిస్టులు ప్రతిరోజూ ప్రదర్శనలు ఇస్తారు" అని తెలిపారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలి

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి



నవతెలంగాణ - కూకట్‌పల్లి:

కేపీహెచ్‌బీ : కంటోన్మెంట్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అన్ని డివిజన్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి సమస్యల పరిష్కారానికి సంబంధించి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటాను కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి, జేఎన్టీయూ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఇబ్బందులను దూరం చేసేందుకు, సత్వరం ప్రాజెక్ట్ విభాగం ఆధ్వర్యంలో అండర్ పాస్ నిర్మాణ పనులు చేపట్టాలని, వసంతనగర్ నుంచి గోకుల్ మీదుగా హైటెక్ సిటీకి వెళ్లేదారిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, మూసపేట ఆంజనేయనగర్ నుంచి కైత్లాపూర్ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, గత ప్రభుత్వ హయాంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో చాలావరకు ట్రాఫిక్ సమస్యలు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగతా చోట్ల కూడా పనులకు గత ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, వాటికి కూడా ప్రాముఖ్యతను ఇచ్చి పనులు పూర్తి చేయాలని, జేఎన్టీయూ, గోద్రేజ్ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్య విపరీతంగా నెలకొందని ఈ రెండు చోట్ల గత ప్రభుత్వం ఆమోదం తెలిపిన పనులకు నిధుల మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని అసలే వర్షాకాలం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సనత్ నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ పనులు త్వరగా మొదలు పెట్టాలని, రైల్వే అండర్ పాస్ పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలని తెలిపారు. బాలానగర్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టాలని, బాలాజీనగర్ నగర్ డివిజన్ లో అనేక చోట్ల స్ట్రంవాటర్ స్టాగ్నేషన్ పాయింట్స్ వర్క్ స్టార్ట్ చేసి పెండింగ్ పెట్టారు కాబట్టి వాటిని పూర్తి చేయాలని కోరారు. అల్లాపూర్ డివిజన్ లో పెండింగ్ సమస్యలు గత ప్రభుత్వం లో మంజూరైన పనులు ఇంకా మొదలు కాకపోవడంపై దృష్టి పెట్టాలన్నారు. పేదల బస్తీలో ఇంటినెంబర్స్ కేటాయింపు చేయాలని, ఓల్డ్ బోయినపల్లిలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

మూసాపేట మెయిన్ రోడ్డు నుంచి సర్కిల్ కార్యాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సగం పూర్తి చేసి మిగతాది పెండింగ్ ఉంచారని వాటిని పూర్తి చేయాలని కార్పొరేటర్లతో కలిసి వినతి అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ల వారీగా కార్పొరేటర్ల తో మాట్లాడిన కమిషనర్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంట్రాక్టర్స్ కు డిసెంబర్ వరకు పేమెంట్స్ పూర్తి అయ్యాయని, డివిజన్లలో జరిగే పనుల నాణ్యత విషయమై కార్పొరేటర్స్ దృష్టి పెట్టాలని కమిషనర్ ఆమ్రపాలి సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, సతీష్ గౌడ్, రవీందర్ రెడ్డి, సబిహా గౌసుద్దీన్, మాధవరం రోజా దేవి, పి.శిరీషా, మహేశ్వరీ శ్రీహరి, మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ పాల్గున్నారు.

బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక



- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలుగు మహిళల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని శ్రీ.ఎస్.పి. ఆర్.గ్లోబల్ పాఠశాల చైర్మెన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ చిత్తారమ్మదేవి నగర్‌లోని శ్రీ.ఎస్.పి.ఆర్ గ్లోబల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. మహిళలు, యువతులు, చిన్నారులు తొమ్మిది రోజులపాటు ఎంతో సంబరంగా జరుపుకునే వేడుకల్లో ఒకటి బతుకమ్మ అన్నారు. విద్యార్థులకు ప్రతి పండుగ విశిష్టత తెలియజేసేలా పలు కార్యక్రమాలు నిర్వహిసునట్టు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం

- కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్



నవతెలంగాణ - కూకట్‌పల్లి

కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం కావడం ఆనందరంగా ఉందని కాంగ్రెస్ కూకట్‌పల్లిస్త ఇన్‌చార్జి బండరి రమేష్ అన్నారు. ప్రజలకు బతుకమ్మ శరన్నవరాత్రి, దసరా పండుగ శుభాకాంక్షలను తెలిపారు. రాష్ట్రంలోనే పెద్ద పండుగ అయిన బతుకమ్మ దసరా ఉత్సవాలు మొదటిగా మన కూకట్‌పల్లిలో ప్రారంభం కావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర మొత్తంలో కూకట్‌పల్లిలోనే అత్యంత గొప్పగా బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించడంలో మహిళలు ముందుంటారన్నారు. పండగ ఉత్సవాలకు ఎలాంటి లోటు లేకుండా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన మున్సిపల్ సిబ్బందిని అభినందించారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే సమయంలో ఈ పది రోజులు పాటు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

'లక్ష్యం ద స్కూల్'లో దసరా నవరాత్రి వేడుకలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సూరారం 'లక్ష్యం ద స్కూల్' లో మంగళవారం దసరా నవరాత్రి వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు నవదుర్గ రూపాలలో అమ్మవారి వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనుపమ మాట్లాడుతూ..భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు పండుగల ఆవిష్కతను విద్యార్థులకు తెలియజేయడం అత్యంత ప్రాముఖ్యమని, ప్రతి భారతీయ వేడుకలను విద్యార్థులకు తెలిపే విధంగా పాఠశాలలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యతలో రాజీపడకుండా పనులు పూర్తి చేయాలి

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ - కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలనీ ఫేజ్-1లో రూ.16లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను నాణ్యతో చేయాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ రోడ్డు నిర్మాణ పనులను, నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి, వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్ రెడ్డి, బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, కుమారచారి, రఘు, కె.వెంకటేశ్వర్లు, మస్తాన్ వాలి, సంతోష్ బిరాదర్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

కేఎం ప్రతాప్‌ను కలిసిన సంక్షేమ సంఘం సభ్యులు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

130 సుభాష్ డివిజన్ పరిధిలోని భాగ్యలక్ష్మి కాలనీలో జరిగిన సంక్షేమ సంఘం ఎన్నికలలో ఎస్.విజయసాగర్ రెడ్డి మూడోసారి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. సంక్షేమ సంఘం వారు శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ అధ్యక్షునిగా బి.యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నందమ్ గౌడ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ గ్రామంలోని, సిపిఆర్ కాలనీలో రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేఎం ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ నూతనంగా ఎన్నికైన సంక్షేమ సంఘం వారిని, శ్రీ సాయిబాబా దేవాలయ కమిటీ వారిని అభినందించారు. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, కార్యవర్గ సభ్యులు వి. హరిబాబు, జి.ఎస్. రాజు,ఎస్ కే వి. రాజు, సుందరయ్య,శంకర్ చారి, వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ -దుండిగల్

తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మైసమ్మ గూడ లోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా వర్ధమాన జానపద గాయని నటి ఉషారాణి హాజరై పలు జానపద గీతాలతో యువతను ఉర్రూతలుగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి విభిన్నమైన పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థులు బతుకమ్మ పండుగ విశిష్టతను తెలిపారు. అందులో వాడే పూల ఉపయోగలను నాటక రూపంలో తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలోని ప్రతీ విభాగం వారు బతుకమ్మ ను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు దాండియా నృత్యం తో అలరించారు. బతుకమ్మను అందంగా పేర్చిన విభాగానికి బహుమతులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి దంపతులు, కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి దంపతులు, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. లోకనాథం, ఎస్ఏసి డీన్ వెంకట్రావు, ఎస్ఏసి కన్వీనర్ శైలజ రెడ్డి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోని పాఠశాలలో బతుకమ్మ సంబురాలు



నవతెలంగాణ-దుండిగల్

తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయ పండుగ బతుకమ్మ, దసరా పండుగను పురస్కరించుకొని సెయింట్ ఆంథోని, సుచిత్ర, కొంపల్లి బ్రాంచీలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి దుర్గామాత దేవతల రూపంలో విభిన్నమైన పూలతో బతుకమ్మను పేర్చి విద్యార్థులు బతుకమ్మ పండుగ విశిష్ట తని అందులో వాడే పూల యొక్క ఉపయోగలను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు దాండియా నృత్యంతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నరిశెట్టి సుందర్ రాజు, ప్రిన్సిపాల్ నరిశెట్టి సరిత, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ మోడల్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

గ్రీన్ హిల్స్ సీపీఎస్ మోడల్ స్కూల్‌లో మంగళవారం ముందస్తు బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మను ఒకచోట చేర్చి పాఠశాలలో విద్యార్థులు, మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఏ.వీరన్న , కరస్పాండెంట్ నీరజ మాట్లాడుతూ..తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని, విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి , సంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు , మహిళా ఉపాధ్యాయురాలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సూరారం దీక్ష పాఠశాలలో..



సూరారం దీక్ష స్కూల్ లో దసరా ఉత్సాహలో భాగంగా మంగళవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలతో, ఆటపాటలతో సందడి చేశారు. మన సంస్కృతి , సంప్రదాయాలను గుర్తు చేసుకుంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ శివయ్య పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అన్నారు. దసరా, బతుకమ్మల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వీరేశం , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో బతుకమ్మ సంబరాలకు స్థల పరిశీలన



నవతెలంగాణ - బాలానగర్

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలో బతుకమ్మ పండుగ సంబరాల జరిగే ప్రదేశాన్ని మంగళవారం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గత 18 ఏండ్ల నుండి ప్రతి ఏటా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆట పాటలతో అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న తెలంగాణ పూల పండుగ బతుకమ్మ కార్యక్రమాన్ని నేడు సాయంత్రం స్థానిక బాలానగర్ దుర్గామాత గుడి ఎదురుగా ఉన్న రోడ్డు వద్ద ఆడపడుచులందరూ బతుకమ్మలతో చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లు హాజరు కానున్నారు. కావున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానికులు, కాలనీ, బస్తీల అసోసియేషన్ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

సురారం " నాలెడ్జ్ ఐకాన్ స్కూల్ " లో ముందస్తు బతుకమ్మ పండగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ వేషభూషణాలతో పండుగలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అమ్మవారికి అర్చనలు చేయడం ద్వారా పండుగ ప్రారంభమైంది. బతుకమ్మ ఉత్సవానికి సంబంధించిన పాటలు, నృత్యాలు, స్కిట్‌లు విద్యార్థులు ప్రదర్శించడంతో పండుగ జోష్ పెరిగింది. విద్యార్థులు తెలంగాణ జానపద సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ బతుకమ్మ ప్రాముఖ్యతను అద్భుతంగా చాటారు. పండుగ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులచే అలంకరించిన స్కూల్ ఆవరణ కళాత్మకంగా కనిపించింది. స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై. రాజేశ్ కుమార్ మాట్లాడుతూ, ఇటువంటి పండుగలు విద్యార్థుల్లో సంస్కృతి పట్ల అవగాహన పెంచేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నా రు. ప్రిన్సిపాల్ ఎం. అరుణ కూడా బతుకమ్మ పండగ ప్రాధాన్యతను వివరించారు.

రేపటి నుంచి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని మహంకాళి ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గురువారం నుంచి 12వ తేదీ వరకు ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. గురువారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజ ఉంటుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు,వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని చెప్పారు. 12వ తేదీ వరకు ప్రతిరోజూ అమ్మవారిని వివిధ అలంకరణతో ముస్తాబు చేస్తామని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

బీఆర్ఎస్ నాయకులను తక్షణమే అరెస్ట్ చేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అసభ్యకరంగా సమాజం తలదించుకునేలా ట్రోల్ చేయడం పట్ల యావత్ బీసీ సమాజమంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి కొండే సురేఖ వెళ్లినప్పుడు మెదక్ ఎంపీ రఘునాథన్ బహుకరించిన నూలుమాలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. మంత్రి కొండా సురేఖకు జరిగిన అవమానం యావత్ బీసీ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని అన్నారు.

'డబుల్' ఇండ్ల వద్ద స్థానికుల ఆందోళన

- మూసి బాధితులకు కార్ఖానాలో ఖాళీగా ఉన్న ఇండ్లు ఇస్తున్నారన్న సమాచారంతో ధర్నా
- స్థానికులకే ఇవ్వాలని డిమాండ్



నవతెలంగాణ-కంటోన్మెంట్

మూసీ నిర్వాసితులకు కార్ఖానాలో ఖాళీగా ఉన్న రెండు పడక గదుల ఇండ్లను అప్పగిస్తున్నారన్న సమాచారంతో మడ్ ఫోర్ట్ ఇండ్ల సముదాయం వద్ద మంగళవారం స్థానికులు ఆందోళనకు దిగారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. స్థానికంగా ఉన్న లబ్ధిదారులకు రెండు పడక గదులు కేటాయించకుండా మూసీ నిర్వాసితులకు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం రెవెన్యూ అధికారులు మూసీ నిర్వాసితుల కోసం ఇండ్లను సర్వే చేసి వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. ఇప్పటికే మూడేండ్లు గడుస్తున్నా స్థానికంగా ఉన్న తమకు ఇండ్లు కేటాయించలేదని, బయట వ్యక్తులకు ఇల్లు కేటాయిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ధర్నాకు కూర్చున్న స్థానిక ప్రజలకు పలు పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. గత ప్రభుత్వ మాదిరిగా అవకతవకలు జరగకుండా స్థానికులకే ఇండ్లను కేటాయించాలని కోరారు. స్థానికుల ధర్నా విషయం తెలిసిన వెంటనే కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి అధికారులతో మాట్లాడి సముదాయించారు. స్థానిక ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి రెవెన్యూ అధికారులు ఎవరు వచ్చారని ఆరా తీసి వారు రాలేదని స్థానికులకు చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. స్థానిక మాజీ బోర్డు సభ్యురాలు అనిత ప్రభాకర్‌కు వెంటనే స్థానికుల లిస్టు తనకు ఇవ్వాలని వీరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.. బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత బాధితుల పక్షాన నిలిచి ధర్నాలో పాల్గొని వారికి న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ మేళా



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీ సేందుకు జిల్లా స్థాయి సైన్స్ మేళా ఎంతో ఉపయోగ పడుతుందని యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఐఏఎస్ అన్నారు. ఈ మేళాకు జిల్లా నుంచి వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు 15 సృజనాత్మకమైన నమునాలను ప్రదర్శించారు. దీనికి జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా అధికారి ఎస్.సుధాకర్ రావ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైన్స్ మేళాలో ప్రదర్శించిన నమునాలను చూసి విద్యార్థులను వాసం వెంకటేశ్వర్లు అభినందించారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కుల్సుంపూరా విద్యార్థి అబ్దుల్ ఆయాన్ ఆవిష్కరణ పేరు స్మార్ట్ ఫెస్టిసైడ్ స్ప్రేయర్, రెండో స్థానం సిస్టర్ నివేదిత హై స్కూల్ అమీర్‌పేట్ విద్యార్థిని శ్రాగ్వి ఆవిష్కరణ పేరు స్మార్ట్‌బెల్ట్.. ఒకటి, రెండో స్థానంలో నిలిచారు. మొదటి స్థానం విద్యార్థి అబ్దుల్ ఆయాన్ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని డీఎస్‌వో ధర్మేందర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్‌టీఈపీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) కె. వేణుగోపాల్ రావు, యువజన అవార్డీలు సుధ రాణి, మహేష్, వెంకటేష్ గౌడ్ కోచ్స్, సిబ్బంది పాల్గొన్నారు.



ఉద్యోగులు పదవీ విరమణ

- ఘనంగా సత్కరించిన అధికారులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. బోర్డు పరిధిలోని ఓ అండ్ ఎం డివిజన్ - 5, డివిజన్- 7, డివిజన్ -13 లో వివిధ స్థాయుల్లో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. మంగళవారం ఖైరతాబాద్‌లోని బోర్డు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈడీ మయాంక్ మిట్టల్, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాలు చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ జీఎం సరస్వతితో పాటు పలువురు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను పెంచాలి



- దక్షిణ మధ్య రైల్వే జీఎంకు సీపీఐ(ఎం) విన్నపం

నవతెలంగాణ-ఓయూ

నగరంలో ఎంఎంటీఎస్ రైళ్ల సంఖ్యను పెంచాలని దక్షిణ మధ్య రైల్వే జీఎంను సీపీఐ(ఎం) సికింద్రాబాద్ కార్యదర్శి ఎం అజయ్ బాబు కోరారు. మంగళవారం సికింద్రాబాద్, సీతాఫల్మండి స్టేషన్‌లో సీపీఐ(ఎం) నాయకులు కరపత్రాలు పంచుతూ సంతకాలను సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పేద, సామాన్య జనం అతి చౌకగా ప్రయాణించే ఎంఎం టీఎస్ లోకల్ రైళ్లను ప్రభుత్వాలు రోజురోజుకు ప్రజలకు దూరం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎం.ఎం. టీ.ఎస్. మొదటి దశలో వేసిన రూట్లలో జనం పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తున్నారని... రెండో దశ అరుట్లలో ప్రాజెక్టు గత ఏడాది పూర్తయిందని రెండో దశలో నిర్మించిన రూట్లో నేటికీ రైళ్ళను ఏర్పాటు చేయలేదని తెలిపారు. ఇచ్చిన కొద్ది రైళ్లను కూడా సమయం ప్రకారం నడపట్లేదన్నారు. ఎంఎంటీఎస్ రైళ్లకు రూట్ క్లియరెన్స్ ఇవ్వకుండా గంటల ఆలస్యంగా నడుపుతున్నారని... మరమ్మతుల పేరుతో నిత్యం రైళ్లను రద్దు చేస్తున్నారని తెలిపారు. దీని కారణంగా ఎంఎంటీఎస్ రైళ్లపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతున్నదని, రెండవ దశలో నిర్మించిన రూట్లలో తక్షణమే కొత్త రైళ్లను వేయాలని, ఎంఎంటీఎస్‌ను రెగ్యులర్‌గా నడపాలని, సమయపాలన పాటించాలని రైల్వే శాఖను, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్ నాయకులు ఆరు మల్లేష్, నరసింహ, ఫాతిమా పాల్గొన్నారు.

ఓయూలో హాస్టల్ కోసం దరఖాస్తు చేసుకోండి

- ఓయూ చీఫ్ వార్డెన్ డా.కొర్రెముల శ్రీనివాస్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీ మొదటి సంవత్సరం కాలేజీలో జాయిన్ అయిన విద్యార్థులు హాస్టల్ అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఓయూ చీఫ్ వార్డెన్ డా.కొర్రెముల శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. అక్టోబర్ 10 లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నోటిఫికేషన్‌లో పూర్తి వివరాలను విద్యార్థుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు పంపిస్తామన్నారు.

ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-ఓయూ

చిలకల గూడలోని దూద్ బావి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రెసిడెంట్ బాలకోటి రెడ్డి, ప్రదీప్ నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు మల్లికార్జున్ పాల్గొన్నారు.

సంస్కృత అకాడమీని సందర్శించిన మూల్యాంకన సమితి



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన సంస్కృత అకాడమీని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన మూల్యాంకనసమితి (పీర్ కమిటీ) మంగళవారం సందర్శించింది. సంస్కృత భాషా పరివ్యాప్తికి నిరంతరం శ్రమిస్తున్న సంస్కృత అకాడమీ కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయ ఆర్థికసహాయంతో నడుస్తున్నది. ఆచార్య కే నీలకంఠం నిర్దేశకత్వంలో సంస్కృత భాషాభివృద్ధికై, సంస్కృత గ్రంథముద్రణకు చేస్తున్న కృషి అనుపమానమైందని, నాలుగేండ్ల కాలంలో 75 పైగా పుస్తకాలను ముద్రించిన కృషి అత్యంత ప్రశంసనీయమైందని పీర్ కమిటి సభ్యులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో సీనియర్ ప్రొఫెసర్ సత్యనారాయణ ఆచార్య నాయకత్వంలో వచ్చిన ముగ్గురు కమిటీ సభ్యులలో ఢిల్లీలోని కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ దేవానంద శుక్లా, జామై మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయానికి చెందిన సంస్కృత ప్రొఫెసర్ జయప్రకాశ్ నారాయణ్ ఉన్నారు. ఆయా శాస్త్రాలలో నిష్ణాతులైన ఈ ముగ్గురు ఆచార్యుల బృందం సంస్కృత అకాడమీ సభ్యులనే కాకుండా ఇక్కడికి వస్తున్న అనేక సంస్కృతాభిమానులను కూడా కలిసి సంస్కృత అభివృద్ధికి అకాడమీ చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అకాడమీ మేనేజ్ మెంట్ కమిటి సభ్యులు ఆచార్య శశిరేఖ, ఆచార్య విద్యానంద ఆర్య ఇత్యాదులతో కూడా మాట్లాడి, ఆ తర్వాత పరిశోధక విద్యార్థులను కలిసి అనేక విషయాలు చర్చించారు. చివరగా సాయంత్రం ముగింపు సమావేశంలో పరిశోధనా రంగంలో, వివిధ శాస్త్రాలపై సెమినార్ల నిర్వహించుటలో, వివిధ కార్యక్రమాల రూపకల్పనలో అకాడమీ చేస్తున్న కృషి అతుల్యమని అకాడ మీకి ఉన్నతమైన స్థానం కల్పించడానికి కృషి చేస్తామని, అకాడమే స్వయంగా సంపూర్ణమైన అర్హత కలిగి ఉన్నదని కమిటీ అధ్యక్షులు ప్రొఫెసర్ సత్యనారాయణ తెలిపారు. ఈ విధంగా మూల్యాంకనం కోసం పీర్ కమిటీని పంపించిన కేంద్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య శ్రీనివాస వర్ఖేడికి, విశ్వవిద్యాలయ మూల్యాంకన సమితి అధ్యక్షులు ఆచార్య ఈశ్వర్ భట్‌కు ఆచార్య నీలకంఠం కృతజ్ఞతలు తెలిపారు. సంస్కృత అకాడమీ డిప్యూటి డైరెక్టర్ కే వరలక్ష్మి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సంస్కృత అకాడమీని సందర్శించారు.

స్టాన్‌ఫోర్డ్ టాప్ సైంటిస్ట్‌ల జాబితాలో జేఎన్‌టీయూ ప్రొఫెసర్‌కు చోటు



నవతెలంగాణ-ఓయూ

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ టాప్ సైంటిస్ట్‌ల జాబితాలో జేఎన్‌టీయూ హైదరాబాద్ గణిత శాస్త్ర సహాయ ఆచార్యుడు డాక్టర్ బెజవాడ శంకర్ గౌడ్ కు చోటు లభించింది. అంతర్జాతీయ స్థాయిలో ఎంపికైన టాప్ రెండు శాతం సైంటిస్టుల జాబితాలో గత రెండేండ్లుగా శంకర్ గౌడ్‌కు అరుదైన గుర్తింపు లభించింది. గణిత శాస్త్ర రంగంలో శంకర్ గౌడ్ ఇప్పటివరకు 128 పరిశోధన పత్రాలు సమర్పించారు. అనులేఖనాల ప్రామాణిక గణాంకాలు, హెచ్ ఇండెక్స్ సూచికలను పరిగణలోనికి తీసుకొని స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ రెండు శాతం శాస్త్రవేత్తల జాబితాను రూపొందించిందని ఆచార్యులు తెలిపారు. నల్గొండ జిల్లా నిడమనూరు మండలం ఎర్ర గూడెం గ్రామానికి చెందిన పరమేశం, అలివేలు దంపతులకు జన్మించిన శంకర్ గౌడ్ నిరుపేద కుటుంబం నుంచి అంతర్జాతీయ గుర్తింపును సొంతం చేసుకోవడం పట్ల తెలంగాణ ఉద్యమకారులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దరువు ఎల్లన్న అభినందించారు. యూనివర్సిటీ రెక్టార్ ప్రో. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్టర్ ప్రో. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ప్రో. నరసింహారెడ్డి, పరిశోధక విద్యార్థులు ఎనగందుల శ్రీను, అమర్, నాగరాజు, ప్రవీణ్ లు హర్షం వ్యక్తం చేశారు. పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఓయూలో పుస్తకాల పంపిణీ



- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయంలో గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం 10 శాతం రిజర్వేషన్ కల్పించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఓయూలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శ్రీను నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి గిరిజన నిరుద్యోగులకు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ ఈ 10 శాతం రిజర్వేషన్ కల్పించిన అక్టోబర్ 1న ప్రతి సంవత్సరం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకము పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గిరిజనుల ఓట్ల ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు గిరిజనులకు లేనిపోని హామీలు ఇచ్చి ఓట్ల రూపంలో లబ్ది పొందారని విమర్శించారు. మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో చేవెళ్ల డిక్లరేషన్ లో 16 హామీలను గిరిజనులకు ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటివరకు సీఎం రేవంత్ రెడ్డి గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వకుండా గిరిజన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీని గద్దె దించుతామని, కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకుపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి నాయకులు నవీన్ నాయక్, రాజేందర్ నాయక్, పవన్ నాయక్, ప్రవీణ్ నాయక్ సుశీల్ నాయక్, అనిల్ నాయక్ లు పాల్గొన్నారు.



ప్రజలు ఆర్గానిక్ కోరుకుంటున్నారు

- సుహాస్ బి శెట్టి

నవతెలంగాణ - బంజారాహిల్స్

భారతదేశపు ప్రజలు ఆర్గానిక్ కోరుకుంటున్నరాని అలాగే మొట్టమొదటి ఆర్గానిక్ ఐస్ క్రీం బ్రాండ్ అయిన ఐస్‌బర్గ్ విస్తరణ దిశగా ప్రణాళిక అమలు చేసినట్టు సంస్థ వ్యవస్థాపకులు సీఈఓ సుహాస్ బి.శెట్టి ప్రకటించారు. సోమాజిగూడలోని హెూటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రీమియం బ్రాండ్ 'ఆర్గానిక్ క్రీమరీ బై ఐస్‌బర్గ్‌తో పాటు 73వ అవుట్‌లెట్‌ను నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లో ప్రారంభించనుందని తెలిపారు. వచ్చే రెండేండ్లలో మరో 25 ఔట్‌లెట్‌లను తెరవడం సంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు. 2026 చివరి దశలో ఇది ప్రత్యక్షంగా 100 మందికి పరోక్షంగా 350 మందికి ఉపాధిని కల్పిస్తుందన్నారు. చిన్నగా ఉండి పెద్దగా ఆలోచించడం దీని నిర్వహణా తత్వమని, 2026 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ. 100 కోట్ల కంపెనీగా ఎదగాలని దాని ప్రతిష్టాత్మక వద్ధి ప్రణాళికలను రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులతో పాటు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డికి బంగ్లాదేశ్ ప్రధాని గతి పడుతుంది

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

హైడ్రా విషయంలో ప్రజలు తిరగబడితే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బంగ్లాదేశ్ ప్రధానికి పట్టిన గతే పడుతుందని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. హైడ్రా న్యాయస్థానాల నిర్ణయాలను చట్టాలను సైతం గౌరవించని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో హైడ్రా పేదల జోలికి వస్తే సహించేది లేదనిస్పష్టం చేశారు. ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని బోయిన్ చెరువు ను మంగళవారం ఆయన స్థానిక కార్పొరేటర్ నరసింహ యాదవ్, పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హరిజన బస్తికి చెందిన పేదలు తమ నివాసాలను కూల్చివేస్తారన్న భయాందోళన వ్యక్తం చేయగా ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని చెరువుల పూర్తి సమగ్ర సమాచారాన్ని తనకు అధికారులు అందజేయాలని ఆదేశించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే రాజకీయ నాయకులపై ఘాటైన విమర్శలు చేశారు. పేదలను ఇబ్బందులకు గురి చేస్తూ భయపడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలలో హైడ్రా పేరుతో బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వెల్లడించారు.



'తెలుగు తరంగం' పేరుతో తెలుగింటి భోజనాలతో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ - బంజారాహిల్స్

సోమాజిగూడలోని రెజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరి ఆర్ట్స్ అండ్ హెూటల్ మేనేజ్మెంట్ కాలేజీలో "తెలుగు తరంగం" పేరుతో తెలుగింటి భోజనాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. మాటలే మణిహారం థీమ్‌తో తెలంగాణ ఆంధ్ర హైదరాబాది స్పెషల్ వంటలు హెూటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు వండి వార్చారు. రానున్న దసరా బతుకమ్మ పండుగలు సూచిస్తూ రకరకాల తెలుగింటి వంటకాలను హెూటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు,దాదాపు 150 వంటకాలను ఒకే చోట వండి ఫుడ్ ఫెస్టివల్లో ప్రదర్శించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రసిద్ధి చెందిన నాటుకోడి కూర చేపల పులుసు బోటి కూర,తలకాయ కూర, పాయ శోర్వ పచ్చిపులుసు, సకినాలు , హైదరాబాది దమ్ బిర్యాని, కబాబ్, నల్లిగోష్ బిర్యాని గూడాలు వంటి రకరకాల పిండి వంటలతో పాటు తెలంగాణ రుచులను తోపాటు ఆంధ్రాలో రెండు రకాల పులిహెూరలు, దద్దోజనం, బాదుషా, రాగిసంకటి నాటుకోడి ముద్ద, ప్రఖ్యాతి గాంచిన తెలుగింటి భోజనాలను అరిటాకుపై వడ్డించి అందరిని ఆకట్టుకున్నారు.అంతరించిపోతున్న సంస్కృతి, సాంప్రదాయాలు వంటకాలు, పండుగలు గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసేలాగా ప్రాక్టికల్ నాలెడ్జ్‌లో భాగంగా హెూటల్ మేనేజ్మెంట్ విద్యార్థులు తెలుగింటి భోజనం పేరుతో తెలుగు ఫుడ్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసినట్టు కాలేజీ నిర్వాహకులు,కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఉమా బాల తెలిపారు.

ఘనంగా క్యాపిటల్ విద్యా సంస్థల ఫ్రెషర్స్ డే వేడుకలు



నవతెలంగాణ-ఓయూ/జగద్గిరిగుట్ట

జీడిమెట్ల, హెచ్ఏఎల్ కాలనీకి చెందిన న్యూసిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ క్యాపిటల్ విద్యా సంస్థల 'ఫ్రెషర్స్ డే' వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాలానగర్ డివిజన్ 'అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. హనుమంత రావు , ప్రత్యేక అతిథిగా ఇండియన్ ప్లేబ్యాక్ సింగర్ ఎమ్.ఉష , గెస్ట్ ఆఫ్ హానర్‌గా ప్రైమ్ 9 న్యూస్ పొలిటికల్ అడ్వైజర్ డి.వి.వి. సత్యనారాయణ , కళాశాలల చైర్మెన్ డాక్టర్ దాయక సత్యనారాయు, విద్యా సంస్థల డైరెక్టర్ టి. హేమలత పాల్గొన్నారు.షాపూర్ నగర్, కొంపల్లి బ్రాంచిలకు చెందిన విద్యార్థులు ఉన్నారు.

ముఖ్య అతిథి మాట్లాడుతూ. విద్యార్థులందరూ తెలివితేటలు, నైపుణ్యాలతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందించుకొని మంచి ఉద్యోగాలు సంపాదించి దేశాభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. గాయని ఉష తన పాటలతో విద్యార్థులందరిలో జోష్ తీసుకువచ్చారు. డి.వి.వి సత్యనారాయణ దేశాభి వద్ధిలో విద్యార్థుల ప్రాముఖ్యతను వివరించారు. డైరెక్టర్ హేమలత మాట్లాడుతూ. డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు ఇంటర్ విద్యలో మరింత రానించనున్నట్టు పేర్కొన్నారు. చివరిగా చైర్మెన్ మాట్లాడుతూ క్యాపిటల్ విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు మంచి ఉత్తీర్ణతతో పాటు ఉద్యోగ కల్పన తమ ప్రాధాన్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అలరించాయి. చివరిగా బతుకమ్మ పాటలకు ఆట పాటలతో దసరాకి స్వాగతం పలికారు. కార్యక్రమం ఆద్యంతం ఆహుతులను, తల్లిదండ్రులను అలరించింది. అందరికి యజమాన్యం దసరా శుభాకాంక్షలు తెలిపింది.

బతుకమ్మ వేడుకలకు కృష్ణ కాంత్ పార్కులో ఏర్పాట్లు



నవతెలంగాణ - జూబ్లీహిల్స్ .

వెంగళరావు నగర్ డివిజన్‌లోని ప్రముఖ కృష్ణకాంత్ పార్కులో బతుకమ్మ వేడుకలకు ఏర్పాట్లను జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాజకుమార్, ఏఎంఓహెచ్ సాల్మన్ రాజ్, యూబీడీ డిపార్ట్మెంట్, ఎంటమాలజీ సిబ్బందితో కలిసి పార్కును పరిశీలించారుఏర్పాట్లపై అధికారులు సిబ్బందికి సూచనలు చేశారు. బతుకమ్మ వేడుకలకు వచ్చే మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మారథాన్ నిర్వహించిన అధికారులు



నవతెలంగాణ-కంటోన్మెంట్

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో మంగళవారం మర్దర్ ఫోర్ట్ దోబీ ఘాట్ నుంచి వర్క్ షాప్ వరకు రెండు కిలోమీటర్ల మరాథన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బోర్డ్ సీఈవో మధుకర్ నాయక్, ఇతర అధికారులు, మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ పాల్గొని ఈ పరుగు పందాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బోర్డు అధికారులే కాకుండా పలు పార్టీల రాజకీయ నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు మోడల్ ఇండక్షన్ ప్రోగ్రాం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ (ఎంబీఏ) మొదటి సంవత్సరం విద్యార్థులకు మంగళవారం కళాశాల సెమినార్ హాల్లో ఎంబీఏ టెక్నాలజీ, ఎంబీఏ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్మెంట్, నూతన విద్యార్థులకు ఏఐసీటీఈ మోడల్ ఇండక్షన్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్, పూర్వ విద్యార్థి బి. భాస్కర్ హాజరై మాట్లాడుతూ. విద్యార్థులు విద్యా ఉద్యోగ అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. శ్రీరాములు, విభాగం హెడ్ ప్రొఫెసర్ వై. జహంగీర్‌లు మాట్లాడుతూ. ఎంబీఏ విద్యను తమ విభాగంలో పూర్తి చేసుకున్న విద్యార్థులకు 99 శాతం వివిధ కంపెనీలు, సంస్థలు, కార్యాలయాల్లో, దేశ విదేశాల్లో, జాబులు పొందార, అలాంటి విద్యార్థులకు లక్షల్లో ఆకర్షణీయమైన వేతనాలు పొందుతున్నారని, దానికి తాము అందిస్తున్న విద్యా, సౌకర్యాలు కారణం అన్నారు. విద్యార్థులు విభాగంలో ఉన్న సౌకర్యాలు అందిపుచ్చుకుని జీవితంలో ముందుకు సాగాలన్నారు. ప్రొఫెసర్ పి వెంకటయ్య, ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, ప్రొఫెసర్

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
బుధవారం | అక్టోబర్ 02, 2024 | www.navatelangana.com

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవతెలంగాణ-బేగంపేట

ఈ నెల 3 నుంచి నిర్వహించే దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సనత్ నగర్‌లోని హనుమాన్ దేవాలయ అధికారులు ఆహ్వానించారు. మంగళవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని కార్యాలయంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, సనత్ నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ బాల్ రెడ్డిలు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.

స్టీల్ బ్రిడ్జిపై ప్రమాదకర విన్యాసాలు.. ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ - ముషీరాబాద్

గత కొన్ని రోజుల క్రితం స్టీల్ బ్రిడ్జి పైన ద్విచక్ర వాహనంతో ప్రమాదకర రీతిలో విన్యాసాలు చేసిన వ్యక్తులను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల క్రితం స్టీల్ బ్రిడ్జి పైన ప్రమాదకర రీతిలో ద్విచక్ర వాహనంతో విన్యాసాలు చేస్తూ వాహనదారులను భయభ్రాంతులకు గురిచేసిన వారిని మల్కాజిగిరి కి చెందిన ఎండి జైనుళ్ళబుద్దిన్, మిర్ గజన్ఫర్, ఎస్.కె మట్టిన్‌లుగా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విన్యాసాలకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని వారిపై మోటార్ వెహికిల్ యాక్ట్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచామని తెలిపారు. ఎవరైనా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతూ విన్యాసాలు చేసినట్టయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

విద్యాహక్కు చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలి

- జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ ఆఫీసుకు ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్‌కు, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో కార్పొరేట్ విద్య పేదలకు అందని ద్రాక్షగా మారిందని, పేద బిడ్డలు చదువుకు దూరం చేసే విధంగా ఫీజుల భారం మోపి ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను విద్యకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ఎస్సీ,ఎస్టీ, పేద వర్గాలకు 25 శాతం ఉచితంగా విద్య హక్కు ఉన్నా దానిని అమలు చేయకుండా స్కూల్ యాజమాన్యాలు కార్పొరేట్ కళాశాల యాజమాన్యాలు విచ్చలవిడిగా లక్షలాది రూపాయలు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. దీనిని అరికట్టే విధంగా కేంద్ర ఎస్టీ కమిషన్ నుంచి రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ నుంచి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్,గిరిజన శక్తి జాతీయ అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్, గిరిజన జేఏసీ చైర్మన్ డాక్టర్ రాజేష్ నాయక్,రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ మెంబర్లు రాంబాబు నాయక్, జిల్లా శంకర్, పాల్గొన్నారు.

జంట జలాశయాల్లోకి భారీగా వరద నీరు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాల్లో వర్షాల నేపథ్యంలో జంట జలాశయాల్లోకి భారీగా వరద నీరు చేరింది. 1750 క్యూసెక్కుల వరద నీరు రావడంతో జంట జలాశ యాలు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం హిమాయత్ సాగర్ ఒక గేటు ఒక అడుగు మేర ఎత్తి 348 క్యూ సెక్కుల నీటి విడుదల చేశారు. ఉస్మాన్ సాగర్ 6 గేట్లు 2 అడుగుల మేర ఎత్తి 1428 క్యూ సెక్కుల నీరు దిగువకు విడుదల చేశారు. మొత్తం జంట జలాశయాల నుంచి 1776 క్యూసెక్కులు వరద నీరు మూసీ నదిలోకి జలమండలి అధికారులు విడుదల చేశారు. ముందస్తు చర్యలో భాగంగా అధికారులు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజల్ని అప్రమత్తం చేశారు.

యూపీహెచ్‌సీకి స్థల పరిశీలన



నవతెలంగాణ-సిటీబ్యూరో

బోడుప్పల్‌లో నూతనంగా నిర్మించబోయే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) కోసం గుర్తించిన ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, కీసర డివిజన్ ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ మంజులారెడ్డి, వైద్యాధికారి డాక్టర్ శోభన, బస్తీ దవాఖాన వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్‌త సందర్శించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణానికి స్థలం అనుకూలంగా ఉందా..? లేదా..? అని సవివరంగా పరిశీలించారు. ఈ యూపీహెచ్‌సీ ఏర్పాటు వల్ల నగర జనాభాకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి అవకాశం ఉంటుంది. అనంతరం బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్‌ను వారి కార్యాలయంలో కలసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై చర్చించారు. ఈ సందర్భంగా మౌలిక వసతులు, నిధుల కేటాయింపు, ఆరోగ్య మున్సిపల్ శాఖల మధ్య సమన్వయంపై చర్చించి, ప్రాజెక్ట్ త్వరగా పూర్తి కావడానికి అవసరమైన చర్యల గురించి చర్చించారు. అనంతరం నూతనంగా నిర్మించిన నారపల్లిలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని కొర్రెముల గ్రామంలోని సబ్ సెంటర్‌ను కూడా సందర్శించారు.

చిన్నారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-ఓయూ

కొమరవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో కురువ/కురుమ గొర్లకాపర్ల సామాజిక వర్గానికి చెందిన బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని రాష్ట్రీయ సమాజ పక్ష రాష్ట్ర అధ్యక్షుడు, రమాకాంత్ ఎల్కే అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట వారు మాట్లాడుతూ లైంగికదాడి, హత్య చేసిన షరీఫ్‌ను వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. కొమురవెల్లిలో జరిగిన సంఘటనను యావత్ భారత దేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తూ ఆవేదనకు గురిచేస్తున్నదన్నారు. బాధితురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటువంటి సంఘటనలను పునరావతం కాకుండా మరింత కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఓయూ జేఏసీ నాయకులు కొంగల పాండు, కురు మ/కురువ పోరాట సమితి అధ్యక్షుడు సీయచ్. పర్వతాలు, చిగుర్ల గట్టన్న, విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

జేబీఎస్‌లో ఏడాది పాపను వదిలేసిన గుర్తుతెలియని వ్యక్తి



నవతెలంగాణ-బేగంపేట్

ఏడాది వయస్సున్న పాపను ఓ గుర్తు తెలియని వ్యక్తి జేబీఎస్‌లో వదిలి వెళ్లిన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. మారెడుపల్లి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం ఉదయం 4గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి ఏడాది వయసు ఉన్న పాపతో జేబీఎస్‌కు వచ్చాడు. ప్లాట్ నంబరు23 వద్ద బస్సు కోసం వేచి ఉన్న ఓ ప్రయాణీకురాలి వద్దకు వెళ్లి తాను వాష్‌రూంకు వెళ్లి వస్తానని, అప్పటి వరకు తన పాపను చూసుకోవాలని చెప్పి వెళ్లాడు. అయితే గంటన్న వరకు వరకు అతను తిరిగి రాకపోవడంతో సదరు మహిళ జేబీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న మారెడుపల్లి పోలీసుస్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ గంగుల నర్సింహ్మా రెడ్డి వద్దకు వెళ్లి జరిగిన ఎపిసోడ్‌అంతా చెప్పి పాపను అతనికి అప్పగించింది. వెంటనే ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆ వ్యక్తి జాడ కనపడలేదు. దాంతో పాపను మారెడుపల్లి పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్లాడు.పోలీసులు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పాపను యూసుఫ్‌గూడలోని బాలికల సంరక్షణ కేంద్రానికి తరలించారు. కాగా ఆ వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా పాపను జేబీఎస్‌లో వదిలి వెళ్లినట్లు పోలీసులు అభిప్రాయపడుతన్నారు.కాగా పోలీసులు జేబీఎస్ ప్లాట్ నంబరు 23 ప్రాంతంలోని సీసీ టీవీ ఫుటేజీని పరిశీస్తున్నారు. సిటీ చుట్టుపక్కల, శివారు ప్రాంతాలతోపాటు సిటీకి సమీప జిల్లాలలో ఏమైనా మిస్సింగ్ కేసులు నమోదు అయ్యాయా..? అనే కోణంలో విచారణ చేపట్టారు. ఏదైనా పోలీసు స్టేషన్‌లో మిస్సింగు కేసు నమోదయితే పాప అసలు చిరునామా లభిస్తుందని పోలీసులు తెలిపారు.

నవరాత్రి ఉత్సవాలకు డా. కోటా నీలిమకు ఆహ్వానం



నవతెలంగాణ-బేగంపేట్

అమీర్ పేట లోని ప్రసిద్ధ కనక దుర్గ దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సనత్ నగర్ ఇన్‌చార్జి డా. కోటా నీలిమను పలువురు మల్లిఖార్జున్ పూజారి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు, కృష్ణ యాదవ్, సత్యనారాయణ, రజనీ కాంత్, నరేష్, సాయి గౌడ్ ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



తెలంగాణ మహిళల మణిహారం బతుకమ్మ

- ట్రస్మ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి
- చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట.

తెలంగాణ మహిళల మణిహారం,ఆత్మగౌరవం బతుకమ్మ పండుగ అని ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు,చైతన్య విద్యానికేతన్ పాఠశాలల చైర్మన్ శివరాత్రి యాదగిరి అన్నారు.బతుకమ్మ పండగ వేడుకల్లో భాగంగా మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మగ్దూం నగర్ లోని పాఠశాల ప్రాంగణంలో డైరెక్టర్లు శివరాత్రి మంగ యాదగిరి,డాక్టర్ శృతి విద్య తోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థినిలు బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి పండగలు దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL
I.A.NO. 797 OF 2023.
IN O.S.NO. 122 OF 2023.

Between:-
Shinde Sangeetha ...Petitioner/Plaintiff
And
Sivva Ramesh Kumar and others ...Respondents/Defendants

To

NOTICE

R-5) Namani Manohar, S/o. Sammaiah, Age: 40 years, Occu: Pvt. Employee, R/o. H.No. 13-1-39/6, near Alimineti Madhava Reddy Community Hall, Chaitanyapuri Colony, Prabhath Nagar, Kothapet, Hyderabad.

Please take notice that the above suit vide O.S.No. 122/2023 filed by the plaintiff for specific performance of contract in respect of the suit schedule property and the also filed the above I.A.No.797/2023 for interim injunction and the same is posted for your appearance on 15-10-2024. You are hereby required to appear on 15-10-2024 either in person or through an advocate before the Hon'ble Senior Civil Judge Court, Warangal at 10.30 AM. If you fail to appear on 15-10-2024 the matter will be decided as per the documents presented before the Hon'ble Court.

// BY ORDER OF THE COURT //
P.V. VIDYADHAR RAJ
Advocate - Hanumakonda.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT WARANGAL
O.S.NO.122 OF 2023.

Between:-
Shinde Sangeetha ...Plaintiff
And
Sivva Ramesh Kumar and others ...Defendants

NOTICE

To
D-5) Namani Manohar, S/o. Sammaiah, Age: 40 years, Occu: Pvt. Employee, R/o. H.No. 13-1-39/6, near Alimineti Madhava Reddy, Community Hall, Chaitanyapuri Colony, Prabhath Nagar, Kothapet, Hyderabad.

Please take notice that the above suit vide O.S.No. 122/2023 filed by the plaintiff for specific performance of contract in respect of the suit schedule property and the same is posted for your appearance on 15-10-2024. You are hereby required to appear on 15-10-2024 either in person or through an advocate before the Hon'ble Senior Civil Judge Court, Warangal at 10.30 AM. If you fail to appear on 15-10-2024 the matter will be decided as per the documents presented before the Hon'ble Court.

// BY ORDER OF THE COURT //
P.V. VIDYADHAR RAJ
Advocate - Hanumakonda.

BEFORE THE CHAIRMAN, MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (DISTRICT JUDGE) AT HANUMAKONDA
M.V.O.P.NO. 566 OF 2022

Between:
Joshi Nursing @ Joshi Narsingh ...Petitioner
And
Sankati Sudarshan & Others ...Respondents

To
R2) V.Venkat Reddy, S/o. Not known, Age: Major, Occu Regd. Owner of Bolero Omnibus bearing No.TS 08 GH 6763 R/o.B- 96/A Opp Sakshi Office, APLE, Balanagar, Hyderabad

NOTICE

Please take notice that the above named petitioner had filed the above M.V.O.P. against you both and others for compensation on account of injuries caused to her in a motor vehicle accident, and the said case was posted for your appearance on 06-11-2024, as such your appear on personally or through your advocate on the above said date at 10.30 Am at the above said Hon'ble court,, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE COURT //
B.V.SRIPATHI RAO
CH.RAMU
ADVOCATES
H.No.2-6-266, Housing Board colony, Hanamkonda
Cell: 9440708371

IN THE COURT OF HON'BLE VII ADDL CIVIL JUDGE, RANGA NOTICE METROPOLITAN MAGISTRATE-CUM-ADDL. JUNIOR AT HAYATHNAGAR
O.S.NO. 502 OF 2019

Between:
Nallagulla Shravan Kumar ... Plaintiff
And
M. Ramakanth and others ...Defendants

To
1. Smt. Gillala Sunitha, W/o. G. Ravi Shanker Yadav, Aged about 45 years, Occ: House Wife, R/o. H. No. 27-16-24/2/3, Sri Krishna Nagar adav, Ageredmet, R.K. Puram, Secunderabad.
2. G. Ravi Shanker Yadav, S/o. late G. Satyanarayana, Aged about 45 years, Occ: Business, R/o. H. No. 27-16-24/2/3, Sri Krishna Nagar Colony, Neredmet, R.K. Puram, Secunderabad.
3. Praveena Kalwala, W/o. Ramesh Kalwala, Aged about 40 years, Occ: Housewife, R/o. Shop No.20, Sri Krupa Market, Amberpet, Malakpet Colony, Hyd - 500 036.
... Defendant Nos. 2, 3 and 8

Take notice that the plaintiff filed the above suit for cancellation of Registered Sale Deed bearing Doct. No. 10417/2005 and all subsequent sale deeds and AGPAS as null and void and not binding on the plaintiff against the defendants and this Hon'ble Court was pleased to order for steps by way of publication for your appearance before the above Court on **18.10.2024** at 10.30 a.m. either in person or through an authorized Advocate and answer the daim of the plaintiff, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
B. THIRMAL REDDY,
T. SATYANARAYANA
Advocates.
D.No.6-2-742/F/15, Road No.2
Near Konark Diagnostic Centre,
Andhra Bank Colony, Malakpet,
Hyderabad-500 036,
(M) 9246529363

IN THE COURT OF HONOURABLE SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT KUKATPALLY HYDERABAD

O.S. 99 of 2022

Between:
Indian Overseas Bank, Balanagar Branch, represented by Its Branch Manager ...Plaintiff
And
1) M/s Sri Lakshmi Garments Rep. by its Proprietor: Sri M. Arjun Kumar
2) Sri M. Arjun Kumar ...Defendants

To
1) M/s Sri Lakshmi Garments Rep. by its Proprietor: Sri M. Arjun Kumar
2) Sri M. Arjun Kumar

Please take notice/ summons that the above-named Plaintiff filed above suit for recovery of amounts due from you. The Plaintiff is the Bank and Defendants took the loan from Plaintiff Bank at Balanagar Branch and not paid the loan amounts. Hence the Bank instituted a recovery suit and the suit is stand posted to 18/10/2024 at 10.30 a.m. for hearing and for your appearance. You are required to appear on the above date in the above said court either in person or through an Advocate, otherwise the said case will be decided exparte in your absence.

SIRPA ASHOK KUMAR
P SAIDULU
ADVOCATES
Plot No. 38 (H No. 6-45-028)
Bhavana Colony Phase III
New Bowenpally,
Secunderabad 500 011 (T.S.)
M 99892 60266

IN THE COURT OF THE HON'BLE III Addl JUNIOR CIVIL JUDGE, AT: MALKAJIGIRI

O.S. No. 917 OF 2022

BETWEEN:
UNION BANK OF INDIA
and having one of the Branch office at Nagarjun Nagar Colony Rep. by its Authorized officer S Jai Raj S/o SP Subba Rao Age 58 yrs Occ: Branch Manager **..Plaintiff**
AND
Om Prakash Engineering Works Rep by its Proprietor L Srinivas Rao Age Major, Occ Business, H No 1-9-382/9/A,Krishna Complex,Kushaiguda, Kushaiguda,Keesara Mandal Medchal Malkjigiri Dt **.... Defendant**

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **14-11-2024** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B.PRAVEEN KUMAR,
Florance Marry, Advocates
Office at 105, Plot 31,
Hanmanth Reddy Complex,
Chittareddy Colony,
Tadbund X Road,
Secunderabad-09

LOST OF DOCUMENTS

I, **Sreenivas Reddy Pagidi S/o Pagidi Madhusudhan Reddy**
Address:C/O: Madhusudhan R Pagidi, Villa No 41, Subushi Mist Luxury, Mokila, Shankarpally, Mokila, K.v. Rangareddy, - 501203
Details : Lost the documents Document No. **2658/2007** Registered at Medchal SRO while travelling from Gajularamaram to Jagathgirigutta in Auto Rikshaw on 28.09.2024 at 5.30 PM If any one found Pl call:**+91 9390397105**

IN THE COURT OF THE WOMEN COURT-CUM-IV ADDL. DISRICT AND SESSIONS JUDGE AT NALGONDA
A.S.NO.24 OF 2023

BETWEEN:
Kallu Venkat Reddy ...Appellant.
AND
Narahari Sharath, represented by his GPA Holder,N.Hemalatha Devi ...Respondent.

To,
The Respondent.
Narahari Sharath Chandra S/o Bhaskar Reddy, Aged: 60 years, Occ: Engineer, R/o.H.No.3-6-127, Hyderguda, Hyderabad, represented by his GPA Holder,
N.Hemaltha Devi W/o. Bhaskar Reddy, Aged: 80 years, Occ: House hold, R/o H.No.3-6-127, Hyderguda, Hyderabad.

Take notice that the Appellant has filed the above appeal aggrieved by the Decree and Judgment passed by the Senior Civil Judge, Nalgonda in O.S.No.582/2013 dated 25-01-2023 and the above matter is posted to 22-10-2024 for your appearance.

Hence, you are hereby directed to appear in person or through an Advocate before the Court on 22-10-2024 at 10-30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.

// BY ORDER OF THE COURT//
NUKALA NARASIMHA REDDY
NUKALA SANDHYA RANI
Advocates,Nalgonda.
Enrollment No.TS-360/1991.
Nalgonda
Date:28.09.2024.

మహారాజశ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో
O.S.NO. 254 OF 2022

Between:
G.రాజేష్ కుమార్ మూల్ చంద్ ... వాది
మరియు
సిద్ధిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వగైరా ...ప్రతివాది

2వ ప్రతివాదికి దావా సమాను

Capital Infra projeets & Devalopers Kurnool R/by Managing partner sayyad Arshad S/o Sayyad Abbas miah,HNo.8-2-693 Lataloma caves Road No.12,Banjarahills,Hyderabad.

పై నెంబర్ దావాలో వాది ప్రతివాది పైన 07.02.2020 తేదిన జరిగిన దస్తావీజు నంబర్ 14338/2020ను రద్దు చేయమని 2) ప్రతివాదులు గాని వారి మనుషులు గాని షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా ఎలాంటి అన్యాక్రాంతము చేయకుండా వాది యొక్క హక్కును,అనుభవమును భంగం కాకుండా ఉండు లాగున మరియు కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందుపైన 2వ ప్రతివాది అయినకు ఆక్షేపణ ఉన్న 18-10-2024 తేదిన పగలు 10.30గం॥కు పై కోర్టులో హాజరై తెలుపుకోన వలయును లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును

షెడ్యూలు

All The part and parcel at Land bearing plot no-10 situated in johoropuram village,of Karnool Municipal corpora tion land at kurnool district situated in R.D. of kurnool in suavey no.18/2 to an extent of 1050 square feet,with the following boundaries
East: 100 Feet Road North: plot No.8
West: plot No.9 South : plot No.11&12

//కోర్టువారి ఉత్తర్వు మేరకు//
A. రాజేంద్రప్రసాద్
SA.ఇందుమతి
వాది పరం న్యాయవాదులు
కర్నూల్

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVILCOURTS AT:: HYDERABAD, T S.
O.S.No.4282 of 2024

Between :-
Mohd Abdul Rafe ...Plaintiff
AND
1.The Tahasildar, Charminar Mandal, Hyderabad District, TS
2.The all Concerned ...Defendants

To,
The All concerned
The General Public are hereby informed that the plaintiff has filed the above suit i.e.,OS No.4282 of 2024 against the defendants for declaration that the plaintiff is the legal heir of Late Tahira Khatoon D/o. Late Mir Bashiruddin and also to declare him as a owner and possessor of the suit schedule property i.e., in the building H.No.3-3-343,with built up area admsg.,610 Sft together with undivided share of land admsg.,44 Sq., yards out of admsg.130 Sq.,yards, including common area/passage and stair case, situated at Kuthbiguda, Hyderabad, TS, the above matter is posted to 16-10-2024 for appearance and counter by any person interested in the subject matter. If any anybody having objections to the same, failed to appear either in person or through their counsel **at 10.30 A.M on 16-10-2024** before the Hon'ble XX Junior Civil Judge City Civil Courts at::Hyderabad, TS, the Hon'ble Court will pass ex parte orders.

(By order of the Court)
M/s.BETHI VENKATESHWARLU,
B.Shivaprasad &
Shareef Shaik,
Advocates
H.No.3-2-274/1, Motimarket,
Nimboliadda, Hyderabad-27.
Cell No.: 9440025424
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HONORABLE PRINICIPAL JUNIOR CIVIL JUDGE, RR DIST, AT :: RAJENDRANAGAR
O.S.No. 469 OF 2024

BETWEEN:
1. Tallury Lakshmi Vara Prasannam, W/o Late Tallury Krishnaiah, Age: 80y, Occ: Retd Employee, 502, 3LH, Lanco Hills, manikonda, Puppalguda, KV Rangareddy Dist-500089, Ph: 9848115132
2. Tallury Usha, D/o Late Tallury Krishnaiah, Age: 55 y, Occ: Pvt Employee, 502, 3LH, Lanco Hills, manikonda, Puppalguda, KV Rangareddy Dist-500089 Ph: 7095866783
3. Tallury Ravi, S/o Late Tallury Krishnaiah, age: 51 y, Occ: Pvt Employee, 502, 3LH, Lanco Hills, manikonda, Puppalguda, KV Rangareddy Dist-500089, Ph+12487074182
4. Tallury Srinivas Choudhary, S/o Late Tallury krishnaiah, Age: 51y, Occ: Writer R/o Namitha Flora Apartments, balaji nagar, Puppalguda, KV Rangareddy - 500089, Ph: 9333755556 **...Plaintiff/s**
AND
1. The Tahsildar, Gandipet and
2.Others concerned **...Defendant/s**

NOTICE

Please take notice that in the above said suit filed as **O.S. No. 469 of 2024** on the file **Hon'ble PRINCIPAL JUNIOR CIVIL JUDGE.** The above said case is posted on 30.09.2024 in which No. 1 to 4 of you were arrayed as Respondent. The Hon'ble court has directed to issue the present paper publication. Therefore, you may be required to appear before the **Hon'ble Court on 28.10.2024 AT 10.30 A.M** either in person or through your advocate, failing which the matter will be decided in your absence on the material available on record before the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
Sd/-
RANGA REDDY, ADVOCATE
#301, Siri Enclave, Guttala Beguampet, Madhapur, Hyderabad 500081-
Ph: 9848778093

శ్రీ మహారాజశ్రీ ఎనిమిదోవ, అదనపు జిల్లా ఎండ్ సెషన్స్ కోర్ట్, విజయవాడ
I.A. NO: 104/2024
IN
A.R.B.O.P.NO: 9/2024

Between
Jarugu Naga Malleswara Rao ...వాది / పిటీషనర్
And
1. Shriram city Union finance Limited, Nuzvid branch, Rep by its Asst manager, G.Vijaya Kumar.
2. T. Sundara Ramaiah, Sole Arbitrary
3. J. Bharath Kumar.
4. N. Venkata Satyanarayana
ప్రతివాదులు నెం:1to4

Respondent No: 3: residing at:
J. Bharath kumar, S/o Naga Malleswara Rao, R/o D.NO:1-2-31/13,Flat No: S1, GPR Krishna Residency, Nandamuri Nagar, Nizampeta, Hyderabad-500090

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది నెం: 3 మీద ఆర్బిట్రేషన్ దావాను దాఖలు చేసి ఆర్బిట్రేషన్ దావా లో స్టే పిటీషనను దాఖలు చేసియున్నారు **ie I.A.NO. 104/2024 IN A.R.B.O.P.NO: 9/2014.** సదరు దావాలో ప్రతివాది నెం.3 హాజరు నిమిత్తం ది.10/10/2024వ తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా కాని, లాయర్ గారి ద్వారా గాని హాజరు అయి వారి అభ్యంతరములు తెలియ చేసుకోవలెను లేని యెడల ప్రతివాది నెం: 3 పై పరోక్షమున తీర్మానం జరుగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ మహారాజశ్రీ ఎనిమిదోవ, అదనపు జిల్లా ఎండ్ సెషన్స్ కోర్ట్, విజయవాడ ఉత్తర్వుల ప్రకారము వాయిదా తేది : 10-10-2024)

ఇట్లు
MOTHUKURI. V.RAMA KRISHNA
HIGH COURT ADVOCATE
B-Block-407, Sri Kovil Apartments,
Vidyadharapuram, VIJAYAWADA-12
Ph: 9494474639

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS, AT: SECUNDERABAD
O.S.776 of 2024

Between:
Ms. Anupama Kondapaturi and another ...PLAINTIFFS.
AND
All Concerned and others ...DEFENDANTS

To,
Defe.No.1 All Concerned
Defe.No.2 The Tahsildar, Tirumalgherry Mandal, Secunderabad, Hyderabad District, Telangana State.
Defe.No.3.Ms.K.SIRISHA , D/o.Sri.K.Satayanarayana aged about:38 yrs, Occ:Pvt. Service R/o.H.No.1-303274/2, Telecom Colony, Khanajiguda, Tirumalgherry, Hyd-500015

Whereas the Plaintiffs namely Ms. Anupama Kondapaturi and her father Sri.Kondapaturi Satyanarayana have jointly filed the above Suit seeking declaration by declaring them and the Defendant No.3 Ms.K.Sirisha as the legal heirs of Smt.Kondapaturi Lakshmi before the Hon'ble XI Junior Civil Judge, City Civil Courts, at Secunderabad. The Hon'ble Court was pleased to order for publication to all concerned. Therefore All Concerned who have any claim or objection against the Plaintiff claim are hereby summoned to appear before the Hon'ble XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: SECUNDERABAD, in person or by a pleader **on 28.10.2024 at 10.30 A.M** and further you are hereby directed to file your objections/ claims and to produce the relevant documents in your support, otherwise the above case will be heard and determined on merits and in your absence.

(BY ORDER OF THE HON'BLE COURT)
M/s.Ch.VENKATESHWARLU
Advocates,
Flat No.103, Dr.K.L.Rao's
Residency Vidyanagar,
Hyderabad-500004.
Mb.No.7013549690

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DIST AT: RAJENDRANAGAR
O.S.No. 355of 2024

Between :
Gujjar Gayathri ...Plaintiff
AND
The Tahasildar, Gandipet mandal, Ranga Reddy Dist & others ...Defendants

To,
All concerned
Please take notice that the above suit vide O.S.No.355 of 2024 is filed by the plaintiff against the defendants to declare the plaintiffs as legal heirs of Late G.Nand Kumar and the said suit is posted on 16.10.2024 for your appearance and counter if any, therefore you are hereby called upon to appear either in person or through an advocate in the above suit before the above said court **on 16.10.2024 at 10.30 AM** failing which the suit will be decided on merits in your absence.

//by order of the Hon'ble court//
Sd/-
G.SATYANARAYANA,
Advocate
Off: EWS-79, Bharathnagar colony, Moosapet, Hyd-500018,
Ph : 9908194701

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS :: AT:: HYDERABAD, T S.
O.S.No.4281 of 2024

Between :-
Mrs Ahmed Unnisa & Others ...Plaintiff
AND
1.The Tahasildar, Himayathnagar Mandal, Hyderabad District, TS & another.
2.The all Concerned ...Defendants

To,
The All concerned
The General Public are hereby informed that the plaintiff has filed the above suit i.e., OS No.4281 of 2024 against the defendants for declaration that the plaintiffs are the legal heirs of Late Mir Waheed Uddin Ahmed S/o.Late Mir Bashiruddin and also to declare them as a joint owners and possessors of the suit schedule property i.e.,Ground floor in the building H.No.3-3-343, with built up area 580 Sq.ft together with undivided share of land admsg.,65 Sq.,yards out of admsg 130.Sq.yards, ,including common area/passage and stair case situated at Kuthbiguda, Himayathnagar Mandal, Hyderabad District, TG and the above matter is posted to 16-10-2024 for appearance and counter by any persons interested in the subject matter. If any anybody having objections to the same, failed to appear either in persons or through their counsel **at 10.30 A.M on.16-10-2024** before the Hon'ble XX Junior Civil Judge, CCC at:: Hyderabad, TS, the Hon'ble Court will pass ex parte orders.

(By order of the Court)
M/s.BETHI VENKATESHWARLU,
B.Shivaprasad ,
Shareef Shaik,
Advocates
H.No.3-2-274/1, Motimarket,
Nimboliadda, Hyderabad-27.
Cell No.: 9440025424
Counsel for the Plaintiff

SERVICE OF SUMMONS BY WAY OF SUBSTITUTED SERVICE U/Or.V R.20 C.P.C. IN THE COURT OF V JUNIOR JUDGE, CITY CIVIL COURT, HYD.
O.S.No.3492 OF 2023

Between:
1.Hotri Raja Vishwajit Madan Raj Paidipati & another ...Plaintiffs
AND
1.Ms.Sabitha Paidipatti, & (5) others ...Defendants

To,
1.Ms.Sabitha Paidipatti, D/o Late Madan Raj. Aged 66 yrs, Occ: Nil, R/o Flat No. 305, Raj Mansion, 8-3-835 and 836, Yellareddyguda, Hyderabad 500073. (Defendant No. 1)
2.Ms.Vinitha Paidipatti, D/o Late Madan Raj, Aged 65 yrs, Occ; Nil, R/o Flat No. 305, Raj Mansion, 8-3-835 and 836, Yellareddyguda, Hyderabad 500073. (Defendant No. 2)

You the above named Defendants No. 1 & 2 are called upon to take notice that the above suit is filed against you and others and You are summoned and called upon to appear personally or through your duly constituted attorney to answer the claim made against you.

Kindly take Notice that the above suit is posted to 23.10.2024 and the Hon'ble Court of V Junior Civil Judge, City Civil Court, Hyderabad has directed to issue these summons by way of substituted service and you are hereby called upon to appear **at 10:30 am on 23.10.2024** before the said Court. In case you fail to appear on the said date and time, the above case shall proceed in your absence by setting you ex-parte and this service of summons shall be deemed to be valid and sufficient service. Hence kindly take the notice.

(BY THE ORDER OF THE COURT OF V JUNIOR CIVIL JUDGE, CCC, HYD.)
Praveen Vyapari
Advocate
"Law Chambers"
4-3-324/1, II & III Firs..
Bank Street, Kothi, Hyd.



గోషామహల్ డివిజన్ పరిధిలోని గోడేకి కాబర్‌లో ఉన్న జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయంలో మంగళవారం ఇంటింటికీ చెత్త సేకరించే రిక్షా బండిని డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్ ప్రారంభించారు. కార్పొరేటర్ వెంట సర్కిల్ -14 ఏ ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట్ రమణ, సూపర్ వైజర్‌లు అశోక్, శ్రీనివాస్, సందీప్ రాజ్ సింగ్, ప్రదీప్ సింగ్, అక్షయ్ సాహు, ఎస్ఎఫ్ఎంలు, కామటి సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ -సుల్తాన్‌బజార్





తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిరూపం బతుకమ్మ పండుగ అని హర్యాన గవర్నర్ కూతురు విజయలక్ష్మి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ పరిధిలోని హైమావతి హైస్కూల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైమావతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మెన్ అవుల నిరంజన్, ప్రిన్సిపాల్ హైమావతి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, నాయకులు వర్కాల శ్రీకాంత్, మనోయాదవ్, విద్యార్థులు వారి తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

స్వామి వివేకానంద నగర్ బస్తీలో

ఇల్లు కూల్చితే కేటీఆర్ ఎక్కడ..?

నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లో స్వామి వివేకానంద నగర్ బస్తీలో 70 ఏండ్లుగా పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని, ఆ ఇండ్లను బడా బాబుల కార్లు వెళ్లడానికి రోడ్లు విశాలంగా చేయాలని కూలగొడుతుంటే ఈ నాయకులంతా ఎక్కడికెళ్లారని బస్తీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కూల్చివేతలపై బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌కు విద్యానగర్ హిందూ మహా విద్యాలయ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముషీరాబాద్‌లో ఎన్నికల ప్రచారానికి తప్ప కనీసం ఇటువైపు కన్నెత్తి చూడలేదన్నారు. నాలా పరివాహక ప్రాంతం ప్రజలను ఆదుకున్న పాపాన పోలేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బస్తీ పర్యటనకే తప్ప సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముషీరాబాద్‌లో లోతట్టు ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన వరద నీటి ప్రవాహానికి ఇండ్లలో నీరు చేరి శిథిలావ్యవస్థలో ఉన్న భవనాలు కూలిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న ప్రజలను పరామర్శించేటప్పుడు కేటీఆర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఏమయ్యారని ప్రశ్నించారు.

గాంధీనగర్ డివిజన్‌లో స్వామి వివేకానంద నగర్ బస్తీలో పేదల ఇండ్లను కూల్చితే నిలువ నీడ లేక ఆరుబయట చంటి పిల్లలతో ధర్నా చేపడితే కనీసం పట్టించుకోలేదని మండిపడ్డారు. తమ ఇండ్లను కూల్చొద్దని పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఎటువంటి లాభం లేకుండా పోయిందని ఇప్పటికీ తమకు న్యాయం జరగాలని పోరాటం చేస్తున్నా కనీసం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని.. కేటీఆర్ తమ పోరాటంలో మాతో కలిసి రావాలని బస్తీ వాసులు కోరుతున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలన్నారు. అంతేతప్ప ఏసీ గదుల్లో కూర్చుంటే న్యాయం జరగదన్నారు. వివేకానంద నగర్ బస్తీలో ఇండ్లను కూల్చివేసిన ప్రాంతంలో మరలా ఇండ్లు నిర్మించుకునే విధంగా ఆర్థికంగా ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ తమ పోరాటానికి మద్దతు తెలిపి ఆదుకోవాలని, మాజీ మంత్రి కేటీఆర్ తమ ప్రాంతాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వంతో మా పోరాటంలో పూర్తి స్థాయిలో మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి

జిల్లావ్యాప్తంగా 22 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

హాజరుకానున్న 7,354 మంది విద్యార్థులు

గంట ముందుగానే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి

ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 9వ తేదీన ముగియనున్నాయి. ఇందుకోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. జిల్లా వ్యాప్తంగా మొత్తం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా.. మొత్తం 7,354 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో పదో తరగతి విద్యార్థులు 4,016 మంది ఉండగా, ఇంటర్ స్టూడెంట్స్ 3,338 మంది ఉన్నారు. ఉదయం సెషన్ 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 5.30గంటల వరకు మరో సెషన్‌లో పరీక్షలు జరగనున్నాయి. ఇదిలావుంటే పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యం తలెత్తకుండా ఫర్నిచర్, తాగునీరు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు



ఏర్పాటు చేశామని హైదరాబాద్ డీఈవో ఆర్. రోహిణీ, జిల్లా సమన్వయకర్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కాగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా సంబంధిత అధికారులతో మాట్లాడినట్టు చెప్పారు. కాగా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 22 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు 2 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సిద్ధం చేశారు. 22 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 22 చీఫ్ సూపరింటెండెంట్లుతో పాటు ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది. కేంద్రాల సమీపంలోని జీరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా చర్యలు చేపట్టారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అలాగే పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్తు సరఫరా, తాగునీరు, వసతి, అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు.

విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి



ఓపెన్ టెన్త్, ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. ఉదయం 8గంటల నుంచే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తాం. 9.05 తర్వాత కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వం. సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

పేదల ఓట్లతో గెలిచి వారినే రోడ్డు పాలు చేస్తారా..?

- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) రాష్ట్ర కమిటీ పార్టీ వ్యవస్థాపకులు భద్రమోని పురుషోత్తం

నవతెలంగాణ - ముషీరాబాద్

పేదల ఓట్లతో గెలిచిన ప్రభుత్వం వారిని రోడ్డుపాలు చేయడమే కాకుండా వారి కన్నీళ్లకైనా జాలీ, దయ, మానవత్వం చూపించడం లేదని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ వ్యవస్థాపకులు భద్రమోని పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం చిక్కడపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల వ్యతిరేక చర్యపై ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వతంత్రం వచ్చి 78 ఏళ్ల పాలనలో కక్ష సాధింపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్ప ఇంకెవరూ లేరన్నారు. గతంలో తనకు జరిగిన అవమానాన్ని ఇప్పుడు గుర్తు చేసుకుని సినిమా ఇండస్ట్రీ మొదలు ఎంపీ, ఎమ్మెల్యేలు, నాయకులు, సామాన్య ప్రజలు దాకా హైడ్రా కార్యక్రమం తీసుకువచ్చి అక్రమ కట్టడాలను తొలగిస్తున్నావు వీటిని మేము స్వాగతిస్తున్నామన్నారు. మూసీ నాలా సుందరీ కరణ పేరుతో ఎఫ్టీఎల్ భూములు



పేరుతో ప్రభుత్వ భూములను ఆక్రమణలకు గురైన అని చెప్పి వారు నిర్మించుకున్న ఇండ్లను కూల్చేస్తున్నావు, బడా బాబుల ఇళ్లను కూల్చితే తప్పులేదు, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న పేద ప్రజల జోలికి ఎందుకు వస్తున్నావ్ అని ప్రశ్నించారు. పేదలు మూసీలో ఇండ్లు నిర్మించుకోవడానికి ముందు అన్ని రకాల పర్మిషన్లు ఇచ్చిన అధికారులను విచారించి, వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. మూసీ పరివాహక ప్రాంతం ప్రజలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే కూల్చివేతలు మొదలుపెట్టాలి అని అన్నారు. పేదలు బిక్కు బిక్కు మని ఏడుస్తూ కన్నీరు పెట్టుకుంటున్న జాలీ, దయా, మానవత్వం, కనికరం లేని మీ ప్రభుత్వానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా ఏముందని అన్నారు. పేదలకు పునరావాసము కల్పించుకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని, రాబోయే మున్సిపల్ స్థానిక ఎన్నికల్లో మీకు ఓటమి తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి గోవిందు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను

కలిసిన ట్రస్మా నూతన కార్యవర్గం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటీవల ఏర్పాటైన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర నూతన కార్యవర్గం.. తెలంగాణ రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్‌ను వారి కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో బడ్జెట్ పాఠశాలల సమస్యలను వివరించినట్లు ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎన్.రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించి, కార్పొరేట్ పాఠశాలలను నియంత్రించాలని కోరినట్లు చెప్పారు. ఇందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా గౌరవాధ్యక్షులు కందాల పాపిరెడ్డి, స్పోక్స్ పర్సన్ చింతల రామచందర్, పి.రామ్ నర్సయ్య, బానాల రాఘవ, జయరాం, ప్రసాద్, వెంకటేశ్వరరావు, రాష్ట్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

- వయోవృద్ధుల సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరామ్

నవతెలంగాణ - ధూల్ పేట్

వయోవృద్ధుల అవసరాలను గుర్తించి, వారి హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. డెవలప్మెంట్ ఆఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలో మంగళవారం కోఠిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) ఆడిటోరియంలో అధ్యక్షుడు చొక్కా రావు అధ్యక్షతన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన, జస్టిస్ పొనుగంటి నవీన్ రావు లు హాజరై ప్రసంగించారు. అంతకు ముందు సంఘం ఆధ్వర్యంలో వారికి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో ప్రతి వర్గానికి తమదైన హక్కులు ఉంటాయని... ఆ హక్కులను గౌరవించడం మనందరీ బాధ్యత అన్నారు. మన రాజ్యాంగం, చట్టాలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత మనుషులందరూ సమానమని భావించే సంస్కృతి ఏర్పడిందన్నారు. ఈ సమానత్వ భావనను కాపాడుకోవాల్సిన అవసరం ఉందిని పేర్కొన్నారు. అంధులు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రభుత్వం మరింత సదుపాయాలు కల్పించాలని...వారి



సామర్థ్యాలను గుర్తించి, వారికి అవకాశాలు అందించడంలో ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని సూచించారు.

జస్టిస్ నవీన్ రావు మాట్లాడుతూ..అంధులు, వృద్ధుల అభ్యున్నతి చొక్కా రావు చేస్తున్న కార్యక్రమాల పట్ల అభినందనలు వ్యక్తం చేశారు. సాంఘికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని వారి అభివృద్ధికి తాను ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. జీవితాంతం తమ పిల్లల కోసం కష్టపడిన తల్లిదండ్రులు, వయోవృద్ధులు అయ్యాక పిల్లలు వారి సంరక్షణను విస్మరించడం బాధాకరం అని తెలంగాణ హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పి. నవీన్ రావు అన్నారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని తెలిపారు. తనవంతు సహాయంగా 50 వేల రూపాయలను విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్వేత, సుధాకర్ రావు, అనిత, సాయన్న ప్రభాకర్, రామకృష్ణారెడ్డి, విజయ్ కుమార్, అజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం-సంరక్షణకు అధిక ప్రాధాన్యత

- ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ వేద ప్రకాష్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రతి పేషేంట్‌కు మెరుగైన వైద్యంతో పాటు, అతని సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ వేద ప్రకాష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ 50 ఏళ్ల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ప్రముఖ వైద్యులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులతో సహా 350 మంది విశిష్ట అతిథులు హాజరయ్యారు. మొదటగా జ్యోతి ప్రజ్వలనతో సాంస్కృతిక నృత్యంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద ప్రకాష్ మాట్లాడుతూ 1974లో అందరికీ అందుబాటులో ఉండే అధిక నాణ్యత ఆర్థోపెడిక్ కేర్‌ను అందించాలనే లక్ష్యంతో స్థాపించిన ఉదయ్ క్లినిక్ నేడు ఈ స్థాయికి చేరిందన్నారు .హాస్పిటల్ డైరెక్టర్, స్పైన్ సర్జరీ చీఫ్ డాక్టర్ రాఘవ దత్ ములుకుట్ల మాట్లాడుతూ హాస్పిటల్లో ఇన్నోవేషన్, మెడికల్ ఎక్సలెన్స్‌పై ప్రత్యేక దృష్టి



పెట్టమన్నారు. ఉదయ్ ఓమ్నిలో పేషేంట్‌లకు ఆధునాతన వైద్యాన్ని అందిస్తూ వారి ఆరోగ్యం మెరుగుపడేలా కృషి చేస్తున్నామన్నారు. చీఫ్ జాయింట్ స్పెషలిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ ఉదయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉదయ్ ఓమ్నీ హాస్పిటల్ ఆర్థోపెడిక్ కేర్‌లో జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలలో ట్రయల్‌బ్లేజర్‌గా ముందుందన్నారు. అత్యంత ప్రత్యేకమైన సంరక్షణను అందించడంలో హాస్పిటల్ ఖ్యాతి దేశ వ్యాప్తంగా పేరు తెచ్చుకుందని పేర్కొన్నారు. అనంతరం 50 ఏళ్లుగా హాస్పిటల్ లో సేవలందిస్తున్న డాక్టర్లను, సిబ్బందిని సన్మానించారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

నవతెలంగాణ - ముషీరాబాద్

దోమలగూడ గోశాల సమీపంలో ఇటీవల హత్య గావించబడ్డ మహమ్మద్ బషీర్ అనే వ్యక్తిని హత్య చేసిన నిందితుడిని దోమలగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహమ్మద్ బషీర్, మహమ్మద్ ఫహీముద్దీన్ అలియాస్ ఫహీమ్ అనే ఇద్దరు స్నేహితులు ముషీరాబాద్ బోలక్ పూర్‌లోని ఇందిరానగర్ స్క్రాప్ షాపుల్లో రోజు కూలీలుగా పనిచేస్తున్నారు. ఇద్దరు స్నేహితులు ప్రతిరోజు కవాడిగూడ ని కెవికె వైన్స్ లో మద్యం సేవిస్తూ వుంటారు. గత కొన్ని రోజుల క్రితం ఇద్దరి మధ్య మద్యం మత్తులో గొడవ జరగగా వైన్స్ ఆవరణలో ఘర్షణకు దిగారు. ఫహీమ్ అనే వ్యక్తి తన స్నేహితుడు బషీర్ పై వ్యక్తిగత పగ పెంచుకొని గత మూడు రోజుల క్రితం బషీర్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. వెంటనే పథకం ప్రకారం గత శనివారం రోజున కెవికె వైన్స్ లో ఎప్పటిలాగే ఇద్దరు మద్యం సేవించి మూత్ర విసర్జన కోసం నిర్మానుష ప్రాంతమైనటువంటి దోమలగూడ గోశాల ప్రాంతానికి చేరుకున్నారు. పథకం ప్రకారం ఫహీమ్ తన మిత్రుడు బషీర్ పై దాడికి పాల్పడి నుదుటిపై గాయపరిచాడు. వెంటనే తన వెంట తెచ్చుకున్న బిన్ కట్టర్ (రేడియం కట్టర్)తో గొంతుపై కోసి దారుణంగా హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. నిందితుడి కోసం గాలించిన టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డిలు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మతోన్మాద ఫాసిజాన్ని ప్రతిఘటించండి

- సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సెంట్రల్ పొలిట్ బ్యూరో సభ్యులు పోటు రంగారావు

నవతెలంగాణ-ముషీరాబాద్

దేశానికి ప్రమాదకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజాన్ని దేశంలోని లౌకిక, ప్రగతిశీల, విద్యార్థి శక్తులంతా ఐక్యంగా ప్రతిఘటించాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర పోలీస్ బ్యూరో సభ్యులు పోటు రంగారావు పిలుపునిచ్చారు. మంగళవారం విద్యానగర్‌లోని మార్క్స్ భవన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రగతిశీల విద్యార్థి సంఘాల ముఖ్య ప్రతినిధుల విస్తృత స్థాయి సమావేశం ప్రియంబసు (పశ్చిమబెంగాల్), పెద్దింటి రామకృష్ణ (తెలంగాణ), మనోజ్ టిక్రి (అస్సాం)ల అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందు నామాల ఆజాద్ విద్యార్థి అమరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టాడు. విద్యార్థి ప్రతినిధులు అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం పోటు రంగారావు మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాద సంస్థలను విచ్చలవిడిగా పెంచి పోషించడం వలన దేశ లౌకిక వ్యవస్థ, ప్రజల ప్రజాస్వామిక హక్కులు ప్రమాదంలో పడుతున్నాయని ఆరోపించారు. దేశభక్తి ముసుగులో మత భక్తిని పెంచి పోషిస్తూ, దేశంలోని విద్యార్థి, యువతకు కులం, మతం అనే రంగు పులిమి, భావిభారత పౌరులను కుల, మతోన్మాదులుగా తయారు చేస్తూ దేశ భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతున్నారని అన్నారు. దేశ ప్రజల కనీస అవసరాలు తీర్చకుండా, వారు ప్రశ్నించకుండా అందర్నీ మతం మత్తులో ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి యువతకు విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. దేశ లౌకిక వ్యవస్థకు ప్రజల ప్రజాస్వామిక హక్కులకు, ప్రజల ఐక్యతకు ప్రమాదకరంగా మారుతున్న మతోన్మాద ఫాసిజాన్ని ప్రగతిశీల విద్యార్థులంతా సంఘటితంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ మాజీ నాయకులు మస్ లైన్ పార్టీ గ్రేటర్ హైదారాబాద్ కార్యదర్శి హన్మేష్ మాట్లాడుతూ.. దేశ వ్యాప్త విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఐక్యంగా పోరాడాలని, శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజం స్థాపన కొరకు విద్యార్థి లోకం నడుం బిగించాలని పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో న్యూ అస్సాం విద్యార్థి సంఘం అధ్యక్షులు మనోజ్ టిక్రి, పశ్చిమ బెంగాల్ విద్యార్థి నేతలు అహిర్,అని నందిత , కర్ణాటక విద్యార్థి సంఘం నేత తిమ్మన్న, మహారాష్ట్ర విద్యార్థి నేత హనుమంతు హుండే, డిల్లి విద్యార్థి నేత తిరుపతి, ఒడిస్సా విద్యార్థి నేత భవాని , పీడీఎస్‌యూ ఆంధ్రప్రదేశ్ నేత రాజేష్, తెలంగాణ నేతలు నరసింహ రావ్, భాస్కర్, నరేందర్, సాయి కుమార్, అఖిల్, ప్రవీణ్ , సురేష్, వెంకటేష్, సంధ్య, కావ్య రాకేష్, కుమార్, లక్ష్మన్, అజయ్, మధు, సంజీవ్, మారుతి, దీక్షిత పాల్గొన్నారు.



నవంబర్ 8న నిజాం కాలేజీ గ్రాడ్యుయేషన్ డే



- కళాశాల ప్రిన్సిపాల్ బి.భీమా

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నవంబర్ 8న నిజాం కళాశాల మూడవ గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తున్నట్లు నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. భీమా తెలిపారు. మంగళవారం కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను కళాశాల అధికారులతో కలిసి ప్రిన్సిపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం కళాశాలకు యూజీసీ నుంచి అటానమస్ స్టేటస్ ఉందని, ఈ క్రమంలోనే అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులకు సిలబస్ నుంచి మొదలుకుని పరీక్షల నిర్వహణ, జవాబు పత్రాల మూల్యాంకన, ఫలితాల విడుదల వరకు నిజాం కళాశాల నుంచి స్వతంత్రంగా ప్రత్యేకంగా జరుగుతుందన్నారు. నవంబర్ మాసంలో నిర్వహించనున్న మూడవ గ్రాడ్యుయేషన్ డేలో ప్రముఖులు, ముఖ్య అతిథులు, అలాగే ఓయూ వైస్ చాన్సులర్ చేతుల మీదుగా అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో మొదటి మార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పథకాలను బహుకరించనున్నట్లు వివరించారు. ఈ గ్రాడ్యుయేషన్ డేలో 23 బంగారు పతకాలను మెరిట్ విద్యార్థులకు అందించనున్నామని తెలిపారు. అలాగే డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్స్‌ను ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎగ్జామ్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ ఎం.రాములు, అడిషనల్ కంట్రోలర్ డాక్టర్ కె.శ్రీనివాస్, డాక్టర్ శశికాంత్, డాక్టర్ హిమబిందు, నిజాం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉపేందర్, కళాశాల ఎగ్జామ్స్ కంట్రోలర్ డాక్టర్ చాంద్ పాషా, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రేణుక, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ మెలిసా, కెమిస్ట్రీ హెడ్ డాక్టర్ రాధిక, ఎగ్జామ్స్ ఆఫీసర్స్ డాక్టర్ పి.మనోహర్, డాక్టర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సివరేజీ సమస్యల

పరిష్కారంపై దృష్టి సారించాలి

కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ - ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్‌లో ఉన్న సెవరేజి సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ అన్నారు. డివిజన్లోని హరిత అపార్ట్మెంట్ వీధిలో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ పావని సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం సమస్యక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్య చాలా ఏళ్లుగా ఉందని, శాశ్వత పరిష్కారానికి నూతన పైప్లైన్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. డ్రైనేజీ నీరు రోడ్లపై పారకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలకృష్ణ (గోపి), ఆనంద్ రావు, గ్యనేశ్, అపార్ట్మెంట్స్ వాసులు రామకృష్ణ, నర్సింహ, శారద, పద్మావతి, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



డివిజన్ అభివృద్ధిపై దృష్టి సారించండి

- కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట డివిజన్ పరిధిలోని వివిధ పెండింగ్ పనుల, నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని కోరుతూ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మంగళవారం సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లోని పలు అభివృద్ధి కార్యక్రమాల పెండింగ్ పనులకు సంబంధించిన వివరాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అంబర్‌పేట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, తిరుపతి, సంతోచారి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక. బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ. ఇదో పూల పండుగ, ప్రకృతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడుతూ పాడుతూ, తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ.



సమిష్టి పండుగ బతుకమ్మ

ఆశ్వయుజ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిదిరోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయి. ఈ తొమ్మిది రోజుల పాటు మహిళలు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో పూజిస్తారు. అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారు. ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి.



తొమ్మిది రోజుల సంబరం

ఎంగిలిపూల బతుకమ్మగా మొదటి రోజు ఉదయం బతుకమ్మలను పేర్చి పూజిస్తారు. నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి ప్రసాదం తయారు చేస్తారు. రెండవ రోజు ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు అటుకుల బతుకమ్మను జరుపుకుంటారు. అటుకులు, పప్పు, బెల్లంతో నైవేద్యం తయారు చేస్తారు. మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మతో మహిళలు సంబరాలు చేసుకుంటారు. ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేస్తారు. నాలుగవ రోజు నానుబియ్యం బతుకమ్మను జరుపుకుంటారు. నానబెట్టిన బియ్యం, బెల్లం, పాలు కలిపి నైవేద్యం తయారుచేసి వేడుక చేసుకుంటారు. ఇక ఐదవ రోజు అట్ల బతుకమ్మ. ఆ రోజు నైవేద్యంగా అట్లను, దోసెలను పెట్టి పూజిస్తారు. ఆరవ రోజు బతుకమ్మను జరుపుకోరు. ఆరోజు అలిగిన బతుకమ్మ పేరుతో సంబరాలకు దూరంగా ఉంటారు. మళ్లీ ఏడవ రోజు వేపకాయల బతుకమ్మతో వేడుక చేసుకుంటారు. వేప పండ్లలా బియ్యం పిండిని చుట్టి, వాటిని బాగా వేయించి నైవేద్యం చేస్తారు. 8వ రోజు వెన్నముద్దల బతుకమ్మతో సంబరాలు జరుపుకుంటారు. వెన్న, నువ్వులు, బెల్లం కలిపి నైవేద్యంగా తయారుచేస్తారు. తొమ్మిదవ రోజు చివరగా అత్యంత ముఖ్యమైన సద్దుల బతుకమ్మను జరుపుకుంటారు. ఆశ్వయుజ అష్టమి నాడు అంటే దుర్గాష్టమి నాడు ఐదు రకాల నైవేద్యాలతో సద్దుల బతుకమ్మను గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకుంటారు. ఆరోజు పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరి అన్నం, నువ్వుల అన్నం తయారు చేస్తారు. ఈ తొమ్మిది రోజులు తయారు చేసే ప్రసాదాలలో రక రకాల తృణధాన్యాలను వినియోగిస్తారు.

తారతమ్యం లేకుండా

రాగిపళ్లెంలో తంగేడు ఆకులు అమర్చి వాటిపై తంగేడు పూల కట్టలు పేర్చి, మధ్య మధ్యలో ఇతర పూలను వినియోగిస్తూ కలర్ ఫుల్‌గా బతుకమ్మను పేరుస్తారు. ముఖ్యంగా బతుకమ్మను పేర్చడానికి తంగేడు, గునుగు, కట్ల పూలను ఎక్కువగా ఉపయోగిస్తారు. పువ్వులతో చక్కగా బతుకమ్మను త్రికోణాకారంలో పేర్చి దానిపై పసుపుతో గౌరమ్మను తయారుచేసి పెడతారు. సాయంత్ర సమయంలో అందరూ తమ బతుకమ్మలను తీసుకుని, ఒక్క చోట చేరి ఆడి పాడి ఆపై బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తారు. ప్రసాదాలను మహిళలు ఒకరికొకరు పంచుకుంటారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం అంటూ పళ్లెంలో తెచ్చిన నీళ్లతో వాయినాలు ఇచ్చి పుచ్చుకుంటారు. ఇలా ఈ ఊరు ఆ ఊరు అన్న తేడా లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంబరాన్ని తాకుతాయి. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ ఒక్క చోట చేరి ఆడి పాడి సంతోషంగా గడుపుతారు.

బతుకమ్మ పాటలు

ఆచారాలు, సాంప్రదాయాలు, పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలను పాడతారు. బతుకమ్మ పాటలలో పురాణ, ఇతిహాస కథలు మొదలుకొని తెలంగాణ వీరుల కథలు, జానపద ఇతివృత్తాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా బతుకమ్మ పాటల్లో తెలంగాణ సంస్కృతి ప్రతిబింబిస్తుంది. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో' అంటూ పాడే పాటలు మొదలుకొని 'ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క జాములాయె చందమామ, కోసలాదేశుండు నుండి ఉయ్యాలో దశరధ రాముండు ఉయ్యాలో, చిత్తూ చిత్తూల బొమ్మ శివుడీ ముద్దుల గుమ్మ' అంటూ పాటలు మహిళల నోటి నుండి జాలువారుతాయి. ఇంత చక్కని, అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన, అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ ఒక్కటే అని చెప్పటం తెలంగాణాకే గర్వకారణం.

పూలకు ప్రత్యేకతలెన్నో...

బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి ఉపయోగించే పూలకు కూడా ఒక విశేషం ఉంది. ఔషధ గుణాలు ఉన్న పువ్వులను బతుకమ్మలుగా పేర్చడం కోసం ఉపయోగిస్తారు. తంగేడు, గునుగు, బంతి, చేమంతి, కట్ల, సంపెంగ, మొల్ల, సీత జడలు, రుద్రాక్ష, పోక బంతి, మల్లె, మందార, మరువం, పారిజాతం, కమలం, తామర, గన్నేరు గుమ్మడి, గులాబీ, పట్టుకుచ్చులు పూలతో చక్కగా బతుకమ్మలను పేర్చి బతుకమ్మ సంబరాలను జరుపుకుంటారు. బతుకమ్మ సంబరాలలో భాగంగా మహిళలు చక్కగా ముస్తాబై ఎంతో అందంగా తయారుచేసిన బతుకమ్మలను తీసుకొని వీధుల్లో గుంపుగా కూడి సంబరాలు జరుపుకుంటారు. చిన్న, పెద్ద, ముసలి, ముతక తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఈ సంబరాలలో పాలుపంచుకుంటారు. తెలంగాణ సంస్కృతిని, తెలంగాణ గ్రామీణ జీవనాన్ని ప్రతిబింబించేలా జానపదాలను పాడుతూ ఈ పండుగ జరుపుకుంటారు.



సమరాంగనవై బతుకమ్మా!

నింగిన సగమై నేలన సగమై
మానవ జాతి జన్మకు నీవై
నిలిచిన తల్లీ బతుకమ్మా
బతకాలి... బతకమ్మా!

ఇంటికి దీపం వెలుగే నీవై
కరుణనిండిన హృదయం నీవై
శ్రమలకు నీవే ఆశ్రయమై
కదిలేవమ్మా బతుకమ్మా
బతకాలీ... బతకమ్మా!

పుట్టినింటినీ మెట్టినింటినీ
కాచే ధైర్యం నీదమ్మా
అనుబంధాలకు ఆత్మీయతకు
నెలవైనావే బతుకమ్మా
బతకాలీ.. బతకమ్మా!

పొలాలలో పనితలాలలో
చెమటను చిందే అందం నీది
పదవులలో ప్రతిపనిలోనూ
ప్రతిభకు నీవే పేరమ్మా
బతకాలీ... బతకమ్మా

తల్లిగ చెల్లిగ ఆలిగ నీవే
జీవితమంతా ధారపోసేవు
అయినా భేదం చూపేలోకం
మారాలంటూ పోరాలమ్మా
బతకాలీ... బతకమ్మా!

అన్యాయాలూ అకృత్యాలు
నీపై జరిగే దౌర్జన్యాలూ
అంతం చేసే పంతంనీవై
శక్తివంతమై ఎదగాలీ
బతకాలీ... బతకమ్మా!

మతాల మాటున అసమానతకు
గురిచేసే ఈనాటి మనువులా
మోసపు మాటల బలికావొద్దు
చైతన్యానికి చేవవు నీవై
బతకాలీ... బతకమ్మా!

తంగెడు పూలు పేర్చే రీతిగ
మనసున బలాన్ని పేర్చాలి
పాటలు పాడే గొంతే ప్రశ్నయి
ఆటల చేతులే పిడికిళ్లయి
సమరాంగనవై బతకాలీ
బతకాలీ... బతకమ్మా!

- కె.ఆనందాచారి

నగరంలో డీజేలపై నిషేధం

(మొదటిపేజీ తరువాయి)

డయల్ 100కు ఫిర్యాదులు పెరగడంతో డీజేలపై నిషేధం విధించింది. ఈ మేరకు డీజేల అంశంపై ఇటీవల బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నగర కొత్వాల్ సీవీ ఆనంద్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలో డీజేల నియంత్రణ అవసరాన్ని వివరిస్తూ సీవీ ఆనంద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ క్రమంలో మంగళవారం ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. రెండేండ్లుగా డీజేలతో పెద్దఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని తెలిపారు. మతపరమైన ర్యాలీలు, శోభాయాత్రల్లో డీజేలు, క్రాకర్స్ కాల్చడం నిషేధమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 24గంటలు నిషేధాజ్ఞలు ఉంటాయన్నారు. పరిమిత స్థాయిలో మాత్రమే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతిస్తామన్నారు. వివిధ కార్యక్రమాల నేపథ్యంలో సౌండ్ సిస్టమ్‌ను కావాలనుకునే నిర్వాహకులు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి విధిగా క్లియరెన్స్ తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మొత్తం నాలుగు జోన్ల పరిధిలో సౌండ్ సిస్టమ్‌ను ఉదయం 75 డెసిబెల్స్‌కు మించి వాడకూడదని, రాత్రి వేళల్లో 40 డెసిబెల్స్‌కు మించి సౌండ్ పెట్టరాదని సూచించారు. ఇండస్ట్రీయల్ ఏరియాలో ఉదయం 75 డీబీలు, రాత్రి వేళల్లో 70, కమర్షియల్ ఏరియాలో ఉదయం 65, రాత్రి 55, రెసిడెన్సీ ఏరియాలో ఉదయం 55, రాత్రి 45, సైలెన్స్ జోన్‌లో ఉదయం 50 డీబీ, రాత్రి సమయంలో 40 డీబీలుగా ఉండాలన్నారు. మతపరమైన ర్యాలీల్లో టపాసులు కాల్చడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే నుంచి చర్యలు తీసుకుంటామన్నారు. డీజేలు, బాణాసంచా వాడితే 5 ఏండ్ల జైలు శిక్షతోపాటు రూ.లక్ష జరిమానా విధిస్తామని సీపీ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ముగిసిన జమ్మూకాశ్మీర్ పోలింగ్



(మొదటిపేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తయింది.రాత్రి 7 గంటల వరకు మూడో దశ ఓటింగ్‌లో 65.58 శాతం ఓటింగ్ నమోదైంది. అయితే తుది గణాంకాలు వచ్చే సరికి ఓటింగ్ శాతం మారవచ్చని ఎన్నికల అధికారులు వెల్లడించారు..మూడో దశలో 415 మంది అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది.

బ్యాంకాక్‌లో ఘోరం

(మొదటిపేజీ తరువాయి)

జరిగిన సమయంలో బస్సులో మొత్తం 44 మంది ప్రయాణిస్తున్నారు. థాయ్‌ల్యాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా మృతులకు సంతాపం తెలిపారు. విద్యార్థులు ట్రిప్‌కు వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకొంది.

థాయ్‌ల్యాండ్ రవాణశాఖా మంత్రి ఈ ప్రమాదం వివరాలను వెల్లడించింది. "మొత్తం 44 మంది బస్సులో ప్రయాణిస్తున్నట్టు తెలిసింది. వీరిలో 38 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు ఉన్నారు. ఇప్పటివరకు 16 మంది విద్యార్థులు, ముగ్గురు టీచర్లను రక్షించారు. మిగిలిన వారి విషయంపై ఇంకా స్పష్టత లేదు" అని పేర్కొన్నారు. ఇటీరియర్ మంత్రి అనుటిన్ చర్నవిరకుల్ మాట్లాడుతూ మృతుల సంఖ్యను ఇంకా ధ్రువీకరించలేమని పేర్కొన్నారు. ఘటనా స్థలంలో దర్యాప్తు ఇంకా పూర్తి కాలేదన్నారు. ప్రమాదం నుంచి బయటపడిన వారి సంఖ్య ఆధారంగా.. 25 మంది చనిపోయి ఉండొచ్చన్నారు. ప్రమాదం జరిగి గంటలు గడుస్తున్నా.. మృతదేహాలు ఇంకా బస్సులోనే ఉండిపోవడం గమనార్హం. ఈ ప్రమాదంపై ఆన్‌లైన్‌లో పోస్టు అయిన వీడియోల్లో బస్సు నుంచి నల్లటి పొగ, భారీగా మంటలు ఎగసిపడుతున్నట్టు తెలుస్తోంది. విద్యార్థుల వయస్సు ఇతర వివరాలు వెల్లడికావాల్సి ఉంది. ఒక టైరు పేలిపోయినట్టు కొందరు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న ఓ సంస్థ తాము 10కిపైగా మృతదేహాలను చూసినట్టు ఫేస్‌బుక్‌లో పేర్కొంది.

అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మూసీ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రత్యక్ష ఉద్యమం చేస్తామని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ ప్రజలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ఎందుకంత కోపం పెంచుకున్నారో అర్థం కావడం లేదన్నారు. నల్లగొండపై బీఆర్ఎస్ నేతలు విషం చిమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ వ్యతిరేకులతో పోరాడినట్టే...ఇప్పుడు మూసీ అభివృద్ధి నిరోధకులతో పోరాడాల్సి వస్తున్నదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు దానికి చైర్మెన్‌ను నియమించిందెవరని ప్రశ్నించారు. అందుకు విధి, విధానాలను రూపకల్పన చేసిందెవరని ప్రశ్నించారు. ఆ పేరుతో బీఆర్ఎస్ నేతలు వెయ్యి కోట్లు మింగారని విమర్శించారు. అయినా బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మరోవైపు తమది జనతా గ్యారేజ్ అంటూ గొప్పలు చెప్పడం కాదనీ, తెలంగాణ భవన్‌లో జనాన్ని ముంచే గ్యారేజీని నడుపుతున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని మంత్రుల క్వార్టర్స్‌లో మంత్రి కోమటిరెడ్డి విలేకర్లతో మాట్లాడారు. మూసీ నదిని ఇప్పటికైనా శుద్ధి చేయకపోతే మనిషన్నవాడు మిగలడని చెప్పారు. మూసీని ప్యూరిఫైయర్ రివర్‌గా మార్చాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజాకోణంలో ప్రతిపక్ష బీఆర్ఆర్ ఆలోచించాలని కోరారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు మానవత్వం లేదని విమర్శించారు. నల్లగొండ జిల్లా గ్రౌండ్ వాటర్‌లో ఫ్లోరైడ్ ఎక్కువని తెలిపారు. పదేండ్లపాటు రాష్ట్రాన్ని పాలించి లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. 'మూసీలో పారేది విషపు నీళ్లు.తెలంగాణ వచ్చాక మూసీ స్థితి మారుతుందని అనుకున్నాం.మూసీ కోసం కేటీఆర్ వెయ్యి కోట్ల అప్పు తెచ్చారు. అయితే మూడు నాలుగు కోట్లు పెట్టి వాళ్లు విల్లా కొనుక్కుంటే, గుడిసె వేసుకుని నివాసం ఉంటున్న వాళ్లు మూసీ పక్కన ఇబ్బందులు పడుతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్‌కి గోదావరి జలాలు...నల్లగొండకు మురికి నీళ్లా?

మూసీ అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సిద్ధిపేట, సిరిసిల్ల, గజ్వేల్ ప్రజలు గోదావరి జలాలతో సంతోషంగా ఉండాలా? నల్లగొండ ప్రజలు మూసీ మురికి నీళ్లతో చావాలా? ఇదేనా బీఆర్ఎస్ విధానం అని ప్రశ్నించారు.

మూసీ నీళ్లను అమెరికా తీసుకెళ్లి టెస్ట్ చేయించాలని డిమాండ్ చేశారు. 'జిల్లా పరిషత్ బడుల్లో చదివిన తమకు ఇంత తెలివి ఉంది. అమెరికాలో చదువుకున్న అని చెప్పుకుంటున్న కేటీఆర్ తెలివి ఏమైంది? నల్లగొండలో మీ బంధువులు లేరా? నల్లగొండపై ఎందుకు కక్ష కట్టారు? కేటీఆర్‌ను చూస్తే చాలా కోపం వస్తుంది. మూసీ వల్ల కలిగే ఇబ్బంది తెలుసుకుంటే జర్నలిస్టులు వెళ్లి కేసీఆర్‌ను కొడుతారు' అని చెప్పారు.

మూసీపై ప్రజాభిప్రాయ సేకరణకు రండి

మూసీపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్దాం..రండి అంటూ మాజీ సీఎం కేసీఆర్‌కు కోమటిరెడ్డి సవాల్ విసిరారు. 'బస్సు పెడుతా, నేను మీతో పాటే వస్తా.. మూసీ గురించి మాట్లాడితే ప్రజలు చెప్పులతో కొడుతారు. ప్రజలను ఎందుకు రెచ్చగొడుతున్నారు. తిన్నది అరగడం లేదా కేటీఆర్, హరీశ్ దోచుకున్న పైసలతో ఏదైనా బిజినెస్ చేసుకోండి. ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. నేను 25 ఏండ్ల కింద మూసీ కోసం 11 రోజులు దీక్ష చేశాను. నా దీక్షకు ప్రొఫెసర్ జయశంకర్ మద్దతు తెలిపారు. వర్షం పడితే రాజ్‌భవన్ ముందు కార్లు మునిగిపోతున్నాయి. అట్లనే ఉండాలా?' అని ప్రశ్నించారు. మూసీ దగ్గర ఉంటే రోగాలు వస్తాయని ప్రజలకు చెప్పాలనీ, ఇల్లు పోయిన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేయాలని కోరండి తప్ప ప్రజలను రెచ్చగొట్టొదని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ వచ్చి మూసీ ప్రక్షాళనపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. ఆయన అసెంబ్లీకి వస్తే లేవకుండా చేస్తానన్నారు.

కేసీఆర్, కేటీఆర్ మా ఊరిలో బస చేద్దాం. మా ఊరిలో టిఫిన్ కూడా చేయలేవు. మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అని గుర్తు చేశారు. కాళేశ్వరం ఒక తుగ్లక్ పని అనీ, మల్లన్న సాగర్ నిర్వాసితులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసిందో చూశామన్నారు. 'మూసీ పరిస్థితి ఎలా ఉందో కేసీఆర్ దగ్గర ఓఎస్‌డీగా పని చేసిన ప్రియాంక వర్గీస్‌ను అడగాలనీ, లేదా ఉస్మానియా ప్రొఫెసర్ వెంకటేశ్వర్లును అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఎంత ఖర్చయినా పెట్టి మూసీని ప్రక్షాళన చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. 'ఇంజనీర్లు కోర్టుకు వెళ్ళే పరిస్థితి ఎప్పుడైనా ఉండేదా? డీపీఆర్ రెడీ కాకుండా అవినీతి ఎక్కడవుతుంది? కేటీఆర్ మెంటల్ గాడు. డాగ్ వ్యాన్‌లో కుక్కలను వేసినట్టు కేటీఆర్‌ను వేయాలి' అని ఘాటుగా స్పందించారు.

పేదలు చేసిన తప్పేంటి..?

నవతెలంగాణ- అంబర్‌పేట/ముషీరాబాద్

'హైదరాబాద్‌లో పేదలు చేసిన తప్పేంటి..? మీకు ఓటు వేయకపోవడమేనా..? ఇండ్ల కూల్చివేతలపై ఎంపీ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడుతలేరు..? సీఎం రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి కలిసి పేదలను ఆగం చేద్దామని మాట్లాడుకున్నారా..?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ప్రశ్నించారు. పేదలు దసరా పండగ కూడా సంతోషంగా జరుపుకోలేని దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. మంగళవారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట నియోజకవర్గం గోల్నాక డివిజన్ పరిధిలోని తులసీరాంనగర్‌లో ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేశ్, సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్లతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం మూసీ కూల్చివేతల బాధితులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వచ్చి పది నెలలు అయింది.. హైదరాబాద్‌లో ఒక్క ఓటు కూడా రాలేదని మీ బతుకులను ఆగం చేస్తున్నారు.. పింఛన్లు రూ.4వేలు చేస్తా అన్నారు. ఆరు గ్యారంటీలు ఇస్తా అన్నారు.. ఏమీ ఇవ్వలేదు.. పైగా మూసీలో దోచుకో, ఢిల్లీలో పంచి పెట్టు అన్నట్టుగా సీఎం కొత్త దుకాణం తెరిచారు. ఇక్కడ 38 ఇండ్లకు రంగులు వేశారట.. ఏ ఇంటికి కష్టం వచ్చినా పక్కింటి వాళ్లు అడ్డుకోవాలి. బుల్డోజర్‌ను బొంద పెట్టాలి. ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు.. ఇందిరమ్మ చెప్పారా..? సోనియమ్మ చెప్పారా.. ఇండ్లు కూల్చాలని.. ఎవరి కోసం పేదల ఇండ్లను కూలుస్తున్నారు..? గంగా నది ప్రక్షాళన కోసం 2400 కిలోమీటర్లు ఉన్న ప్రాజెక్ట్ రూ.20 వేల కోట్లతో కేంద్రం చేపట్టింది. కానీ మూసీ నదిని లక్షా 50 వేల కోట్లతో శుద్ధి చేస్తామంటూ.. దోచుకోవడానికి సిద్ధమయ్యారు.." అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీకు కష్టం వస్తే ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ కార్పొరేటర్లు అండగా ఉంటున్నారు.. కానీ, మీ ఓట్లతో గెలిచిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎక్కడ ఉన్నారు" అని ప్రశ్నించారు. గల్లీలో తిట్టుకుంటూ ఢిల్లీలో మాత్రం రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఒక్కటై పేదల ఇండ్లను కూల్చడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. మూసీ పరివాహక ప్రాంత సొమ్మును ఢిల్లీకి తాకట్టు పెట్టడానికి ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్‌గౌడ్, దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, పద్మా వెంకటొరెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మావతి దుర్గ ప్రసాద్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్, చంద్రమోహన్, ఎర్ర భీష్మ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ కారును అడ్డుకున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మూసీ కూల్చివేతలపై బాధితులను పరామర్శించడానికి వచ్చిన మాజీ మంత్రి కేటీఆర్‌కు విద్యానగర్ హిందూ మహావిద్యాలయ చౌరస్తా వద్ద నిరసన సెగ తగిలింది. మంత్రి కొండా సురేఖకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ కారును అడ్డుకున్నారు. కేటీఆర్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. అడ్డు తప్పుకోవాలని పోలీసులు ఎంత చెప్పినా వినకపోవడంతో కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. కొందరు కేటీఆర్ వాహనంపైకి ఎక్కారు. దాంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టి కేటీఆర్ కాన్వాయ్‌ను ముందుకు పంపించారు. ఇదిలా ఉండగా బాధితులతో సమావేశం అనంతరం కేటీఆర్ ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాసానికి వెళ్లారు.

పేదల జోలికొస్తే ఊరుకోం

(మొదటిపేజీ తరువాయి)

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈనెల 8 నుంచి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మూసీ పరివాహక ప్రాంతాలతో పాటు హైడ్రా కూల్చివేతలను పరిశీలించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి బడులకు దసరా సెలవులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు బుధవారం నుంచి దసరా సెలవులు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ అకడమిక్ క్యాలెండర్‌లోనే ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 14వ తేదీ వరకు దసరా సెలవులుంటాయి. అదేనెల 15న పాఠశాలల్లో విద్యార్థులకు తిరిగి తరగతులు ప్రారంభమవుతాయి. ఈనెల ఆరు నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కాలేజీలకు దసరా సెలవులుంటాయి. 14న జూనియర్ కాలేజీల్లో తరగతులు ప్రారంభమవుతాయి.

ప్రతి కుటుంబానికి డిజిటల్ హెల్త్ కార్డు

(మొదటిపేజీ తరువాయి)

పూర్తిగా పట్టణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు వార్డులు లేదా డివిజన్లను ఎంచుకోవాలని సూచించారు. ఈ నెల మూడు నుంచి ఏడు వరకు గుర్తించిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో (డోర్-టు-డోర్) వివరాలను పకడ్బందీగా సేకరించాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియను పర్యవేక్షించేందుకు గాను ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నియమిస్తున్నట్టు ప్రకటించారు. అలాగే మండలానికి ఒక తహశీల్దారును కూడా నియమిస్తున్నట్టు వెల్లడించారు. పైలట్ ప్రాజెక్టులో ఎదురయ్యే మంచి చెడులను, పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఈ నెల మూడవ తేదీన పైలట్ ప్రాజెక్టును ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు. గత నాలుగేండ్ల నుంచి లక్షలాది మంది ఎల్ఆర్ఎస్ కోసం ఎదురు చూస్తున్నారనీ, ఆలస్యం చేయకుండా యుద్ధ ప్రతిపాదికన దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో జరగడం లేదనీ, కొన్ని జిల్లాల్లో వేల సంఖ్యలో దరఖాస్తులు ఉంటే పదుల సంఖ్యలో పరిష్కరించడం పట్ల పొంగులేటి అసంతృప్తి వ్యక్తం చేశారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (యూడిఏ)ల పరిధి పెంపు, కొత్త యూడిఏల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే కలెక్టర్లు పంపించాలని ఆదేశించారు. నిర్మాణం పూర్తయిన డబుల్‌బెడ్ రూం ఇండ్లకు లబ్దిదారులను ఎంపిక చేసి దసరా లోపు వారికి అప్పగించాలని కలెక్టర్లకు ఆదేశించారు. ఇందుకోసం జిల్లా ఇన్-చార్జ్ మంత్రి చైర్మెన్‌గా, కలెక్టర్ కన్వీనర్‌గా మరికొంతమంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్ట పోయిన ఖమ్మం, సూర్యాపేట, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు రూ.5 కోట్ల చొప్పున, మిగతా 29 జిల్లాలకు రూ. మూడు కోట్లు, మున్సిపాల్టీలకు రూ. కోటి, కార్పొరేషన్లకు రూ. రెండు కోట్ల చొప్పున కేటాయించడం జరిగిందని చెప్పారు. వరదలకు దెబ్బ తిన్న ప్రాంతాలను గుర్తించి తక్షణమే మరమత్తులు చేపట్టాలని కలెక్టర్లకు ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, అంగన్ వాడీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ 35 రకాల సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఖరీఫ్ సీజన్ నుంచే అందిస్తున్నామని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 7,144 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 50 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకాలు, 30 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం వస్తుందని అంచనా వేశామనీ, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేసున్నామని తెలిపారు. రైతాంగానికి చిన్న సమస్య రాకుండా కొనుగోళ్ల ప్రక్రియను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, పౌర సరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి డీఎస్.చౌహాన్, పంచాయత్ రాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు.



వర్షాన్ని కాలాన్ని దాటేసి..

బంగ్లాను కొట్టేశారు

- రెండో టెస్టులో 7 వికెట్లతో భారత్ గెలుపు
- 2-0తో టెస్టు సిరీస్ టీమ్ ఇండియా కైవసం

వెలుతురు లేమి, వర్షం, తడి అవుట్‌ఫీల్డ్.. వెరసి కాన్పూర్ టెస్టు తొలి మూడు రోజుల్లో రెండు రోజుల ఆట వర్షార్పణం. నాల్గో రోజు మొదలయ్యే సమయానికి అప్పటివరకు 35 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యపడింది. చివరి రెండు రోజుల ఆటలో నాలుగు ఇన్నింగ్స్‌లు పూర్తి కావటమే అసాధ్యమైన పని. ఇక ఫలితం గురించి ఆలోచన ఎవరైనా చేయగలరా?!.

టీమ్ ఇండియా ఆ సాహసం చేసింది. వర్షాన్ని, కాలాన్ని దాటుకుంటూ.. బంగ్లాదేశ్‌ను జయించింది. మరో సెషన్ మిగిలి ఉండగానే లాంఛనం ముగించింది. 7 వికెట్ల తేడాతో కాన్పూర్ టెస్టులో అసమాన విజయం సాధించింది. 2-0తో టెస్టు సిరీస్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం సుస్థిరం చేసుకుంది.

పిచ్ నుంచి సహకారం లేదు. సీమర్లకు పేస్ లభించలేదు, స్పిన్నర్లకు టర్న్ దక్కలేదు. అయినా, టీమ్ ఇండియా బౌలర్లు నీరసించిపోలేదు. పిచ్‌పై నెపం వేసే పని పెట్టుకోలేదు. క్రమశిక్షణతో లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు సంధించి బంగ్లాదేశ్ ఆట కట్టించారు. విజయం గురించి ఆలోచన చేయలేని దశలో బంగ్లాదేశ్ 20 వికెట్లు పడగొట్టి.. కాన్పూర్‌లో మరుపురాని విజయాన్ని అందుకుంది.

నవతెలంగాణ-కాన్పూర్

భారత జట్టు అసాధ్యం సుసాధ్యం చేసింది. కాన్పూర్ టెస్టులో 7 వికెట్ల తేడాతో మెరుపు విజయం నమోదు చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 95 పరుగుల లక్ష్యాన్ని 17.2 ఓవర్లలోనే ఊదేసిన భారత్.. మరో సెషన్ ఆట మిగిలి ఉండగానే లాంఛనం ముగించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (51, 45 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీతో ఛేదనలో చెలరేగాడు. విరాట్ కోహ్లి (29 నాటౌట్, 37 బంతుల్లో 4 ఫోర్లు) బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో మెప్పించాడు. పేస్ దళపతి బుమ్రా (3/17), స్పిన్ మాంత్రికుడు అశ్విన్ (3/50), జడేజా (3/34) సమిష్టిగా మెరవటంతో బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ ఇస్లాం (50, 101 బంతుల్లో 10 ఫోర్లు), ముష్ఫీకర్ రహీమ్ (37, 63 బంతుల్లో 7 ఫోర్లు) రాణించినా.. 47 ఓవర్లలోనే బంగ్లాదేశ్ కథ ముగిసింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో అర్ధ సెంచరీలు బాదిన యశస్వి జైస్వాల్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలువగా.. ఆల్‌రౌండర్‌గా కదం తొక్కిన రవిచంద్రన్ అశ్విన్ 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డును దక్కించుకున్నాడు. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా చేతులమీదుగా టెస్టు సిరీస్ టైటిల్‌ను భారత కెప్టెన్ రోహిత్ శర్మ అందుకున్నాడు.

యశస్వి దంచికొట్టగా..

లంచ్ సెషన్ అనంతరం ఛేదనకు వచ్చిన భారత్ ముంగిట 95 పరుగుల లక్ష్యం. కెప్టెన్ రోహిత్ శర్మ (8) ఓ బౌండరీతో దూకుడు చూపించినా.. స్పిన్ ఉచ్చులో చిక్కాడు. శుభ్‌మన్ గిల్ (6) సైతం స్పిన్ వలలో ఇరుక్కున్నాడు. కానీ యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (51) దంచికొట్టాడు. ఎనిమిది ఫోర్లు, ఓ సిక్సర్‌తో అర్ధ సెంచరీ సాధించాడు. క్రీజు వదిలి స్వేచ్ఛగా షాట్లు ఆడిన జైస్వాల్.. భారత్‌ను గెలుపు వాకిట నిలిపాడు. విజయానికి మరో 3 పరుగులు అవసరమైన దశలో వికెట్ కోల్పోయాడు. విరాట్ కోహ్లి (29 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. నాలుగు బౌండరీలతో మెరిసిన కోహ్లి.. యశస్వికి మరో ఎండ్ నుంచి చక్కటి సహకారం అందించాడు. రిషబ్ పంత్ (4 నాటౌట్) మెరుపు బౌండరీతో లాంఛనం ముగించాడు. 17.2 ఓవర్లలో 5.65 రన్‌రేట్‌తో భారత్ 98 పరుగులు చేసింది. టీ విరామానికి ముందే.. 7 వికెట్ల తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. బంగ్లాదేశ్ స్పిన్నర్ మెహిది మిరాజ్ (2/44) రెండు వికెట్లు పడగొట్టాడు.

పేస్, స్పిన్ దండెత్తగా..

ఓవర్‌నైట్ స్కోరు 26/2తో ఐదో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన బంగ్లాదేశ్..మరో 120 పరుగులకే చివరి 8 వికెట్లను కోల్పోయింది. స్వీప్ షాట్లతో తొలి ఇన్నింగ్స్‌లో సెంచరీ బాదిన మోమినుల్ హక్ (2) రెండో ఇన్నింగ్స్‌లో ఆ షాట్‌కే వికెట్ కోల్పోయాడు. మోమినుల్ రూపంలో అశ్విన్ మూడో వికెట్ ఖాతాలో వేసుకున్నాడు. ఆ తర్వాత కెప్టెన్ నజ్ముల్ శాంటో (19, 37 బంతుల్లో 2 ఫోర్లు), షాద్‌మాన్ ఇస్లాం (50) నాల్గో వికెట్‌కు



55 పరుగులు జోడించారు. సుమారు 15 ఓవర్ల పాటు భారత బౌలర్లను ఈ జోడీ విసిగించింది. క్రీజులో ఇద్దరు ఎడమ చేతి వాటం బ్యాటర్లు కావటంతో జడేజాకు అప్పటివరకు బంతి ఇవ్వలేదు. కానీ బంతి జడేజా చేతికి వచ్చిన మూడు ఓవర్లలోనే బంగ్లాదేశ్ మూడు వికెట్లు కోల్పోయింది. రెండో బంతికే శాంటోను క్లీన్‌బౌల్డ్ చేసిన జడేజా.. ఆ తర్వాతి ఓవర్లో లిటన్ దాస్ (1)ను సాగనంపాడు. షకిబ్ అల్ హసన్ (0) కథను తన మూడో ఓవర్లో ముగించాడు. ఈ మధ్యలో ఇస్లాంను అవుట్ చేసిన ఆకాశ్ దీప్.. బంగ్లాదేశ్ పతనాన్ని శాసించాడు. 93/3తో ఉన్న బంగ్లాదేశ్ 94/7తో పతనావస్థలో నిలిచింది. ఆఖర్లో ముష్ఫీకర్ ఓ ఎండ్‌లో నిలబడినా.. టెయిలెండర్లను బుమ్రా లేపేశాడు. మిరాజ్ (9), తైజుల్ (0)లను బుమ్రా అవుట్ చేశాడు. లంచ్ విరామానికి ఆఖరు బంతికి ముష్ఫీకర్‌ను క్లీన్‌బౌల్డ్ చేసిన బుమ్రా..టీమ్ ఇండియాకు గెలుపు బాటలు పరిచాడు. బుమ్రా, అశ్విన్, జడేజా మూడేసి వికెట్లు పడగొట్టగా.. ఆకాశ్ దీప్ ఓ వికెట్ తీసుకున్నాడు.

స్కోరు వివరాలు :

బంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్ : 233/10

భారత్ తొలి ఇన్నింగ్స్ : 285/9 డిక్లేర్డ్

బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్ : ఇస్లాం (సి) యశస్వి (బి) ఆకాశ్ 50, జాకిర్ (ఎల్బీ) అశ్విన్ 10, హసన్ (బి) అశ్విన్ 4, మోమినుల్ (సి) రాహుల్ (బి) అశ్విన్ 2, నజ్ముల్ (బి) జడేజా 19, ముష్ఫీకర్ (బి) బుమ్రా 37, లిటన్ దాస్ (సి) పంత్ (బి) జడేజా 1, షకిబ్ (సి,బి) జడేజా 0, మిరాజ్ (సి) పంత్ (బి) బుమ్రా 9, తైజుల్ (ఎల్బీ) బుమ్రా 0, ఖలీద్ నాటౌట్ 5, ఎక్స్‌ట్రాలు : 9, **మొత్తం : (47 ఓవర్లలో ఆలౌట్) 146.**

బౌలింగ్ : బుమ్రా 10-5-17-3, అశ్విన్ 15-3-50-3, ఆకాశ్ దీప్ 8-3-20-1, సిరాజ్ 4-0-19-0, జడేజా 10-2-34-3.

భారత్ రెండో ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) హసన్ (బి) మిరాజ్ 8, యశస్వి జైస్వాల్ (సి) షకిబ్ (బి) తైజుల్ 51, గిల్ (ఎల్బీ) మిరాజ్ 6, విరాట్ కోహ్లి నాటౌట్ 29, రిషబ్ పంత్ నాటౌట్ 4, **మొత్తం : (17.2 ఓవర్లలో 3 వికెట్లకు) 98.**

బౌలింగ్ : మిరాజ్ 9-0-44-2, షకిబ్ 3-0-18-0, తైజుల్ 5.2-0-36-1.

టెస్టులకు జీవం

ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లకు గతంలో ప్రాధాన్యత లేదు. ఆఖరు రోజు, ఆఖరు సెషన్ వరకు విజయం కోసం తపించే తత్వం లోపించింది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ రాకతో టెస్టు క్రికెట్‌లో సమూల మార్పులు. ప్రతి మ్యాచ్‌కు ఓ ప్రాధాన్యత ఏర్పడింది. అగ్ర జట్టు, పసికూన వ్యత్యాసమే లేదు. విజయమే లక్ష్యంగా అన్ని జట్లు బరిలోకి దిగుతున్నాయి. ఆధునిక క్రికెట్‌లో టీమ్ ఇండియా ఆటతీరు, దృక్పథం టెస్టులను మరో స్థాయికి తీసుకెళ్తున్నాయి. కాన్పూర్ టెస్టులో టీమ్ ఇండియా ఆడిన విధానమే అందుకు నిదర్శనం. వర్షం కారణంగా మూడు రోజుల్లో 35 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యపడింది. చివరి రెండు రోజుల్లో ఫలితం తేలటం అసాధ్యమైన పని. కానీ గెలుపే లక్ష్యంగా కదిలిన రోహిత్ సేన.. బ్యాట్‌తో, బంతితో అసమాన ప్రదర్శన చేసింది. పిచ్ నుంచి సహకారం లభించిన చోట అద్భుతం చేసింది. బౌలర్లు, బ్యాటర్లు కలిసికట్టుగా కదం తొక్కటంతో కాన్పూర్‌లో భారత్‌తో పాటు టెస్టు క్రికెట్ సైతం గెలిచింది. ఈ టెస్టులో భారత్ 312 బంతులే ఆడినా.. చిరస్మరణీయ విజయం సొంతం చేసుకుంది. ఇదే సమయంలో బౌలర్లు బంగ్లాదేశ్ 20 వికెట్ల కోసం 728 బంతులు సంధించారు. కెప్టెన్ రోహిత్ శర్మ.. పరుగుల వేటలో వికెట్‌కు విలువ లేదంటూ ముందుండి భారత్‌ను గెలుపు పథాన నడిపించాడు. కాన్పూర్ టెస్టులో టీమ్ ఇండియా షో ఐదు రోజుల ఆటకు వన్నె తెచ్చింది!.

టెస్టుల్లో భారత్ స్వదేశంలో న్యూజిలాండ్‌తో రెండు టెస్టులు ఆడనుంది. ఈ ఏడాది ఆఖర్లో ఐదు టెస్టుల సవాల్ కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది.





రాష్ట్ర సంఘాలకూ ఏఎంఎస్

బీసీసీఐ కార్యదర్శి జై షా వెల్లడి

ముంబయి : భారత క్రికెటర్లు, వర్ధమాన క్రికెటర్లు సహా ప్రతిభావంతులైన ఆటగాళ్ల కోసం బీసీసీఐ వినియోగించిన ఆధునాతన అథ్లెట్ మానిటరింగ్ సిస్టమ్ (ఏఎంఎస్)ను ఇక నుంచి రాష్ట్ర క్రికెట్ సంఘాలకు సైతం అందించనున్నారు. రాష్ట్ర క్రికెట్ సంఘాలు 50 మంది క్రికెటర్లు (25 మంది పురుషులు, 25 మంది మహిళలు) కోసం ఏఎంఎస్‌ను వినియోగించుకోవచ్చు. ఇందుకోసం నూతనంగా ఏర్పాటు చేసిన బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఓ ప్రత్యేక బృందాన్ని నియమించనున్నారు. రాష్ట్ర క్రికెట్ సంఘాల తరఫున ఏఎంఎస్ ఖర్చును పూర్తిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) భరించనుంది. ఈ మేరకు రాష్ట్ర క్రికెట్ సంఘాలకు రాసిన లేఖలో జై షా తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్‌లో ఐసీసీ చైర్మన్‌గా జై షా బాధ్యతలు తీసుకోనున్న సంగతి తెలిసిందే.

కెప్టెన్‌గా తిలక్ వర్మ

హైదరాబాద్ రంజీ జట్టు ఎంపిక



హైదరాబాద్ : రంజీ ట్రోఫీపై కన్నేసిన హైదరాబాద్.. ఈ ఏడాది స్టార్ ఆటగాడు తిలక్ వర్మ సారథ్యంలో బరిలోకి దిగుతోంది. ఈ నెల 10 నుంచి రంజీ ట్రోఫీ షురూ కానుండగా.. తొలి రెండు మ్యాచులకు సీనియర్ సెలక్షన్ కమిటీ హైదరాబాద్ జట్టును మంగళవారం ఎంపిక చేసింది. గత సీజన్‌లో రంజీ ప్లేట్ విజేతగా నిలిచిన హైదరాబాద్.. ఇటీవల ఆల్ ఇండియా బుచ్చిబాబు టోర్నమెంట్‌లోనూ చాంపియన్‌గా అవతరించిన సంగతి తెలిసిందే. భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్ ముంగిట రోహిత్‌సేనకు నెట్స్‌లో బౌలింగ్ చేసిన యువ పేసర్ నిశాంత్‌కు జట్టులో దక్కింది.

హైదరాబాద్ రంజీ జట్టు : తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సివి మిలింద్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, అనికెత్ రెడ్డి, నితేశ్ కన్నాల, అభిరాత్ రెడ్డి, హిమతేజ, రాహుల్, రక్షణ్ రెడ్డి, కార్తికేయ, నిశాంత్, దీరజ్ గౌడ్.

నవచిత్రం

క్షేమంగా ఉన్నాం.. ఆందోళన వద్దు


రజనీకాంత్


గోవిందా

సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆరోగ్య పరిస్థితిపై కంగారు పడుతున్న అభిమానులకు అపోలో హాస్పిటల్ యాజమాన్యం తీపి కబురు తెలిపింది. ఆయన శ్రేయోభిలాషులు, అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అపోలో హాస్పిటల్ రజనీ హెల్త్‌పై బులిటెన్ విడుదల చేసింది.
తీవ్ర కడుపునొప్పి రావడంతో సోమవారం రాత్రి రజనీకాంత్ చెన్నైలోని అపోలో హాస్పిటల్‌లో జాయిన్ అయ్యారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు గుండె నాళంలో సమస్య ఉందని గుర్తించి, చికిత్స చేశారు. దీనికి శస్త్ర చికిత్స కానటువంటి ట్రాన్స్‌కాథెటర్ పద్ధతి ద్వారా చికిత్స అందించినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ చికిత్సను సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయిసతీష్ దగ్గరుండి జరిపించారు. ఆయన రక్తనాళంలో వచ్చిన వాపుకి స్టెంట్ వేసినట్లు తెలిపారు. అలాగే ఎండోవాస్క్యులర్ రిపేర్ ప్రణాళికా బద్ధంగా సాగిందని, ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మరో రెండు, మూడు రోజుల్లో హాస్పిటల్ నుంచి రజనీని డిశ్చార్జ్ చేస్తామని వెల్లడించారు. రజనీ క్షేమంగా ఉన్నారని తెలియడంతో ఫాన్స్ ఊపిరి పీల్చుకున్నారు. తలైవా త్వరగా కోలుకోవాలని అభిమానులంతా ప్రార్థిస్తూ సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెడుతున్నారు. రజనీకాంత్ ప్రస్తుతం 'వేట్టయాన్', 'కూలీ' సినిమాల్లో నటిస్తున్నారు. 'వేట్టయాన్' ఈనెల 10న విడుదల కానుంది.
ఇదిలా ఉంటే, బాలీవుడ్ నటుడు గోవిందాకు బుల్లెట్ గాయం అయ్యింది. మంగళవారం ఉదయం ప్రమాదవశాత్తు గన్ పేలి ఆయన మోకాలికి తీవ్ర గాయమైంది. అది గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బుల్లెట్‌ను తొలగించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగానే ఉన్నారని, కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉంటారని గోవిందా మేనేజర్ శశి సిన్హా తెలిపారు.
మంగళవారం గోవింద ఇంటి నుంచి కోల్‌కతాకు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. లైసెన్స్డ్ రివాల్వర్‌ను తీసుకెళ్తుండగా అది చేయి నుంచి జారి కిందపడింది. దీంతో తుపాకీ పేలి కాలిలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. 'నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, మీ అందరి ప్రేమ వల్ల నేను ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాను. కాలులో బుల్లెట్ తొలగించారు' అని గోవిందా ఆస్పత్రి నుంచి ఒక వాయిస్‌ని విడుదల చేశారు.



మరోసారి నిరూపించారు

కార్తీ, అరవింద్ స్వామి నటించిన చిత్రం 'సత్యం సుందరం'. '96' ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మించారు. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ చేశారు. సెప్టెంబర్ 28న విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులు, విమర్శకుల ప్రసంశలు అందుకుని, బ్లాక్‌బస్టర్ విజయంతో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.
ఈ సందర్భంగా నిర్వహించిన సక్సెస్ మీట్‌లో హీరో కార్తీ మాట్లాడుతూ, 'మంచి సినిమాలు చేసినప్పుడు అప్రిషియేట్ చేస్తారు. కానీ ఈ సినిమాకి ప్రేక్షకులు చూపిస్తున్న ప్రేమ కొత్త అనుభూతిని ఇచ్చింది. ఇంత ప్రేమని ఇస్తున్న అందరికీ థ్యాంక్స్. మీరు చూపించిన లవ్‌కి చాలా ఎమోషనల్ అయ్యాను. కొత్త సినిమాలు చేస్తే తప్పకుండా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకాన్ని ఈ సినిమా మరోసారి రుజువు చేసింది. ఈ సినిమా విజయం ఇలాంటి మరిన్ని సినిమాలు చేయాలనే నమ్మకాన్ని ఇచ్చింది' అని తెలిపారు.
'ఈ సినిమాకి మీడియా, ప్రేక్షకులు ఇచ్చిన అప్రిషియేషన్స్ నాకు చాలా కొత్త అనుభూతిని ఇచ్చాయి. ఈ సినిమా, కార్తీ పై మీరు చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు' అని డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ చెప్పారు.
హీరోయిన్ శ్రీ దివ్య మాట్లాడుతూ,'సినిమాకి మీడియా నుంచి ఇన్ని మంచి ప్రసంశలు రావడం చాలా బావుంది. సినిమాని ఇంత సక్సెస్ చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు. ప్రేక్షకులు చూసి, సక్సెస్ చేస్తేనే ఇలాంటి బ్యూటీఫుల్ ఫిలిమ్స్ ఇంకా వస్తాయి' అని తెలిపారు.
'ఈ సినిమా ఇచ్చిన కార్తి, సూర్య, జ్యోతికకి థ్యాంక్స్. ఈ సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా అనిపించింది. తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టు ఈ సినిమా చూపించాలని డైరెక్టర్‌కి ఒక ఎడిట్ అడిగాను. దానిని అంగీకరించిన ఆయనకి థ్యాంక్స్. చాలా మంచి సినిమా ఇది. తప్పకుండా అందరూ థియేటర్స్‌లో చూడాలి' అని రాకేందు మౌళి చెప్పారు.

ఆ ధైర్యంతోనే శ్వాగ్ చేశా..


శ్రీ విష్ణు

శ్రీవిష్ణు, డైరెక్టర్ హసిత్ గోలి అప్ కమింగ్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ 'శ్వాగ్'. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.
రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో మీరా జాస్మిన్, దక్ష నాగర్కర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 4న థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు మీడియాతో మాట్లాడుతూ, ''శ్వాగ్.. అంటే శ్వాగనిక వంశానికి సుస్వాగతం. అంత పెద్ద టైటిల్‌ని పలకడానికి ఇబ్బందిగా ఉంటుందని షార్ట్‌గా 'శ్వాగ్' అని టైటిల్ పెట్టాం. ఇది శ్వాగ్ అనే ఒక వంశానికి సంబంధించిన కథ. మాతృ, పితృస్వామ్యం అనే క్లాష్ నుంచి 1500 సంవత్సరంలో మొదలయ్యే కథ. మగ గొప్పా?, ఆడ గొప్పా? అనే అంశంపై చిన్న టిట్ ఫర్ టాట్ లాంటి కథ. తెలుగు ప్రేక్షకులు కొత్త కథలతో ఎప్పుడు చెప్పినా ఆదరించారు. అదే ధైర్యంతో ఈ సినిమా చేశా. ఇందులో నాలుగు పాత్రలు చేశాను. వీటిని ఎలా చేయాలనేది ఛాలెంజ్‌గా అనిపించింది. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంటిల్లిపాది చూడదగ్గ సినిమా ఇది. ప్రతి ఇరవై నిమిషాలకు అబ్బురపరచే ట్విస్ట్ ఉంటుంది. సర్‌ప్రైజ్‌లు ఉంటాయి. ఈ జనరేషన్ తెలుసుకోవాల్సిన అంశాలు ఇందులో చాలా ఉన్నాయి' అని చెప్పారు.

డబ్బుని ఇష్టపడే ప్రతి ఒక్కరికీ నచ్చే సినిమా



హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకుడు.
పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్.పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. తాజాగా హీరో నాని ఈ సినిమా టీజర్‌ను లాంచ్ చేశారు.
ఈ సందర్భంగా మనోజ్ మంచు మాట్లాడుతూ, 'టీజర్ అదిరిపోయింది. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.
'డైరెక్టర్ ఈశ్వర్ కార్తిక్ చెప్పిన కథ అదిరిపోయింది. ఇందులో చాలా కొత్త క్యారెక్టర్‌తో రాబోతున్నాను. ట్రూ నేషనల్ ఫిల్మ్ ఇది. అన్ని చిత్ర పరిశ్రమల్లోని ఆర్టిస్టులు, టెక్నీషియన్లు ఇందులో పని చేశారు. ధన, నా కెరీర్‌లో ఇది మైల్ స్టోన్ ఫిల్మ్. డబ్బు అంటే ఇష్టం ఉన్న ప్రతి వ్యక్తికి ఈ సినిమా నచ్చుతుంది. వైట్, బ్లాక్ మనీతో పాటు చాలా ఎలిమెంట్స్ మిమ్మల్ని అలరిస్తాయి' అని హీరో సత్యదేవ్ చెప్పారు. హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ, 'సత్యదేవ్ ఈ కథ వినమని కాల్ చేశారు. ఈశ్వర్ మైసూర్ వచ్చి ఈ కథ చెప్పారు. చాలా నచ్చింది. ప్రేక్షకులు చాలా మంచి సినిమా చూడబోతున్నారు' అని తెలిపారు. 'అందరి సహకారంతో సినిమా చాలా బాగా వచ్చింది' అని దర్శక, నిర్మాతలు అన్నారు.

రామ్ నగర్ బన్నీ రిలీజ్‌కి రెడీ



చంద్రహాస్ హీరోగా నటిస్తున్న సినిమా 'రామ్ నగర్ బన్నీ'. విస్మయ శ్రీ , రిచా జోషి, అంబికా వాణి, రితూ మంత్ర హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని దివిజ ప్రభాకర్ సమర్పణలో మలయజ ప్రభాకర్, ప్రభాకర్ పొడకండ నిర్మిస్తున్నారు. శ్రీనివాస్ మహత్ (వెలిగొండ శ్రీనివాస్) దర్శకుడు. ఈనెల 4వ తేదీన ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దర్శకుడు రామ్ గోపాల్ వర్మ మాట్లాడుతూ, 'ఈ సినిమా మంచి కంటెంట్‌తో వస్తున్నట్లు టీజర్, ట్రైలర్‌తో తెలుస్తోంది. చంద్రహాస్ ప్రామిసింగ్‌గా, ఎనర్జిటిక్‌గా కనిపిస్తున్నాడు. బాగా పర్‌ఫార్మ్ చేస్తున్నాడు. ఈ సినిమా చంద్రహాస్‌తో పాటు ప్రభాకర్‌కు పెద్ద సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా' అని అన్నారు.
'ఈ సినిమాకు మాకంటే ప్రభాకర్ రెట్టింపు కష్టపడ్డాడు. చంద్రహాస్ ఇది నా సినిమా అనుకుని అన్నింటిలో ది బెస్ట్ ఇచ్చాడు. డ్యాన్స్, ఫైట్స్, పర్‌ఫార్మెన్స్‌తో ఆకట్టుకుంటాడు' అని డైరెక్టర్ శ్రీనివాస్ మహత్ చెప్పారు.
సమర్పకురాలు దివిజ మాట్లాడుతూ, 'అన్ని వర్గాలను అలరించే రీతిలో ఈ చిత్రాన్ని రూపొందించాం' అని తెలిపారు. 'మా మూవీని రిలీజ్ చేస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ వారికి థ్యాంక్స్. వాళ్లు మా సినిమాకు ఎంతో సపోర్ట్ అందిస్తున్నారు. ప్రతి పేరెంట్ మా సినిమా చూడాలి. మీకు తప్పకుండా సినిమా నచ్చుతుంది. సినిమా చూశాక మీరే మరో పదిమందికి మూవీ బాగుందని చెబుతారు' అని నిర్మాతలు చెప్పారు.

ఆత్మహత్యలు పరిష్కారం కాదు


శివ శేషు

యువ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటించిన సినిమా 'కలి'.
ఈ చిత్రాన్ని కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మించింది. శివ శేషు దర్శకత్వంలో లీలా గౌతమ్ వర్మ నిర్మించారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా ఈనెల 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శివ శేషు మీడియాతో ముచ్చటించారు.

- లాక్‌డౌన్ టైమ్‌లో 'కలి' పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. రుద్ర క్రియేషన్స్ బ్యానర్ పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. ఈ సినిమా అంతా ఒక లొకేషన్‌లో జరుగుతుంది. ఫిలిం సిటీలో సెట్ వేశాం. కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పకులుగా వ్యవహరిస్తూ మాకు మంచి సపోర్ట్ ఇచ్చారు.
- జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఇందులో ప్రిన్స్ చేసిన శివరామ్ క్యారెక్టర్ చాలా మంచి వ్యక్తి. అతని మంచితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడు. మెత్తగా ఉండేవాడిని సొసైటీ ఆడుకుంటుంది. అలా అతి మంచితనంతో ఉన్న శివరామ్ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ క్యారెక్టర్‌ని నరేష్ అగస్త్య చేశాడు. అతను వచ్చాక శివరామ్ లైఫ్‌లో జరిగిన ఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం.
- మన పురాణాల్లోని కలి పురుషుడి పాత్రను స్ఫూర్తిగా తీసుకుని ఈ మూవీ చేశాను. సమయాన్ని, ఆత్మను ఆధారం చేసుకుని ఈ యుగాన్ని ప్రభావితం చేసే కలిని మా కథలో ఎలా చూపించాం అనేది ఈనెల 4న థియేటర్స్‌లో చూడండి.
- రెండు పాత్రల మధ్య కథ సాగినా గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో సినిమా మొత్తం ఆసక్తికరంగా ఉంటుంది.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



కాకతీయ యూనివర్సిటీలో విజిలెన్స్ దాడులు

- మాజీ వీసీ అక్రమ పదోన్నతిపై ఆరా
- ఫేక్ ప్రాజెక్టులపై నిలదీత
- అందుబాటులో లేని రిజిస్ట్రార్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ మాజీ వీసీ తాటికొండ రమేష్ అక్రమాలపై విజిలెన్స్ విచారణకు సిద్ధమైంది. అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్ (ఏకేయూటీ) బాధ్యులు మాజీ వీసీపై ప్రభుత్వానికి, విజిలెన్స్ అధికారులకు వేరువేరుగా ఇచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఎస్పీ బాలు కోటి, సీఐ రాకేష్, ఇతర విజిలెన్స్ అధికారుల బృందం కేయూ పాలన భవనంలో మంగళవారం విచారణ జరుపుతున్నారు. ప్రస్తుత ఇన్‌చార్జి రిజిస్ట్రార్ నరసింహా చారి, వర్సిటీ ఆడిట్, స్టేట్ లోకల్ ఆడిట్ వారిని రిజిస్ట్రార్ ఛాంబర్‌కు పిలిపించుకొని అన్ని ఫైల్స్ గురించి ఆరా తీస్తున్నట్టు సమాచారం. అలాగే, రమేష్ వీసీగా ఉన్నప్పుడు ఇచ్చిన సీనియర్ ప్రొఫెసర్ పదోన్నతిపై ఆరా తీసుకున్నట్టు తెలుస్తోంది. కాగా, గతంలో నాలుగు సార్లు విజిలెన్స్ అధికారులు యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు నోటీసులు ఇచ్చినా వాటికి సంబంధించిన ఫైల్స్‌ను ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించినట్టు సమాచారం. సీనియర్ ప్రొఫెసర్ ప్రమోషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ ప్రొసీడింగ్స్, ఈసీ మినిట్స్ గురించి ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌ను ప్రశ్నించినట్టు తెలిసింది. ఫార్మసీ, ఇంజనీరింగ్‌లో జరిగిన పీహెచ్‌డీ అక్రమాలపై కూడా డీన్‌లను పిలిపించి ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు సమాచారం. పాత సర్వీసును అక్రమంగా కలుపుకొని రిజిస్ట్రార్ ఆర్డర్ ద్వారా పదోన్నతులు పొందుతున్న వారితోపాటు పాత పెన్షన్ విధానంలోకి మారిన వారి గురించి ఆరా తీస్తున్నట్టు సమాచారం.

ఏటీఎంల దొంగల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవి కుమార్



నవతెలంగాణ-సూర్యాపేట

ఏటీఎంలలో దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్టు చేసినట్టు డీఎస్పీ రవి కుమార్ తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని స్థానిక టౌన్ పోలీసు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో డీఎస్పీ వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన గౌరవ్ కుమార్ యాదవ్, ఉదయభాను, విమల్ ముఠాగా ఏర్పడ్డారు. కొంతకాలంగా పట్టణంలోని ఏటీఎం కేంద్రాల వద్ద నిఘా వేసి చోరీలకు పాల్పడుతున్నారు. వారి ఏటీఎం కార్డులను ఉపయోగించి డబ్బులు డ్రా చేయడానికి పిన్ నెంబర్ ఎంటర్ చేసేవారు. డబ్బులు వచ్చే సమయంలో ఏటీఎం మిషన్ కేబుల్ వైర్‌ను తొలగిస్తారు. దాంతో వాళ్ల అకౌంట్ నుంచి డబ్బులు డెబిట్ కావు. కానీ, వారు ఏటిఎం నుంచి డబ్బులు తీసుకుంటున్నారు. అదేవిధంగా గత నెల 27న సాయంత్రం పోచంపల్లి బ్యాంకు, 28న మధ్యాహ్నం డిబిఎస్ బ్యాంకు వద్ద ఏటీఎంలలో చోరీ చేసేందుకు యత్నించారు. వీలు కాకపోవడంతో మళ్లీ మంగళవారం పోచంపల్లి బ్యాంకు వద్ద గల ఏటీఎంలో చోరీ చేసేందుకు ప్రయత్నిస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికెళ్లారు. ఈ క్రమంలో విమల్ పరారీ కాగా, గౌరవ్ కుమార్ యాదవ్, ఉదయభానును అరెస్టు చేశారు. వారి నుంచి ఏటీఎం కార్డులు, నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐ కుశలవ్ ఉన్నారు.

హోంగార్డ్ గోపాల్‌కు హరీశ్‌రావు పరామర్శ

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో హైడ్రా కూల్చివేతలు జరుగుతుండగా.. పొరపాటున తీవ్రంగా గాయపడి ప్రయివేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న హోంగార్డ్ గోపాల్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ప్రమాదం జరిగి ఇన్ని రోజులైనా ఒక్క పోలీస్ ఉన్నతాధికారి కూడా వచ్చి పరామర్శించలేదని ఆరోపించారు. హోంగార్డులు అంటే అంత చులకనా అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు చికిత్స కోసం బాధిత కుటుంబమే లక్ష రూపాయలు ఖర్చు చేశారని.. ప్రభుత్వం వైద్య ఖర్చులు భరించడం లేదన్నారు. అంతేకాకుండా నాలుగు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వడం లేదని కుటుంబ సభ్యులు వాపోతున్నారని తెలిపారు. తలకు దెబ్బ తగిలి మాట కూడా పడిపోయిందని, పూర్తిగా మాటలు రావడానికి నాలుగు నెలల పాటు స్పీచ్ థెరఫీ అందించాలని డాక్టర్లకు సూచించినట్టు చెప్పారు. ప్రమాదకరమైన డిటోనేటర్లతో పేలుళ్ళు చేసినప్పుడు కనీస జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే గోపాల్ ప్రమాదానికి గురయ్యారన్నారు. ఈ ప్రమాదానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని, తప్పించుకునే ప్రయత్నం చేయకుండా గోపాల్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గోపాల్‌కి పూర్తిగా నయం అయ్యేంత వరకు ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, మాజీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కొత్తకాపు శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

తిరుపతన్నకు బెయిల్ నిరాకరణ

నవతెలంగాణ-హైదరాబాద్

ఫోన్ టాపింగ్ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఆ కేసులో నిందితుడైన పోలీస్ అధికారి మేకల తిరుపతన్న దాఖలు చేసిన పిటీషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగానే ఫోన్ టాపింగ్ కార్యకలాపాలు నిర్వహించినట్టు తిరుపతన్న లాయర్ చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. సాక్షాదారాలు పరిశీలిస్తే పలువురి వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్ టాపింగ్ చేశారని తెలుస్తోందని ఈ దశలో బెయిల్ మంజూరు చేయలేమని జస్టిస్ శ్రీదేవి మంగళవారం తీర్పు చెప్పారు.

హైడ్రాపై కౌంటర్ వేయండి

రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేస్తూ జారీ చసిన జీవో 99ని రద్దు చేయాలని కోరుతూ అమీన్‌పూర్‌కు చెందిన లక్ష్మీ ఇతరులు దాఖలు చేసిన పిటీషన్లను మంగళవారం హైకోర్టు విచారించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైడ్రాపై స్టే ఇవ్వాలన్న పిటీషనర్ల అభ్యర్థనను జస్టిస్ లక్ష్మణ్ తోసిపుచ్చారు. ప్రభుత్వ వాదన తర్వాతే తగిన నిర్ణయాన్ని వెలువరిస్తామని చెప్పారు. విచారణ ఈనెల 15కు వాయిదా వేశారు.

గ్రూప్ వన్‌పై పిటిషన్ల విచారణ వాయిదా

గ్రూప్ వన్ ప్రాథమిక కీలో తప్పులు ఉన్నాయంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది. ఎన్నో ఏండ్లుగా పలువురు అభ్యర్థులు గ్రూప్ వన్ పోస్టుల కోసం నిరీక్షిస్తున్నారనీ, అయితే, ప్రభుత్వం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పిటిషనర్ వాదన. సర్వీస్ కమిషన్ వాదనలు గురువారం జరుగుతాయి.

వయోవృద్ధుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత

బస్సుల్లో రాయితీపై సానుకూల నిర్ణయం తీసుకుంటాం

- మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క
- రవీంద్రభారతిలో వయోవృద్ధుల దినోత్సవం
- హైదరాబాద్ కలెక్టర్‌కు సన్మానం



నవతెలంగాణ-సిటీబ్యూరో/కల్చరల్

వయోవృద్ధుల సంక్షేమంపై ప్రజా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్, సాధికారిత శాఖ ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ వాకాటి కరుణతో కలిసి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వృద్ధులు, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా ఉండాలని, వారిని చిన్న చూపు చూడొద్దని చెప్పారు. వయోవృద్ధుల హక్కులు, సంతానానికి వారి పట్ల బాధ్యత అవగాహనకు కలెక్టరేట్‌లో సూచికలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వారికి ఆర్టీసీ బస్సుల్లో రాయితీ విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న వృద్ధాప్య పింఛన్‌ను పెంచాలని, లబ్దిదారుల సంఖ్య కూడా పెంచాలని కోరారు. ఆస్తులు అంతస్తులకన్నా బంధాలు ముఖ్యమని, తల్లిదండ్రుల ఆస్తి తీసుకొని వారి పట్ల బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. అలా చేసే వారి నుంచి ఆస్తులను తిరిగి తీసుకొనే విధంగా చట్టాలు అమలు చేస్తామన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి దాదాపు 200 పైగా స్థిర, చర, రక్షణ, మెయింటెనెన్స్ సమస్యలను పరిష్కరించారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు హైదరాబాద్ జిల్లాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

గతంలో తాను ఒక ఉద్యమకారుని తల్లి కోసం వరంగల్‌లోని వృద్ధాశ్రమా నికి వెళ్లినప్పుడు అక్కడి వృద్ధుల దీన స్థితి చూసి గుండె తరుక్కుపోయిందని చెప్పారు. వయో వృద్ధులకు ఏ సమస్యలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 14567ను సంప్ర దించాలని సూచించారు. ఈ ఫిర్యాదుల నమోదు కోసం రూపొందించిన యాప్‌ను ఈ సందర్భంగా ప్రారంభించారు. వయో వృద్ధులు చట్టాలను క్రియాశీలకంగా అమలు చేస్తున్న, సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్న హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని, పలువురు వయో వృద్ధులను మంత్రి సత్కరించారు. హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. హైదరాబాద్ జిల్లాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆది, శుక్రవారం వృద్ధులకు సంబంధించిన స్థిరచర ఆస్తులు, మెయింటెనెన్స్ కేసులను పరిష్కరించినట్టు తెలిపారు. వృద్ధులకు హక్కులు, చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఏడి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు తగ్గుముఖం

- వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్
- తగ్గిన డెంగ్యూ ప్రభావం : డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకట్
- ఉస్మానియా ఆస్పత్రి సందర్శన



నవతెలంగాణ - ధూల్ పేట్

సీజనల్ వ్యాధులు తగ్గుముఖం పట్టాయని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రిని డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ వెంకట్‌తో కలిసి మంగళవారం ఆయన సందర్శించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాకేష్ సహాయ, ఆర్ఎంఓ-1 డాక్టర్ జయకృష్ణ, వీపీపీ ఈఈ శ్రీనివాస్‌తో కలిసి ఉదయం ఓపీలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఐపీ అడ్మిట్ అయిన రోగుల సౌకర్యాలు, ఫార్మసీ, వైద్య పరీక్షలు, బ్లడ్ బ్యాంక్, రోగులకందిస్తున్న డైట్(ఫుడ్) సరఫరాను పరిశీలించారు. వైద్య సేవలపై రోగులనడిగి తెలుసుకున్నారు. సెక్యూరిటీ, శానిటేషన్ పనితీరును పర్యవేక్షించారు. అనంతరం సూపరింటెండెంట్ చాంబర్‌లో మీడియాతో కమిషనర్ మాట్లాడారు. సీజనల్ వ్యాధులతో వస్తున్న రోగుల్లో 10 నుంచి 15 శాతం మంది అడ్మిట్ అవుతున్నారని తెలిపారు. డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా కేసులు తక్కువగా నమోదయ్యాయని, వాటి ప్రభావం ఎక్కువ లేదని అన్నారు. ఉదయం నుంచి ఆస్పత్రి అన్ని విభాగాలనూ పరిశీలించామని, మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు వైద్య సేవలు, ఐసోలేషన్ సౌకర్యం, అనుభవజ్ఞులైన వైద్యులు ఉన్నారన్నారు. బ్లడ్ బ్యాంక్ సేవలు, పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. కరెంట్, వాటర్ సర్వీసెస్, మెడికల్ సర్వీసెస్ మెరుగ్గా ఉన్నాయని చెప్పారు.

డీఎంఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ.. గతంతో పోల్చుకుంటే డెంగ్యూ కేసులు చాలా తగ్గాయన్నారు. నగరంలో ఎక్కువగా మూసీ పరిసర ప్రాంతాల్లో ప్రభావం ఉండేదని, కానీ ప్రస్తుతం అర్బన్ ప్రాంతాలు సికింద్రాబాద్, అంబర్‌పేట, చాంద్రాయణగుట్ట వంటి ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు పెరిగాయన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా జీహెచ్ఎంసీ ఎంటమాలజి అధికారులు ప్రభావిత ప్రాంతాల్లో దోమల ఫాగింగ్, యాంటీ లార్వా నివారణకు చర్యలు తీసుకున్నారన్నారు. నగరంలో జనవరి నుంచి సెప్టెంబర్ వరకు 2022లో 1025, 2023లో 920, 2024లో 496 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలిపారు. బస్తీ దవాఖాన, పీహెచ్‌సీలలో ల్యాబ్ సౌకర్యం, మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. రోగి వైద్య పరీక్షల రిపోర్టు నేరుగా వారి సెల్‌ఫోన్‌కు వస్తుందన్నారు. ఈ సారి చికెన్ గున్యా కేసులు నమోదయ్యాయని.. అయినా అంత ప్రభావం లేదన్నారు. తగిన సమయంలో చికిత్స తీసుకోవడంతో చాలావరకు మెరుగైందన్నారు. నగరంలో ప్రయివేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో 443 కేసులు నమోదయ్యాయని తెలిపారు.

మిగిలిన 466 మంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయండి

- ఉప ముఖ్యమంత్రి భట్టికి పలువురి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రాష్ట్రంలో ప్రభుత్వ కాలేజీల్లో పనిచేస్తున్న 466 మంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని పలువురు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి, టీపీసీసీ నాయకులు అద్దంకి దయాకర్‌ను మంగళవారం హైదరాబాద్‌లో పలువురు కాంట్రాక్టు అధ్యాపకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పార్లమెంటు ఎన్నికల కోడ్ వల్ల రెగ్యులరైజ్ కాకుండా 466 మంది కాంట్రాక్టు అధ్యాపకులు మిగిలిపోయారని తెలిపారు. 24 ఏండ్లుగా ప్రభుత్వ కాలేజీల్లో పేద విద్యార్థులకు విద్యనందిస్తున్నామని పేర్కొన్నారు. డిగ్రీ కాంట్రాక్టు అధ్యాపకులు 797 మంది ఉంటే 16 జీవో ప్రకారం నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలున్న 271 మంది 2023, మే ఒకటిన మొదటి దశలో, ఆ తర్వాత నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు సాధించిన 61 మంది రెండో దశలో రెగ్యులరైజ్ అయ్యారని వివరించారు. మానవతా దృక్పథంతో వెసులుబాటు కల్పించి అర్హతల్లో మినహాయింపునిచ్చి 466 మంది కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకుడు జి వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

హైడ్రాపై ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలి

- చెరువులు, కుంటల ఆక్రమణలపై శ్వేతపత్రం ప్రకటించాలి
- జీవో 58,59 ప్రకారం పేదల ఇండ్లు క్రమబద్ధీకరించాలి
- నల్ల చట్టాలు తెచ్చిన బీజేపీ.. రైతుల పేరుతో దొంగ దీక్షలు : సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హైడ్రాపై ప్రజలు భయాందోళనలకు గురవుతున్నందున దాని పరిధి, పరిమితిపై రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి స్పష్టం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ జిల్లా బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా మొదట ఎన్ కన్వెన్షన్ కూల్చివేసినప్పుడు ప్రజామోదం లభించిందని, కానీ పేదల ఇండ్లు కూల్చిన తర్వాత వారి హృదయ విదారక సన్నివేశాలు చూసిన తర్వాత అభిప్రాయం మారిందన్నారు. హైడ్రా మిస్ ఫైర్ అయినట్టు కనిపిస్తున్నదని, దాన్ని విధ్వంసానికి కాకుండా అభివృద్ధికి, వికాసానికి వినియోగించాలని సూచించారు. రాష్ట్రంలో చెరువులు, కుంటలు ఎన్ని ఉన్నాయో, ఎక్కడ ఆక్రమణలు జరిగాయో శ్వేత పత్రం ప్రకటించాలని కోరారు. కొందరు పెద్దలు వాటిని ఆక్రమించి విల్లాలు, ఫామ్ హౌస్‌లు, కన్వెన్షన్లు నిర్మిస్తే.. మరికొన్ని చోట్ల పేదలు అన్ని అనుమతులు తీసుకుని ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని చెప్పారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. మూసీ ఆక్రమణలు హైడ్రా పరిధిలోకి రావని చెప్పడం సంతోషమేనని, అలాగే హైకోర్టు పేదల ఇండ్ల కూల్చివేతలపై చేసిన వ్యాఖ్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకొని ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించాలని కోరారు. పేదల ఇండ్లను జీవో 58,59 ప్రకారం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. హైడ్రాను హైదరాబాద్‌కే పరిమితం చేయాలని, జిల్లాలకు తేవొద్దని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా హైడ్రా సుడిగుండం నుంచి బయటపడి పాలనపై దృష్టి సారించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులపై ప్రయోగించిన బీజేపీ.. ఇప్పుడు రైతుల రుణమాఫీ చేయాలని దొంగ దీక్షలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నేదునూరి జ్యోతి, కర్రె బిక్షపతి, సిరబోయిన కర్ణాకర్, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్.అశోక్ స్టాలిన్, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, కర్రె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రోల్ చేసేది బీఆర్ఎస్ కార్యకర్తలే

- సురేఖ అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా బాధపడుతున్నా... : ఎంపీ రఘునందన్‌రావు ఆవేదన

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, తనపై తప్పుడు పోస్టులతో ట్రోల్ చేస్తున్నది బీఆర్ఎస్ కార్యకర్తలేనని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు విమర్శించారు. సురేఖ అక్కకు జరిగిన అవమానానికి తమ్ముడిగా తాను బాధపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తల్లి, అక్క, చెల్లి మధ్య ఉండే సంబంధంపై బీఆర్ఎస్ సోషల్ మీడియా సంస్కారహీనంగా పోస్టులు పెట్టింది. ఒక తమ్ముడిగా మంత్రి సురేఖను అడిగి మరీ నూలు పోగు దండ వేశాను. అలాంటి దండను ప్రధాని మోడీకి వేశాను. దీనిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసింది. దీనిపై పోస్టులు పెట్టిన వారిని ఒక లాయర్‌గా కోర్టుకు ఈడుస్తా. పోస్టులు పెట్టిన అకౌంట్ డీపీలో హరీశ్‌రావు, కేసీఆర్ ఫోటో ఉన్నది. ఆ పార్టీ నేతలకు సోషల్ మీడియా మీద నియంత్రణ లేదా? తప్పుడు ప్రచారం చేసిన వాళ్లు మీ వాళ్లు అయితే తీసుకొచ్చి పోలీసులకు అప్పగించండి. మీకు సంబంధం లేని, మీరు జీతం ఇవ్వని వ్యక్తులైయితే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి. ట్రోలింగ్ చేసిన వారి వివరాలు సేకరించి ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశాను' అన్నారు. బీఆర్ఎస్ నాయకులను కంట్రోల్ చేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు దీనిపై స్పందించి సోషల్ మీడియాను కంట్రోల్ చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తన వల్ల అక్క సురేఖకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తూ విచారం వ్యక్తం చేస్తున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మూన్నాళ్ల ముచ్చటగా అల్పాహారం

గతేడాది అక్టోబర్ 6న పథకం ప్రారంభం

- నిధుల్లేక నీరుగారిన పౌష్టికాహార లక్ష్యం
- మానవీయ కోణంలో అమలు చేయాలి: ఎస్ఎఫ్ఐ

"ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచడం. పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండేలా చూడటం.. తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడం" అనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడం వల్ల పేద పిల్లలకు ఎంతో మేలు చేకూరుతుందని భావించారు. మానవీయ కోణంతో ఆలోచించి పెట్టిన పథకం రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే మూన్నాళ్ల ముచ్చటైంది. ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించలేదు. వేలాది పాఠశాలల్లో చదువుతున్న లక్షలాది మంది విద్యార్థులకు ఉపసమనంగా ఉన్న అల్పాహార పథకాన్ని పునరుద్ధరించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అటు దిశగా ఆలోచించకపోవడంతో పేద విద్యార్థులు అర్ధాకలితో చదువులతో కుస్తీ పడుతున్నారు.



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సీఎం అల్పాహార పథకాన్ని గతేడాది అక్టోబర్ 6న పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 27147 ప్రభుత్వ పాఠశాలల్లో 23.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు ఓసీల్లోని పేద విద్యార్థులే ఉన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 3161 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. సంగారెడ్డి జిల్లాలో 1262, మెదక్ జిల్లాలో 923, సిద్దిపేట జిల్లాలో 976 స్కూల్స్ ఉండగా 3 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అల్పాహార పథకం ద్వారా విద్యార్థులకు ఉదయం పూట టిఫిన్ అందుతుంది. వారంలో ఆరు రోజుల పాటు వివిధ రకాల అల్పాహారం అందించాలని మెనూ నిర్ణయించి పథకాన్ని అమలు చేశారు. అల్పాహార పథకాన్ని పర్యవేక్షించేందుకు పట్టణాల్లో మున్సిపల్ కమిషనర్లు, గ్రామాల్లో అదనపు కలెక్టర్లు బాధ్యులుగా ఉన్నారు.

నిధుల్లేక నిలిచిన అల్పాహారం

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొన్ని పాత పథకాలు అమలు కావట్లేదు. అందులో విద్యార్థులకు అందించే అల్పాహార పథకం కూడా ఉంది. ఆరు గ్యారంటీలపై దృష్టి సారించిన ప్రభుత్వం పాత పథకాలకు అవసరమైన నిధుల్ని సమకూర్చడానికి ఇష్టపడట్లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న లక్షలాది మంది పేద విద్యార్థుల నోటికి ఆహారం ముద్ద అందించే పథకాన్ని కొనసాగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల ముందు కొన్ని నెలలు అమలైన పథకాన్ని ఎన్నికల తర్వాత ఆపేశారు. ఆ పథకానికి ప్రత్యేకంగా నిధులివ్వక పోవడమూ కారణం. కొన్ని రోజుల పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి జిల్లాలో దాతలు, స్థానికంగా ఉన్న పరిశ్రమల సహకారంతో స్నాక్స్ పెట్టించినా అదీ ఆగిపోయింది.

పస్తులతో పరీక్షలకు కుస్తీ

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా 10 జీపీఏ తెచ్చుకునేలా ప్రిపరేషన్ చేయిస్తున్నారు. ఇతర విద్యార్థులు కూడా సాయంత్రం వరకు పాఠశాలలోనే ఉంటున్నారు. పొద్దున బడికి వచ్చిన విద్యార్థులు సాయంత్రం ఇంటికెళ్లే వరకు ఒక్క పూట మాత్రమే మధ్యాహ్న భోజనం తింటున్నారు. అక్కడ కూడా నాణ్యమైన భోజనం సరిపడినంతగా పెట్టే పరిస్థితి లేదు. ఇంట్లో తినేందుకు వీల్లేక, వీలున్నా ఆ సమయానికి వంటలు రెడీ కాకపోవడంతో ఖాళీ కడుపులతోనే బడికి వస్తున్నారు. దసరా తర్వాత ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5.15 గంటల వరకు స్కూల్‌లోనే ఉండాల్సి వస్తది. మధ్యాహ్నం భోజనం తప్ప ఎలాంటి ఆహారం లేకపోవడంతో అర్ధాకలితోనే చదువుకోవాలి. అల్పాహార పథకం అమలు చేస్తే విద్యార్థులందరితో పాటు అదనంగా రెండు గంటల పాటు స్కూల్‌లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు కూడా మేలు చేకూరుద్ది. పదో తరగతి వార్షిక పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు ఉదయం అల్పాహారం లేదా సాయంత్రం స్నాక్స్ ఇస్తే మరింత శ్రద్ధగా చదువుకునే అవకాశముంటదని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

నిధుల్లేక అల్పాహారం ఆగింది

అల్పాహార పథకం గతంలో అమలైంది. ఉదయం పూట స్కూల్స్ ప్రారంభానికి ముందే 8.45 గంటలకు విద్యార్థులకు అల్పాహారం అందించేది. పిల్లల హాజరు శాతం పెరగడం, తల్లిదండ్రులకు భారం తగ్గించడం కోసం ఈ పథకాన్ని పెట్టారు. నిధులు రాకపోవడంతో ప్రస్తుతం అల్పాహారం ఇవ్వడంలేదు.

వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి

అల్పాహారం అందివ్వాలి

ప్రభుత్వ స్కూల్స్ విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందివ్వాలి. లక్షలాది మంది విద్యార్థులకు ఉపయోగపడే ఈ పథకానికి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులే చదువుతున్నారు. వారందరికీ లబ్ది చేకూరే పథకానికి వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేయాలి. పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్నాక్స్ ఇవ్వాలి.

మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

సీఎం బ్రేక్ ఫాస్ట్ మెనూను కొనసాగించాలి

గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభించిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకంలో రోజువారిగా విద్యార్థులకు పెట్టాల్సిన మెనూ ఇలా ఉండేది. సోమవారం ఇడ్లీ-సాంబర్ లేదంటే గోధుమరవ్వ ఉప్మా-చట్నీ, మంగళవారం పూరీ ఆలుకుర్మా లేదా రవ్వతో టమాటాబాత్, సాంబారు, బుధవారం ఉప్మా సాంబర్ లేదా బియ్యం రవ్వ కిచిడీ, చట్నీ, గురువారం చిరుధాన్యాల ఇడ్లీ సాంబారు లేదా పొంగల్, సాంబారు, శుక్రవారం ఉగ్గాని/ అటుకులు/ చిరుధాన్యాల ఇడ్లీ, చట్నీ లేదా గోధుమరవ్వ కిచిడీ, చట్నీ, శనివారం పొంగల్, సాంబారు లేదా వెజిటబుల్స్ పులావ్, రైతా, ఆలు కుర్మా పెట్టేది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థులు స్కూల్ సమయానికి వచ్చే లోపు ఇంట్లో టిఫిన్లు, భోజనం రెడీ అయ్యే పరిస్థితుల్లేవు. పేద పిల్లలు కావడంతో ఇంట్లో టిఫిన్స్ చేసుకుని తినేంత ఆర్థిక స్థోమతా లేదు. అందుకే అల్పాహారం పథకం అమలు చేయడం ద్వారా విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారం లభిస్తుంది. మధ్యాహ్నం అక్కడే భోజనం చేసేది. కడుపులు మాడ్చుకుని చదువులతో కుస్తీ పట్టే పరిస్థితి పోయి కడుపు నింపుకొని చదువుకునే వాళ్లు. దాంతో ప్రశాంతంగా చదువుకునేందుకూ అవకాశం లభిం చేది. ఈ పథకం ద్వారా కొంత ఊరట కలిగిందనుకునే లోపే రాష్ట్రంలో ఎన్నికలు రావడంతో ఆ పథకానికి బ్రేక్ పడింది.

మానవాళి అభివృద్ధి కోసం మహత్తర విజయాలు



- చైనా జాతీయ దినోత్సవం సందర్భంగా జిన్‌పింగ్ పిలుపు

బీజింగ్ : మానవాళి శాంతి, అభివృద్ధి కోసం మరిన్ని మహత్తర విజయాలు సాధించాలని, మరింత గొప్పగా సేవలందించాలని చైనా అధ్యక్షులు జీ జిన్‌పింగ్ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, సెంట్రల్ మిలటరీ కమిషన్ చైర్మన్ కూడా అయిన జిన్‌పింగ్ దేశ 75వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. మంగళవారం చైనా జాతీయ దినోత్సవం. ఈ కార్యక్రమానికి 3వేల మందికి పైగా దేశ, విదేశీ అతిథులు హాజరయ్యారు. తొలుత అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం దేశవ్యాప్తంగా ఈ వేడుకల్లో పాల్గొనేందుకు తరలివచ్చిన వివిధ తరగతుల ప్రజలకు, సైనికులకు, సైనికాధికారులకు అభినందనలు తెలిపారు. హాంకాంగ్, మకావు ప్రత్యేక పాలనా ప్రాంతాల ప్రజలకు, ప్రవాసీ చైనీయులకు కూడా ఆయన శుభాభినందనలు తెలియజేశారు. దేశాభివృద్ధికి అన్ని వేళలా మద్దతునిస్తున్న మిత్ర దేశాలకు, అంతర్జాతీయ మిత్రులకు కృతజ్ఞతలు తెలియచేశారు. చైనాను బలమైన దేశంగా తీర్చి దిద్దుతూ, చైనా ఆధునీకరణ క్రమాన్ని అనుసరించడం ద్వారా అన్ని రంగాల్లో జాతీయ పునరుజ్జీవనాన్ని సాధించాలన్నదే ఈ కొత్త శకంలో సాగించే కొత్త ప్రయాణమని జిన్‌పింగ్ పేర్కొన్నారు. మహత్తరమైన ఈ ప్రయాణాన్ని నిలకడగా ముందుకు తీసుకుని పోవడమే దేశ వ్యవస్థాపక దినోత్సవానికి మనమందించే సరైన నివాళి అవుతుందని అన్నారు. ఒక దేశం రెండు వ్యవస్థలు విధానాన్ని సంపూర్ణంగా, నమ్మకంగా, కృత నిశ్చయంతో అమలు చేయాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. చైనా లక్షణాలతోకూడిన సోషలిజం పంథాను అనుసరించాలని, అన్ని రంగాల్లో సంస్కరణలు మరింతగా తీసుకురావాలని , శాంతియుత అభివృద్ధికి కట్టుబడి వుండాలని పిలుపునిచ్చారు.

బిజినెస్

సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జీఎస్‌టి వసూళ్లు



న్యూఢిల్లీ : ప్రస్తుత ఏడాది సెప్టెంబర్‌లో రూ.1.73 లక్షల కోట్ల జీఎస్‌టి వసూళ్లు అయ్యిందని మంగళవారం ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతేడాది ఇదే నెల వసూళ్లతో పోల్చితే 6.5 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. 2024లో ఇప్పటి వరకు జీఎస్‌టి వసూళ్లు 10.1 శాతం పెరిగి రూ.9.13 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంలో రూ.8.29 లక్షల కోట్ల వసూళ్లు జరిగాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో మొత్తం జీఎస్‌టి వసూళ్లు రికార్డు స్థాయిలో రూ.2.10 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

రెండేళ్లలో మరో 25 ఔట్‌లెట్‌లు తెరుస్తాం

- ఐస్‌బర్గ్ సిఇఒ సుహాస్ బి శెట్టి వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

ఆర్గానిక్ ఐస్‌క్రీం బ్రాండ్ ఐస్‌బర్గ్ వచ్చే రెండేళ్లలో మరో 25 కొత్త ఔట్‌లెట్‌లు తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించింది. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఐస్‌బర్గ్ వ్యవస్థాపకులు, సిఇఒ సుహాస్ బి శెట్టి మాట్లాడుతూ.. అతి త్వరలోనే తమ 73 అవుట్‌లెట్‌ను నగరంలోని కావూరి హిల్స్‌లో ప్రారంభించనున్నామన్నారు. ఇందుకోసం రూ.70 లక్షలు వ్యయం చేస్తున్నామన్నారు. 2013లో నెల్లూరులో తొలుత 200 చదురపు అడుగుల విస్తీర్ణంలో తమ వ్యాపారం మొదలయ్యిందన్నారు. ప్రస్తుతం 64 ఫ్రాంచైజీ, 8 కంపెనీ సొంత అవుట్‌లెట్‌లను కలిగి ఉన్నామన్నారు. త్వరలోనే 9వ స్టోర్ జత కానుందన్నారు. కొత్త అవుట్‌లెట్‌ల కోసం రూ.11 కోట్ల పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నామన్నారు. 2025-26లో రూ.100 కోట్ల టర్నోవర్‌కు చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

సామ్‌సంగ్ ఎఐ ఫీచర్లు ఉచితం కాదు..!

న్యూఢిల్లీ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ సామ్‌సంగ్ ఇటీవల తన గెలాక్సీ ఫోన్లలో ఎఐ ఫీచర్లను అందుబాటులోకి తెచ్చింది. అయితే వీటిని కొద్ది కాలమే ఉచితంగా అందిస్తామని.. ఆ తర్వాత నగదు వసూలు చేస్తామని ఆ కంపెనీ తెలిపింది. వచ్చే ఏడాది నుంచే ఇది అమల్లోకి రానుందని వెల్లడించింది. గెలాక్సీ ఎస్ 24 సిరీస్ ఫోన్లలో తొలుత ఎఐ ఫీచర్లను జోడించింది. 2025 చివరి నుంచి కొన్ని ఎఐ ఫీచర్లకు ఫీజు ఉంటుందని తాజాగా స్పష్టం చేసింది.

ఏడాదిలో రెండు లక్షలు పెరిగిన విక్రేతలు

- అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ వెల్లడి



నవ తెలంగాణ - హైదరాబాద్

గడిచిన ఏడాది కాలంలో దేశ వ్యాప్తంగా తమ వేదికలో కొత్తగా రెండు లక్షల మంది విక్రేతలు పెరిగారని అమెజాన్ సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భాట్నగర్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతేడాది 14 లక్షల మంది విక్రేతాలు ఉండగా.. ఈ ఏడాది 16 లక్షలకు చేరారని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 55వేల మంది అమ్మకందారులు ఉన్నారన్నారు. అన్ని కేటగిరీలపై విక్రయ ఫీజులను 3-12 శాతం వరకు తగ్గించామన్నారు. అమెజాన్ గ్రేట్ ఇండియన్ సేల్‌లో అదే రోజు 10 లక్షల ఉత్పత్తులను, తర్వాత రోజు 40 లక్షల ఉత్పత్తులను డెలివరీ చేస్తున్నామన్నారు. ఈ సేల్‌కు విశేష స్పందన లభిస్తుందన్నారు.

హైదరాబాద్‌లో డిఇ సిఐఎక్స్ విస్తరణ

నవ తెలంగాణ - హైదరాబాద్

అతిపెద్ద ఇంటర్నెట్ ఎక్ఛేంజ్ ఆపరేటర్ డిఇ సిఐఎక్స్ ఇండియా తాజాగా వెబ్‌వర్క్స్‌తో కలిసి తమ సేవలను విస్తరిస్తున్నట్లు తెలిపింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో రెండో పిఒపిని ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా నగరంలోని కంటెంట్ ప్రొవైడర్స్, ఎంటర్ ప్రైజెస్‌కు డిఇ-సిఐఎక్స్ ప్రీమియం ఇంటర్నెట్ సర్వీసుల్ని అందించేందుకు వీలు కలుగుతుందని తెలిపింది. ఈ సర్వీసుల్లో పీరింగ్, డైరెక్ట్ క్లౌడ్, మైక్రోసాఫ్ట్ అజ్యూర్ పీరింగ్ సర్వీసులు ఉంటాయని ఆ కంపెనీ సిబిఒ సుధీర్ కుమార్ వెల్లడించారు.

హైదరాబాద్‌లో కోహ్లర్ స్టూడియో ఏర్పాటు

నవ తెలంగాణ - హైదరాబాద్

భారత్‌లో తమ తొలి స్టూడియోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్లు లగ్జరీ బాత్, కిచెన్ సొల్యూషన్స్ సంస్థ కోహ్లర్ తెలిపింది. విలాసవంతమైన, ఆవిష్కరణలలో కొత్త మైలురాయిని నెలకొల్పినట్లు పేర్కొంది. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో ప్రేరణ, కళను మిళితం చేసే ఆవిష్కరణల కేంద్రంగా ఉటుందని ఆ సంస్థ సిఇఒ డేవిడ్ కోహ్లర్ తెలిపారు. దేశంలోనే తమ తొలి స్టూడియోను ఇక్కడ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.

సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో ఎస్‌బిఐ కార్డ్ జట్టు

న్యూఢిల్లీ : సింగపూర్ ఎయిర్‌లైన్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఎస్‌బిఐ కార్డ్ తెలిపింది. ఇందులో భాగంగా సూపర్ ప్రీమియం కార్డ్ 'క్రిస్‌ఫ్లైయర్ ఎస్‌బిఐ కార్డ్' ను ఆవిష్కరించినట్లు వెల్లడించింది. ఈ కార్డుతో సింగపూర్ ఎయిర్‌లైన్స్‌లో టికెట్లను బుకింగ్ చేసుకోవడం ద్వారా పలు ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొంది.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

- బీఆర్ఎస్‌ను దించడం కోసం కష్టపడి పని చేశారని కితాబు : కార్పొరేషన్ చైర్మెన్లతో మహేష్ కుమార్ గౌడ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంతో కష్టపడి పని చేశారనీ, అదే స్ఫూర్తితో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు. బీఆర్ఎస్ సర్కారును దించడంలో ఎంతో కీలకంగా వ్యవహరించారని వారికి కితాబిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కార్పొరేషన్ల చైర్మెన్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు 43 లక్షల డిజిటల్ మెంబర్షిప్ చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిచామని గుర్తు చేశారు. 43 లక్షల క్రియాశీలక కార్యకర్తల్లో 40 మందికి రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ పదవులు దక్కాయన్నారు. అనేక వడపోతలు, ఎన్నో సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని చైర్మెన్ పదవులను ఇచ్చామన్నారు. చైర్మెన్లలో కొంత మంది ఎంపీ, ఎమ్మెల్యేలు కావాల్సినవారు ఉన్నారని చెప్పారు. పార్టీ ఆదేశాలమేరకు కార్పొరేషన్ చైర్మెన్ పదవితో సరిపెట్టుకున్నారని తెలిపారు. ఇంకా చాలా మందికి చైర్మెన్ పదవులు ఇవ్వాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే డీసీసీ అధ్యక్షులను, అనుబంధసంఘాల చైర్మెన్లను, సీనియర్ నాయకులను గుర్తించి కార్పొరేషన్ పదవులిచ్చిన పార్టీ అధిష్టానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు : టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ పండుగను ఆడబిడ్డలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని పూజిస్తూ రంగు రంగుల పూలతో జరుపుకునే బతుకమ్మ తెలంగాణలో అత్యంత ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు.

బుధవారం నుంచి జరుపుకునే ఎంగిలిపూల నుంచి సద్దుల పబడుగా వరకూ అందరూ ఆనందంగా జరుపుకోవాలనీ, రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనీ, వారి కష్టాలను తొలగించాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

- ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమంలో బేగంపేట టీటీఐ ఏసీపీ జీ శంకరరాజు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ట్రాఫిక్ నిబంధనలను విధిగా అందరూ పాటించాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ టీటీఐ ఏసీపీ జీ శంకరరాజు అన్నారు. మంగళవారంనాడాయన జూబ్లీ బస్టాండ్‌లో ఆర్టీసీ డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ బస్సులో ప్రయాణం అంటేనే సురక్షిత ప్రయాణం అనీ, ఒక బస్సులో దాదాపు 40 నుంచి 50 మంది ప్రయాణికుల ప్రాణాలు ఒక్క డ్రైవర్ చేతిలోనే ఉంటాయని చెప్పారు. అందువల్ల డ్రైవర్ అప్రమత్తంగా, జాగ్రత్తగా బస్సును నడపాలన్నారు. ప్రతి ఒక్కరు వారి కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలనీ, తప్పని సరిగా జీవిత బీమా చేసుకోవాలని తెలిపారు. డ్రైవింగ్ సమయంలో ఆందోళనకు గురికావద్దన్నారు. జీవన శైలిలో మార్పులు, సరైన ఆహారం తీసుకోవడం, శారీరక వ్యాయ్యామం తప్పనిసరిగా ఉండాలని బోధించారు. మద్యం సేవించి వాహనం నడపడం, సిగ్నల్ జంప్, ర్యాష్ డ్రైవింగ్ చేయొద్దని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎమ్‌ఓ భీంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, పీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచే డీఎస్సీ అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన

- జిల్లా స్థాయిలో 5 వరకు నిర్వహణ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించి జిల్లా నియామక కమిటీ (డీఎస్సీ)కి తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. సోమవారం నుంచి ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం కావాల్సిన ఉన్నా సాంకేతిక, ఇతర కారణాల వల్ల సాధ్యం కాలేదు. జిల్లా స్థాయిలో అభ్యర్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఏర్పాట్లను పూర్తి చేశారు. దీంతో మంగళవారం నుంచి ఈనెల ఐదో తేదీ వరకు నాలుగు రోజులపాటు ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుంది. ప్రతిరోజూ అన్ని కేటగిరీలకు సంబంధించిన అభ్యర్థులు హాజరు కావడానికి అవకాశమున్నది. ఉపాధ్యాయ పోస్టులకు 1:3 నిష్పత్తి చొప్పున ఎంపికైన అభ్యర్థుల మెరిట్ జాబితాను కలెక్టర్లు, డీఈవోలకు విద్యాశాఖ పంపించిన విషయం తెలిసిందే. జిల్లాస్థాయిలో ప్రతిరోజూ ఉదయం పది గంటలకు ధ్రువపత్రాల పరిశీలన జరుగుతుంది. ఉపాధ్యాయ పోస్టులకు తాత్కాలికంగా ఎంపికైన అభ్యర్థులకు ఎస్ఎంఎస్, ఈ-మెయిల్ ద్వారా విద్యాశాఖ అధికారులు సమాచారం అందించారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు రెండు జతల జిరాక్స్ ప్రతులను తీసుకురావాల్సి ఉంటుంది. అభ్యర్థులు అన్ని విద్యార్హతల పత్రాలు, స్టడీ సర్టిఫికెట్లు (బోనఫైడ్), కులధ్రువీకరణపత్రం, ఆధార్, డీఎస్సీ హాల్‌టికెట్, ర్యాంకు కార్డు, ఈడబ్ల్యూఎస్, పీహెచ్‌సీ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలి.

రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. జులై 18 నుంచి ఆగస్టు ఐదో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్ ఆధారిత విధానం (సీబీఆర్టీ)లో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించింది. ఇతర వివరాల కోసం అభ్యర్థులు www.schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.


వారం రోజులు గడువు ఇవ్వాలి

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలనకు వారం రోజులపాటు గడువు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రావుల రామ్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఫలితాలు విడుదల చేసిన వెంటనే ధ్రువపత్రాల పరిశీలన అంటూ అధికారులు హడావుడి చేసి అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తున్నారని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధ్రువపత్రాలన్నీ అభ్యర్థులు సిద్ధం చేసుకోకుండానే హాజరు కావాలంటూ సమాచారం అందించడం సరైంది కాదని పేర్కొన్నారు. ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవడానికి రెండు, మూడు రోజులు సమయం పడుతుందని వివరించారు. అధికారులు పునరాలోచించి ధ్రువపత్రాల పరిశీలన గడువును పొడిగించాలని కోరారు

కోర్టు ముందు హాజరుకండి

- వట్టి జానయ్య కేసులో తెలంగాణ డీజీపీకి సుప్రీం నోటీసులు
- అక్టోబర్ 4న వర్చువల్ లేదా వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వట్టి జానయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా తెలంగాణ డీజీపీకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ జరిగే అక్టోబర్ 4న వర్చువల్ లేదా వ్యక్తిగతంగా తమ ముందు (కోర్టు) హాజరుకావాలని ఆదేశించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనపై ఒకే సారి తెలంగాణ పోలీసులు పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ సూర్యాపేట కు చెందిన బీఆర్ఎస్ మాజీ నేత వట్టి జానయ్య గతేడాది సెప్టెంబర్ 20 న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇందుకు సంబంధించి ఆరు స్పెషల్ లీవ్ పిటిషన్లు(ఎస్ఎల్పీ) దాఖలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం (గత బీఆర్ఎస్ సర్కార్) తన పై ఒకేసారి అక్రమాస్తులు, నేరపూరిత బెదిరింపులు, దొంగతనం, దోపిడీ కేసులకు సంబంధించి పదుల సంఖ్యలో కేసులు నమోదు చేసిందని ఇందులో పేర్కొన్నారు. ఈ పిటిషన్లపై అక్టోబర్ 6, 2023 లో విచారణ జరిపిన జస్టిస్ హృషీకేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం... 13 ఎఫ్ఐఆర్ లో జానయ్య ను అరెస్టు చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. మంగళవారం మరోసారి ఈ పిటిషన్ల బెంచ్ ముందకు రాగా, పోలీసుల తీరుపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రాసిక్యూషన్ , ప్రభుత్వ న్యాయవాది మధ్య డిస్‌కనెక్ట్ స్పష్టంగా కనిపిస్తుందని వ్యాఖ్యనించింది. తాము లేవనెత్తిన అంశాలకు రాష్ట్ర ప్రభుత్వ అడ్వకేట్ సమాధానం చెప్పలేకపోతున్నందున తమ ముందు హాజరుకావాలని డీజీపీకి నోటీసులు ఇచ్చింది. అక్టోబర్ 4న వీడియో కాన్ఫరెన్స్ లేదా నేరుగా హాజరుకావాలని ఆదేశించింది. అలాగే చార్జిషీట్ సమాచారంతో సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ న్యాయవాదికి సూచించారు.

ప్రాణం తీసిన అతివేగం

మేకలగండి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
ఒకే కుటుంబంలో ఐదుగురు మృతి

కుమారుడి చదువులో భాగంగా కోర్సు పూర్తవడంతో సన్మాన కార్యక్రమానికి వెళ్లి సంతోషంగా తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని కబలించింది. కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో ఐదుగురు ప్రాణం కోల్పోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మేకలగండి వద్ద జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగింది. మరో పదిహేను నిమిషాల్లో గమ్యస్థానానికి చేరుతారనే లోపే ప్రమాదానికి గురయ్యారు. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో నివాసముంటున్న సయ్యద్ మోయిజొద్దీన్(67) విద్యుత్ శాఖలో ఫోర్‌మెన్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. ఆయనకు భార్య ఆయేషా, ముగ్గురు కుమారులు మహ్మద్ ఫరీదొద్దీన్, మహ్మద్ ఉస్మానొద్దీన్, మహ్మద్ సాద్, కుమార్తె ఇక్రా ఉన్నారు. పెద్ద కుమారుడు ఫరీదొద్దీన్ భైంసాలోని దారులుమ్‌లో ఖురాన్ హాఫీజ్ కోర్సు పూర్తి చేశాడు. మరో ఇద్దరు కుమారులు ఆదిలాబాద్ పట్టణంలోని ఓ ప్రయివేటు పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నారు. ఫరీదొద్దీన్ కోర్సు పూర్తయిన సందర్భంగా భైంసాలో సన్మాన కార్యక్రమం జరిగింది. అందుకోసం ఆదిలాబాద్ నుంచి కారులో ఏడుగురు కుటుంబీకులు సోమవారం మధ్యాహ్నం బయల్దేరి వెళ్లారు. భైంసాలో కార్యక్రమాన్ని ముగించుకున్న అనంతరం రాత్రి 9.15 గంటలకు తిరుగు ప్రయాణం అయ్యారు. ఏడుగురితో పాటు ఫరీదొద్దీన్ కూడా ఉన్నాడు. గుడిహత్నూర్ మండలంలోని మేకలగండి వద్ద రాత్రి 11 గంటల సమయంలో కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడి నుజ్జు నుజ్జయింది. ఆ సమయంలో కారును సయ్యద్ మోయిజొద్దీన్ నడుపుతున్నాడు. మోయిజొద్దీన్‌తోపాటు కుమారులు మహ్మద్ ఫరీదొద్దీన్(14), మహ్మద్ ఉస్మానొద్దీన్(08), అతని అల్లుడు ఖాజా మోయినొద్దీన్(43) ఘటన స్థలంలోనే ప్రాణం కోల్పోయారు. తీవ్రంగా గాయపడిన మోయినొద్దీన్ మనుమడు మహ్మద్ అలీ(5)ని 108 అంబులెన్స్‌లో రిమ్స్‌కు తరలించగా.. పరిస్థితి విషమించి మృతిచెందాడు. మోయిజొద్దీన్ భార్య ఆయేషా, మరో కుమారుడు సాద్, కుమార్తె ఇక్రా గాయాలతో బయటపడ్డారు. ఖాజా మోయినొద్దీన్ విద్యుత్ శాఖలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నారు. ఒకే కుటుంబంలో ఐదుగురు రోడ్డు ప్రమాదంలో మృతిచెందటంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. అతివేగం, అజాగ్రత్తగా వాహనం నడపటం వల్లే ప్రమాదం జరిగినట్టు డీఎస్పీ నాగేందర్ తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ..

రోడ్డు ప్రమాద స్థలాన్ని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం పరిశీలించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి నియంత్రణ చర్యలు చేపడతామని తెలిపారు. ఆయన వెంట ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, ఇంద్రవెల్లి ఎస్ఐ సునిల్ తదితరులు ఉన్నారు.

అధికారులు, గురుకుల సిబ్బంది పనితీరును మెరుగుపర్చుకోవాలి

- జిల్లా స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో మంత్రి పొన్నం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అధికారులు, గురుకుల సిబ్బంది పనితీరును మెరుగుపర్చు కోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచిం చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహి ంచిన సమీక్షా సమావేశంలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బీసీ సంక్షేమ శాఖలో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలనీ, క్షేత్ర స్థాయిలో శాఖ పనితీరు ఏవిధంగా ఉందో అధికారులు నిర్మా ణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే విద్యా శాఖలో 19 వేల మంది ఉపాధ్యాయు లకు ప్రమోషన్లు, 35 వేల మందికి బదిలీలు , 11 వేల మందికి నియామకాలు చేపట్టి ఫలితాలు విడుదల చేసుకున్నామని వెల్లడించారు. వారికి ఈ నెల 11 న నియామక పత్రాలు అంద జేస్తున్నట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లో కూడా నియామకాలు పూర్తయ్యాయని చెప్పారు. స్టడీ సెంటర్ల ద్వారా నాణ్యమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్ రాష్ట్రంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్నదనీ, అక్కడ గ్రూప్ 1 లో 137 మంది ప్రిలిమ్స్‌లో కోచింగ్ తీసుకుంటే 96 మంది మెయిన్స్‌కి ఎంపిక అయ్యారనీ, 574 మంది టీచర్ల కోసం శిక్షణ తీసుకుంటే 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు వచ్చా యని తెలిపారు. ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్ బందాన్ని అభినందిం చారు. గద్వాల్ బీసీ స్టడీ సర్కిల్ పనితీరు బాగాలేదని సంబంధిత అధికారులను మందలించారు. ఐఏఎస్ , ఐపీఎస్, ఎమ్మెల్యేలు ,బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలను సందర్శించాలని సూచించారు. వచ్చేనెల ఒకటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గురుకులా లను సందర్శించనున్నట్టు తెలిపారు. గత నెలలో పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పాముకాటుతో చనిపోయారని అలాంటి ఘటనలు రాష్ట్రంలో ఎక్కడ పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. విద్యా సంస్కరణల్లో భాగంగా అన్ని పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని తెలిపారు. గురుకులాల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయివేట్ భవనాల్లో గురుకులాలు కొనసాగుతున్నాయనీ, వాటికి స్థల పరిశీలన చేయాలని సూచిం చారు. అదిలాబాద్ జిల్లాలో గురుకులాల్లో యూనిఫాం అందించ డంలో విఫలమైన అధికారులపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్టోబర్ లో జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ ,నవంబర్‌లో రాష్ట్ర స్థాయి క్రీడలు డిసెంబర్‌లో ఆర్ట్స్ అండ్ కల్చరల్ కార్నివాల్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వారంలోపు గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం పై శిక్షణ పూర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ నెల 8-9 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాటమయ్య రక్షణ కవచం పంపిణీ పూర్తి చేయాలనీ సూచించారు. సమా వేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, కమిషనర్ బాల మాయాదేవి, గురు కుల సొసైటీ కార్యదర్శి సైదులు, సీఈవో అలోక్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు అధికారులు పాల్గొన్నారు.

317 జీవో బాధితులకు న్యాయం చేయండి

- సీఎం రేవంత్‌రెడ్డికి చాడ లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 317 జీవో ద్వారా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సత్వరమే న్యాయం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మంగళవారం ఆయన లేఖ రాశారు. గత ప్రభుత్వం 317 జీవోను తెచ్చిందని తెలిపారు. దీంతో సొంత స్థానిక జిల్లాలు వదిలి సుదూర ప్రాంతాలకు స్థానికేతర జిల్లాలకు బదిలీ అయ్యారని పేర్కొన్నారు. నిరసన చేపట్టినా, విజ్ఞప్తులు చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని తెలిపారు. ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించిందని వివరించారు. 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలకు సంబంధించి ఆ జీవోను సవరించి న్యాయం చేయాలని కోరారు.

యువ దంపతుల ఆత్మహత్య

- సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తామంటూ రూ.16 లక్షలు తీసుకున్న బ్రోకర్
- భద్రాద్రి జిల్లాలో విషాదం



(ఫైల్)

నవతెలంగాణ-జూలూరుపాడు

ఉద్యోగం ఇప్పిస్తానంటే రూ.16లక్షలు డబ్బులు చెల్లించి.. చివరకు మోసపోయామని గ్రహించిన ఓ యువ జంట పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం సాయిరాం తండాలో జరిగింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయిరాం తండాకు చెందిన హలవత్ రత్నకుమార్(28), పార్వతీ(26) దంపతులు కొంతకాలంగా కొత్తగూడెంలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో పరిచయమైన ఒక వ్యక్తి సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలకడంతో అతని, మాటలను నమ్మిన ఆ దంపతులు ఏడాది కిందట రూ.16 లక్షల నగదు చెల్లించారు. ఏడాదిగా వెంటపడినా ఉద్యోగం మాత్రం రాలేదు. ఇంతలో డబ్బు తీసుకున్న వ్యక్తి చనిపోయినట్టు తెలిసింది. అతని చేతిలో మోసపోయామని గ్రహించిన దంపతులు సోమవారం మధ్యాహ్నం పురుగుమందు తాగారు. అపస్మారక స్థితిలో ఉండగా బంధువులు గమనించి కొత్తగూడెంలోని ఓ ఆస్పత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో ఖమ్మంకు తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం అర్ధరాత్రి దంపతులు మృతి చెందారు. దాంతో వారి స్వగ్రామమైన సాయిరాం తండాలో విషాదఛాయలు నెలకొన్నాయి. మంగళవారం ఉదయం వారి మృతదేహాలను స్వగ్రామానికి తరలించి పోస్టుమార్టం అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఉద్యోగం కోసం వారు ఎవరికి డబ్బులు చెల్లించినది ఇంకా తెలియ రాలేదు. పూర్తి వివరాలు పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది. కాగా. యువ దంపతుల మృతి పట్ల సీపీఐ(ఎం) మండల కార్యదర్శి యాస నరేష్ వెంకట్, నాయకులు వలమల చంద్రావు తదితరులు సంతాపం ప్రకటించి, మోసం చేసిన దళారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఏపీలో 'సిట్'కు బ్రేక్

- 3వ తేదీ తరువాతే తిరిగి నిర్ణయం :డిజిపి

తిరుపతి :తిరుమల లడ్డూ కల్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ దర్యాప్తునకు బ్రేక్ పడింది. సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో దర్యాప్తును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు తెలిపారు. తిరుమలలో బ్రహ్మోత్సవాల బందోబస్తుపై సమీక్షించేందుకు మంగళవారం వచ్చిన ఆయన అన్నమయ్య భవనంలో మీడియాతో మాట్లాడారు. తిరుమల లడ్డూ అంశంపై కేసు తీవ్రత వల్లే సిట్ వేయాల్సి వచ్చిందన్నారు. అయితే, తిరుమల లడ్డూ అంశంపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్నందున సిట్ దర్యాప్తును తాత్కాలికంగా ఆపుతున్నామని చెప్పారు. సుప్రీంకోర్టు తదుపరి ఆదేశాలకనుగుణంగా విచారణపై నిర్ణయం ఉంటుందన్నారు. తిరుమల లడ్డూ అంశంపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై సోమవారం విచారణ జరిగిందని, ఆ సమయంలో సిట్ లేదంటే స్వతంత్ర దర్యాప్తు సంస్థతో దర్యాప్తు చేయించే అంశంపై అభిప్రాయం తెలియజేయాలని సొలిసిటర్ జనరల్‌ను ధర్మాసనం కోరిందని చెప్పారు. అక్టోబర్ 3న తదుపరి విచారణ సమయంలో ఈ అంశంపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉందని తెలిపారు.